

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
3-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 274, పేజీలు : 10+4 వెల : 6.50



సెమీఫైనల్‌కు భారత్ -'ఆట'లో

## చంద్రబాబుపై మరో కేసు: ఇసుక విధానంలో భారీగా అవకతవకలు!



**విజయవాడ, నవంబరు2, ప్రభాతవార్తప్రతినిధి:**విపక్షనేత చంద్రబాబుపై సిఐడి కేసుల నమోదు పరంపరను కొనసాగిస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఇసుక పాలసీ అమలులో చంద్రబాబు,ఆయన మంత్రివర్గ సహచరుడు దేవినేని ఉమామహేశ్వరరావు(ఉమా)లపై సిఐడి కేసు నమోదు చేసింది.ఇసుక విధానంలో పైకి వెల్లడించిన నిబంధనలకు విరుద్ధంగా పలు అవకతవకలకు చంద్రబాబు పాల్పడ్డారని సిఐడికి ఎపిఎండిసి డైరెక్టర్ వెంకటరెడ్డి ఫిర్యాదు చేసారు.ఈ ఫిర్యాదును అనుసరించి చంద్రబాబు ఇసుక పాలసీలోని లోసుగులను అడ్డంపెట్టుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగేలా వ్యవహరించారంటూ ఎపిఎండిసి డైరెక్టర్ వెంకటరెడ్డి తన ఫిర్యాదులో ఆరోపించారు. ఆయనకు అప్పటి మంత్రి దేవినేని ఉమా సహకరించారని పేర్కొన్నారు.ఈ కేసులో టిడిపి నేతలు పీతల సుజాత, చింతమనేని ప్రభాకర్‌లను సిఐడి ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా చేర్చినట్లు సమాచారం. ఈ కేసులో సిఐడి చంద్రబాబు పకడ్బంది కేసు నమోదు చేసిందంటున్నారు.ఈ కేసులో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు అభ్యర్ధన దాఖలు చేస్తున్నట్లు సమాచారం.అయితే సీఐడీ మాత్రం ఈ కేసులో చంద్రబాబుకు 41 సిఆర్పీసి పరిధిలో నోటీసులు ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.

**ర్యాలీపై హైదరాబాద్‌లో కేసు**

హైదరాబాద్‌లో చంద్రబాబు నాయుడు ర్యాలీ నిర్వహించడంపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద ఈ కేసు నమోదు చేసారు.పోలీసుల కథనం ≫2

# ఇక కొత్త రోడ్ల నిర్మాణం

## ● రూ. 784 కోట్లతో 202 పంచాయితీ రోడ్లు ● 26 జిల్లాల్లో 1035 కి.మీ మేర నిర్మాణం ● డిసెంబరు 1 నుంచి పనులు ఆరంభం : సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రూ.784 కోట్లుతో 202 పంచాయతీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.రోడ్ల నిర్మాణంతో పాటు, నిర్వహణ, మరమ్మత్తుల విషయంలో ఇప్పటికే నిర్దేశిత గడవులు దగ్గరపడుతున్నందున అధికారులు ఆ దిశలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్ల నిర్మాణ విషయంలో గడువులు పొడిగించుకుంటూ పోవడం సరికాదని, పుష్కలరీతిలో నిధులు కేటాయింపు జరిగినందున సంబంధిత పనుల్లో జాప్యం ఉండకూడదన్నారు.ఈ నెల 6వ తేది నుంచి పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి బిడ్లు నమోదు చేసుకోవాలన్నారు. డిసెంబరు 1నుంచి పనులు ఆరంభించి, సాధ్యమైనంత వరకు ఆ మాసాంతానికి పూర్తి చేయాలన్నారు. 26 జిల్లాల్లో 1,035 కిలో మీటర్ల మేరకు పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం జరుగుతుంది. రాష్ట్రంలో 258 రోడ్లు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం పరిధిలో ఉన్నాయి. వాటిలో 56 రోడ్లు మరమ్మత్తులకు గతంలో ప్రభుత్వం అనుమతినిచ్చింది. ప్రతి మండల కేంద్రం నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రాల వరకు రోడ్లను భారీగా వెడల్పు చేస్తున్నామని స్పష్టంచేసారు.

రాష్ట్రంలో వివిధ కీలకరహదారుల్లో వంతెనల నిర్మాణానికి సహకరించాలని కోరారు.రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నదశలో రవాణా వ్యవస్థ అత్యంత పటిష్టంగా, విస్తృతంగా ఉండాల్సిన అవసరం ఉందని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు. బెంగుళూరు, కడప, విజయవాడను కలుపుతూ కొత్తగా జాతీయ రహదారి ఏర్పాటవుతోంది. జిల్లాలో 75 కి.మీ మేర విస్తరించనున్న ఈ రహదారిపై 120 కిలోమీటర్ల వేగంతో వాహనాలు ప్రయాణించేలా నిర్మించనున్నారు. దీంతో ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా సుఖవంతంగా సాగేలా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

బ్రౌన్‌ఫీల్డ్ అప్‌గ్రేడ్ - 73 కి.మీ. బెంగుళూరు ఎన్-44 నుంచి కొడికొండ వరకు, గ్రీల్ విభాగం - 344 కి.మీ. కొడికొండ నుంచి ముప్పవరం వరకు, బ్రౌన్‌ఫీల్డ్ అప్‌గ్రేడ్ 113 కి.మీ. ఎన్‌హెచ్-16 నుంచి విజయవాడ వరకు, రహదారి వరుసలు-4, రహదారి వెడల్పు 90 మీటర్లు, వేగ పరిమితి - 120కి.మీ. జిల్లాలోని ఎనిమిదిమండలాల మీదుగా 75 కిలోమీటర్ల మేర గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే విస్తరించనుంది. చిలమత్తూరు మండలం కోదూరు వద్ద



ఎన్‌హెచ్-44 వద్ద మొదలై చాగిలేరు, గోరంట్ల మండలంలోని బూదిలి, జక్కసముద్రం, పుట్టపర్తి మండలంలోని అమగొండపాళ్యం, సాతర్లపల్లి, ఓడిచెరువు మండలం కొండకమర్ల, నల్లమాడ మండలం వేళ్లమద్ది, కదిరి మండలంలోని పట్నం, తలుపుల మండలంలోని లక్కస ≫2

# రూ. 225 కోట్లతో దుర్గమ్మ ఆలయ అభివృద్ధి

## ఆలయాల సిబ్బంది సమస్యలు పరిష్కారం

### టెండర్లలో పూర్తి పారదర్శకత: మంత్రి సత్యనారాయణ



**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పూర్తి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి (దేవాదాయ మంత్రిత్వశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో అత్యంత పురాతనమైన,ప్రాచీనమైన ఆలయాలకు పూర్వవైభవం తీసుకుని వస్తామన్నారు. దేవాలయాల అభివృద్ధితో పాటు సిబ్బంది సమస్యలపైన దృష్టి పెట్టామన్నారు.అర్చకుల ఇబ్బందులను గుర్తించి కనీస వేతన మొత్తాలను పెంచామన్నారు. ఇందుకు సంబంధించి కార్యచరణను అమలు చేస్తున్నామన్నారు. దేవాదాయ, ధర్మాదాయ పనుల టెండర్లుల్లో పారదర్శకతకు పెద్దపీట వేసే విధంగా పలు నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలోని పలు దేవాలయా అభివృద్ధి రూ.వందల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. రూ.225 కోట్లతో విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయాన్ని, రూ.150 కోట్లు శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి వారి ఆలయం అబివృద్ధి చేస్తున్నామన్నారు, శ్రీకాళహస్తి, కాణిపాకం, అన్నవరం దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

**రాష్టంలో 3వేల చిన్న దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

మూడు వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10 లక్షలతో అభివృద్ధి చేస్తామని, రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు.వీటి పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఐటీ బృందంతో ఏరోజు డేటా ఆ రోజు పరిశీలించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో ≫2



## కెసిఆర్‌కు ఎపి అభివృద్ధి కనిపించడంలేదు - సజ్జల రామకృష్ణారెడ్డి

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** ఎపిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి దేశం మొత్తం గర్విస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల సభలో ఎపితో తెలంగాణ రోడ్లను, ఇతర అంశాలను పోల్చుతూ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. పక్క రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి అక్కడ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఎపి అభివృద్ధికి వ్యతిరేకంగామాట్లాడటం విచిత్రంగాఉందని వ్యాఖ్యానించారు.తెలంగాణ రోడ్లు ఎలాఉన్నాయో తెలంగాణ ప్రజలకి తెలుసునని, ఎపిలో అభివృద్దినిచూసి దేశం మొత్తం గర్వి ≫2

# గ్రూప్-1, 2 పోస్టుల భర్తీకి ఈ నెల్లోనే నోటిఫికేషన్

## ఎపిపిఎస్సీ కార్యదర్శి జె. ప్రదీప్‌కుమార్

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివిధ ప్రభుత్వ శాఖలో గ్రూపు-1.గ్రూపు-2 పోస్టులను భర్తీ చేయనుంది.ఇందుకు సంబంధించి ఒక ప్రకటన జారీ చేసింది.గ్రూపు-1 కింద 88,గ్రూపు-2 కింద 989 పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ఈ ప్రకటనలో స్పష్టీకరించింది.గ్రూపు-1 కింద అదనంగా మరికొన్ని క్యారీ ఫార్వర్డ్ కేటగిరి (నోటిఫికేషన్ జారీ చేసినప్పటికి భర్తీ కానివి) పోస్టులు కలుస్తాయని ఈ ప్రకటనలో పేర్కొంది,గ్రూపు-1 మూల్యాంకనానికి కొత్త విధానాన్ని రూపొందిస్తున్నామన్నారు. మూల్యాంకనానికి కొత్త విధానాన్ని రూపొంది స్తున్నామన్నారు. ఐఐటీ, హెచ్‌సీయూ, రిక్రూటింగ్, ఏజెన్సీలు, మేధావులు, రాష్ట్రంలోని ఆంధ్రా, నాగార్జున, శ్రీవెంకటేశ్వర, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాల సీనియర్ ప్రొఫెసర్లు, ఇతర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల నిపుణులు, నిరుద్యోగులతో చర్చించి, వారి సలహాలతో సిలబస్ పరీక్షల్లో సమూల మార్పులు తెస్తాం.

గ్రూపు-1, గ్రూపు-2తో పాటు డిగ్రీ, జూనియర్ కళాశాలల లెక్చరర్ల భర్తీ తదితర నోటిఫికేషన్‌ను నెలలోనే విడుదల చేస్తామన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి డిసెంబర్‌లో రాత పరీక్షలు ఉంటాయి. డిగ్రీ కళాశాలల అధ్యాపకుల పోస్టులు -267, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు -99, టీటీడీ డీఎల్,జేఎల్ఎల-78,జూనియర్ కళాశాలల అధ్యాపకులు-47,డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్-38, ఇంగ్లీష్ రిపోర్టులు (ఏపీ లెజిస్లేచర్ సర్వీస్)-10, గ్రంథపాలకులు(కళాశాల విద్య)-23, ఏపీఆర్ఈఐ సొసైటీ కింద 10 జెఎల్ పోస్టులు 05 డీఎల్ పోస్టులు,మత్స్యశాఖ, నాలుగు అభివృద్ధి అధికారుల పోస్టులు వెలువడనున్నాయి.

వైద్య విద్యలో నాలుగు లైబ్రెరియన్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్లు వెలువడనున్నాయి.భూగర్భనీటి పారుదల శాఖ,జిల్లా సైనిక్ వెల్ఫేర్ సర్వీసెస్,ఏపీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ సర్వీస్,ట్రైబల్ వెల్ఫేర్ సర్వీసెస్,ఏపీ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, ఎపి మున్సిపల్ ఏకౌంట్స్ సబ్ సర్వీసెస్‌లో జూనియర్ ఎకౌంట్ ఆఫీసరు కేటగిరి-2, సీనియర్ ఎకౌంటెంట్ కేటగిరి-3. జూనియర్ ఎకౌంట్ ఆఫీసరుకేటగ్గిరి-4 కింద మరికొన్ని పోస్టుల భర్తీకి నోటిఫకేషన్లు ఈ నెల్లోనే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జారీ చేస్తోందని ఆ కమీషన్ కార్యదర్శి జె.ప్రదీప్‌కుమార్ తెలిపారు.

## ఢిల్లీ మంత్రి రాజ్‌కుమార్ నివాసంలో ఇడి సోదాలు



**న్యూఢిల్లీ, నవంబరు 2:** ఆప్ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీచేసిన నాలుగు రోజుల వ్యవధిలోనే ఆ పార్టీకే చెందిన మరో నేత నివాసంలో కూడా సోదాలు చేపట్టింది. ఢిల్లీ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ ఇంట్లో ప్రస్తుతం సోదాలు నిర్వహిస్తోంది. మనీలాండరింగ్ కేసుతో సంబంధముందన్న అనుమానంతో ఇడి ప్రస్తుతం తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. దీంతో గురువారం తెల్లవారు జామునే అధికారులు మంత్రి ఇంటికి చేరుకొని సోదాలుమొదలుపెట్టారు. రాజ్‌కుమార్ ఆనంద్ ఢిల్లీ సాంఘిక సంక్షేమశాఖా మంత్రిగా విధులు నిర్వర్తిస్తున్నారు. తమ నేతలపై ఇడి దాడులను ఆప్ తీవ్రంగా ఖండిస్తోంది. దర్యాప్తు సంస్థల ద్వారా కేంద్ర ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా ఈ దాడులు నిర్వహిస్తోందని ఆరోపించింది. ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలు చోటు చేసుకున్నాయని లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా 2022 జులై 20న కేంద్ర హోంశాఖకు లేఖ రాయడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చిన విషయం విదితమే. దీంతో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను సిబిఐ అరెస్టు చేసింది. ఇప్పటికీ ఆయనకు బెయిల్ లభించలేదు. ఇటీవల ఆప్ నేత సంజయ్ సింగ్‌ను మనీలాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేసింది.

## నేను రాజీనామా చేయడమా?



### సిఎం జగన్‌తో మంత్రి బాలినేని భేటీ

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌తో ఇంధనశాఖ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బేటీ అయ్యారు,సుదీర్ఘసమయం పాటు బాలినేనితో సిఎం జగన్ పలు అంశాలపై మాట్లాడారు. ఒంగోలులో భూఅక్రమాల కేసులో ఈ మధ్య వివాదాలు చోటు చేసుకున్నాయి. పార్టీలో కొందరు తనను లక్ష్యంగా అల్లరి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాలినేని సిఎం జగన్‌తో చెప్పినట్లు సమాచారం.ఈ విషయంలో ఎవ్వరిని పట్టించుకోవద్దని సిఎం జగన్ బాలినేని వ్యాఖ్యానించినట్లు సమాచారం.ఆధారాలు లేకుండా బురద జల్లే కార్యక్రమాలు సహజంగా చేస్తుంటారని, తాను ప్రశ్నిస్తే బాధ పడాలిగాని,ఇతరు వ్యాఖ్యలపై స్పందించవద్దని బాలినేని సిఎం జగన్ చెప్పినట్లు సమాచారం.సిఎం జగన్‌తో బేటీ అనంతరం బాలినేని మీడియాతో మాట్లాడుతూ తాను సీఎం జగన్‌కు అత్యంత విధేయుడిని అన్నారు. పార్టీ దగ్గర నుంచి తాను ఆయనతోనే ఉన్నారన్నారు.తమ నియోజకవర్గంలో కొన్ని సమస్యలున్నాయన్నారు. వాటిని ≫2

# జగన్ రాష్ట్రానికి సిఎంగా అవసరమా?



గురువారం రాజంపేటలో మీడియాతో మాట్లాడుతున్న పురందేశ్వరి

## కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తున్నా రాష్ట్రంలో ఏదీ అభివృద్ధి?: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**రాజంపేట అర్బన్, నవంబరు 2 ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తోంది. ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా ప్రత్యేక ప్యాకేజి ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రానికి పెద్దఎత్తున మంజూరు చేస్తోంది. అయినా రాష్ట్రంలో అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు. కేంద్ర నిధులు దారి మళ్లించి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ప్రజలు నెత్తిన రుణభారం మోపారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి మండిపడ్డారు. గురువారం అన్నమయ్య జిల్లాలో ఆమె పర్యటించారు.

రాజంపేటలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధులు మంజూరు చేసి నిర్మించి ఇస్తామన్నా వద్దనే ఏకైక సిఎం జగన్ అని విరుచుకు పడ్డారు. 2008-09 ఆర్థికసంవత్సరంలో వైఎస్ హయాంలో 2వేల కోట్ల వ్యయంతో ప్రారంభమైన కడప - బెంగుళూరు రైలుమార్గం వద్దని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం సమంజసమేనా అని ప్రశ్నించారు. ≫2

# బడుగు వర్గాలకు కీలక పదవులు



గురువారం విశాఖజిల్లా మాడుగులలో విజయవంతంగా సాగిన బస్సు యాత్ర దృశ్యం

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు: మంత్రి ముత్యాల నాయుడు

### ఘనంగా మాడుగులలో బస్సుయాత్ర

**విశాఖసిటీ నవంబరు 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ నాయకత్వంలో వైఎస్‌కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర గురువారం మాడుగులలో ఘనంగా నిర్వహించారు. జగన్ వెంటే తాము అంటూ నినదించి గతంలో ఎన్నడు కనివిని ఎరగని రీతిలో వైఎస్ జనగ్ తమకు మంచి చేశారని ప్రశంసించారు. మళ్లీ జగన్ రావాలి జగన్ కావాలి అంటూ నినాదాలు చేసారు. వైఎస్ జగన్ చేసిన మంచిని వివరించి పేదలందరినీ ఏకం చేయాలి అని లక్ష్యంతో వైఎస్సార్సీ చేపట్టిన యాత్ర అని నాయకులు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా సంక్షేమ కార్యక్రమాలు సిఎం జగన్ అమలు చేస్తున్నారని చెప్పారు. పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం ≫2



గురువారం మాడుగుల బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన. చిత్రంలో మంత్రి బొత్స తదితరులు




గురువారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద కేజ్రీవాల్‌పట్ల నిరసనగా బీజెపి కార్యకర్తల ప్రదర్శన దృశ్యం

# ఎఐజి ఆసుపత్రిలో అడ్మిట్ అయిన చంద్రబాబు

## పరీక్షలు చేస్తున్న డాక్టర్లు, ఒక రోజు ఉండే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు2:** స్కిల్ కేసులో మధ్యంతర బెయిల్‌పై విడుదలై హైదరాబాద్ వచ్చిన టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు గురువారం ఎఐజి ఆసుపత్రిలో చేరారు. కోర్టులో ఆయనకు మంగళవారం మధ్యంతర బెయిల్ పొందారు. బుధవారం గన్నవరం నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న చంద్రబాబును జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలోనే ఎఐజి వైద్యుల బృందం కలిసింది. చంద్రబాబు తాజా ఆరోగ్య పరిస్థితి,సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం టిడిపి అధ్యక్షుడు చెప్పిన వివరాలను పరిశీలించిన తర్వాత... గురువారం ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిందిగా డాక్టర్ల బృందం సలహా ఇచ్చింది. ఈ మేరకు చంద్రబాబు ఆసుపత్రికి వెళ్లారు. ఎఐజి వైద్య పరీక్షల అనంతరం వారి సూచన మేరకు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. చంద్రబాబు ఒక రోజు ఎఐజి ఆసుపత్రిలో ఉండే అవకాశం ఉంది. రాజమండ్రి జైలులో అసౌకర్యాలతో... చంద్రబాబు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడ్డారు. చంద్రబాబుకు గతంలో కంటి వైద్య చేసిన హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు చెందిన వైద్య నిపుణులు... ఆయనకున్న కంటి సమస్యలు, చేయాల్సినచికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఓ నివేదికలో వివరించారు. కంటిలో శుక్లాలు ఏర్పడ్డాయని... ఎడమ,కుడి కంటి చూపుల్లో వ్యత్యాసం ఎక్కువగా ఉన్నందున 3 నెలల్లో కుడి కంటి శుక్లానికి కూడా సర్జరీ చేయాలని సూచించారు.

అది కూడా ఇంట్రా ఆక్యులర్ ప్రెజర్‌ను మేనేజ్ చేస్తూ... గ్లకోమా వైద్య నిపుణుల పర్యవేక్షణలో, అన్ని వసతులూ ఉన్న ఐ ఇనిస్టిట్యూట్‌లోనే చేయాల్సి ఉంటుదని తెలిపారు. జైలులో ఉన్న సమయంలో కంటి సమస్య మరింత ఎక్కువైంది. అదేవిధంగా చంద్రబాబుచర్మ సంబంధ సమస్యలతో బాధపడుతున్నట్లు కూడా జైలులో ఉన్నప్పుడు ఆయనను పరిక్షించిన ప్రభుత్వ వైద్య నిపుణులు నివేదికలో పేర్కొన్నారు. బాబు వెన్ను కింద భాగంలో నొప్పి, ఒంటిపై దద్దుర్లు నడుము కింద భాగంగా వరకు విస్తరించాయని ఆ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. ఆయనకు కంప్లీట్ బ్లడ్ పిక్చర్, రీనల్ ఫంక్షన్ టెస్ట్‌లు, లివర్ ఫంక్షన్ టెస్ట్‌లు,సీరం ఎలక్ట్రోలైట్స్,కోగ్యులేషన్ ప్రొఫైల్, ఎహెబీఏ1 సీ,కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, ఈసీజీ,ఎక్స్‌రే చెస్ట్,2 డీ ఎకో వంటి పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

# ఇక కొత్త రోడ్ల నిర్మాణం

≫ ముద్రం, ముదిగుబ్బ మండలంలోని దేవరగుడి వరకు రోడ్డు నిర్మాణం జరగనుంది.జాతీయ రహదారి నిర్మాణానికి 90 మీటర్ల వెడల్పున భూమిని సేకరించనున్నారు. వాహనాల స్పీడ్, భద్రతా ప్రమాణాల మేరకు.. మూడు జిల్లాల్లో కేవలం 13చోట్ల మాత్రమే రహదారిలోకి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు అవకాశం కల్పిస్తూ రూపకల్పన చేశారు.విజయవాడ - బెంగుళూరు జాతీయ రహదారికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) రూపకల్పనలో ఉన్నామని అధికారులు తెలిపారు. త్వరలోనే భూసేకరణ పూర్తవుతుంది.శ్రీసత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు, గోరంట్ల, ఓడి చెరువు, నల్లమాడ, ముదిగుబ్బ, కదిరి మండలాల్లో సాగే గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం భూసేకరణకు సంబంధించి అధికారులు మార్కింగ్ చేస్తున్నారు. జిల్లాలో మొత్తంగా 2 వేల ఎకరాలు సేకరించనున్నారు. కోడూరు నుంచి రహదారి ప్రారంభం. అవురతుంది.చిలమత్తూరు మండలం కోడూరు వద్ద బెంగుళూరు - హైదరాబాద్ జాతీయ రహదారి-44 నుంచి నాలుగు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే మొదలవుతుంది. అక్కడి నుంచి వైఎస్సార్ జిల్లా పులివెందుల సమీపంలోని వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల, కమలాపురం, మైదుకూరు, పోరుమామిళ్ల, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సీతారాంపురం, ప్రకాశం జిల్లా సిఎస్‌పురం మీదుగా పామూరు, కనిగిరి, చీమకుర్తి, పెద్ద ఉయ్యాలవాడ, బొద్దికూరపాడు, నాగంబొట్లపాలెం, కంకుపాడు, అద్దంకి, ముప్పవరం వరకు రోడ్డు నిర్మాణం సాగనుందిఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే భూసేకరణ సకాలంలో పూర్తికావాలన్నారు. వీటిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.

వీటి వలన ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. పన్నుల రూపంలో ఆదాయం వస్తోందన్నారు. భూసేకరణలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు.దీనికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పనులు పూర్తి చేసిన రోడ్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిపి కలెక్టర్లు పరిశీలించాలన్నారు.

ఇలా చేయడం వలన నాణ్యతపై పర్యవేక్షణ ఉంటుందన్నారు.చరిత్రలో ఇంత డబ్బు ఎప్పుడు రోడ్ల కోసం ఖర్చు చేయలేదన్నారు. మరమ్మత్తులు, దారుల విస్తరణ, అనుసంధానం గురించి ప్రజలకు వివరించా లన్నారు. పంచాయతీరాజ్ పనులకు సంబంధించి ఇప్పటికే టెండర్ల ప్రకియమొదలైనట్లు ఆ శాఖ ఇఎన్‌సి బాలు నాయక్ ఇప్పటికే వెల్లడించారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఈ చర్యలు తీసుకు న్నామన్నారు.

సిఎం జగన్ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి టెండర్ల దాఖ లకు 14 రోజుల పాటు గడువు ఉంటుంది. నవంబర్ నెలాఖరు నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తారు.

డిసెంబర్ మొదటి వారంలోనే ఆయా రోడ్ల పనులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆర్అండ్‌బి శాఖ పరిధిలో గుర్తించిన హైఇంపాక్ట్ కేటగిరి రోడ్లుకు ప్రభుత్వం ఆ శాఖ ఆధ్వర్యంలో అను మతులు మంజూరు చేసింది.ఆ పనులు కుడా మొదలైనట్లు అధికారులు నివేదికలు అందించారు.వీటిపై క్రాస్ చెక్ ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేసారు.

# నేను రాజీనామా చేయడమా?

≫ ఆయన దృష్టికి తీసుకుని వెళ్లానన్నారు. ప్రకాశం జిల్లాలో నకిలీ స్టాంపులు కుంభకోణంలో సిఐడి అవసరం లేకుండా 21మందితో టీంలు ఏర్పాటు చేసారన్నారు.

తమది సున్నిత మనసత్వమని,ఎవ్వరు ఏమన్నా సహించనన్నారు.ఆ విషయం సీఎం జగన్‌కు తెలుసునన్నారు.తాను పార్టీ ఎందుకు మారతానని? ఇదంతా మీడియాతో కలిసి కొందరు చేస్తున్న దుష్ప్రచారమన్నారు. ఈ మాటలు,రాతలను ప్రచారం చేసేవారికి బుద్దిలేదన్నారు. తాను పార్టీ మారేవాడనైతే మా నేత దగ్గరకు ఎందుకు వస్తానన్నారు. నాలుగేళ్లు మంత్రిగా చేయడానికి అవకాశం ఉన్నా,కాంగ్రెస్‌కు రాజీనామా చేసి జగన్‌తో వచ్చానన్నారు.కొన్ని దుష్టశక్తులుంటాయన్నారు. వాటిని ఏలా అదుపులో పెట్టాలో సీఎం జగన్‌కు తెలుసునన్నారు.

కొన్ని దాడుల కేసుల్లో నిందితులను అరెస్ట్ చేయడంలో పోలీసు జాప్యం చేసింది, దాంతో గన్‌మెన్‌లను వద్దు అన్నానన్నారు.దాంతో పోలీసులు అలెర్ట్ అయ్యారని,నిందితులను అరెస్ట్ చేసారన్నారు. తాను ఎప్పటికి సిఎం జగన్‌ను వెన్నంటి ఉంటానన్నారు.అధికారంలో గతంలో కన్నా అత్యధిక సీట్లు సాధించి తిరిగి జగన్ సీఎం అవుతారన్నారు.



కాంగ్రెస్ నేత సిద్ధూ గురువారం పాటియాలాలో మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

# జగన్ రాష్ట్రానికి సిఎంగా అవసరమా?

≫ కేంద్రం నిధులు ఇచ్చి నిర్మాణం చేస్తామంటే వద్దనే సిఎం ఎవరైనా ఉంటారా అని ప్రశ్నించారు. గత నాలుగన్నర సంవత్సర కాలంలో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వాలకు మంజూరు చేసిన వేల కోట్ల రూపాయల నిధులు దారి మళ్లించి అభివృద్ధిని అడ్డు కున్నారన్నారు. ఉపాధిహామి, రైల్వే ప్రాజెక్టులు, హౌసింగ్, 15వ ఆర్థిక సంఘం నిధులకు రాష్ట్ర వాటా ఇచ్చారా అని ప్రశ్నించారు. అలాంటప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో సుపరి పాలన అందించామని చెప్పే జగన్ సుపరిపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రజల ఓట్లు దండుకోవడం తప్ప అభివృద్ధి ఏది అని ప్రశ్నించారు. ఇలాంటి సిఎం రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు సాయిలోకేష్, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**కడప - బెంగుళూరు రైలుమార్గాన్ని సిఎం వద్దనడం సమంజమా?**

**రాజంపేట రూరల్:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా అభివృద్ధికి కేంద్రం సహకారం ఇస్తున్నా పట్టించుకోకుండా అభివృద్ధి పట్ల అంకితభావం లేకుండా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి ధ్వజమెత్తారు. కేంద్రం నిధులు మంజూరు చేస్తుంటే వద్దంటూ లేఖ రాసిన ఏకైక సిఎం జగనేనని విరుచుకుపడ్డారు. గురువారం స్థానిక తోట కళ్యాణమండపంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓట్లు దండుకోవడం తప్ప సిఎంకు అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. కడప - బెంగుళూరు రైలు మార్గాన్ని 2008-09 ఆర్థిక సంవత్సరంలో వైఎస్ హయాంలో ప్రారంభించిన పనులకు జగన్ మోకాలు ఒడ్డారని మండిపడ్డారు. 2 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ రైలుమార్గం 255 కిలోమీటర్ల దూరం కాగా అందులో రాష్ట్రంలోనే 205 కిలోమీటర్లు వెళుతుందని గుర్తు చేశారు. అయినా కడప - బెంగుళూరు రైలుమార్గం వద్దంటూ కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాయడం సమంజసమా అని ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్నివిధాల సంపూర్ణ సహకారం అందిస్తున్నా జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలేదని విరుచుకుపడ్డారు. ఇలాంటి సిఎం రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే సొంత చిన్నాన్న భాస్కర్‌రెడ్డి నందలూరు మండలానికి మంజూరు చేసిన నిధులను మింగేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్‌లు కేంద్రియ విద్యాలయానికి స్థలం మంజూరు చేసినా అడ్డుకొంటూ అభివృద్ధి నిరోధకులుగా మారారని ఆరోపించారు.

రాయచోటి - మదనపల్లె ప్రాంతాల్లో నీటి సమస్య ఎక్కువగా ఉందని, గాలేరు - నగరి, అంద్రినీవా పథకాలపై జగన్ సర్కార్ శ్రద్ధ చూపలేదని ధ్వజమెత్తారు.అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండేళ్లు కావస్తున్నా పట్టించుకోక పోవడం దారుణమని మండిపడ్డారు. అనంతరం పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు కృషి చేయాలని కోరారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:02/11/23

DAY - SINGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 276439
2nd Prize Rs.7000/- 42485
3rd Prize Rs.3500/-
09086 31489 35133 37702 47470
69305 70062 86572 91092 99019
4th Prize Rs.200/-
0410 2627 2956 3856 3935 4242 5002
5670 6893 8200
5th Prize Rs.100/-
1529 1762 1801 3248 3520 3552 5274
7449 8695 9262
6th Prize Rs.50/-
0063 0937 2668 4772 6748 7855 9234
0072 0973 2687 4779 6792 7892 9238
0116 1066 2715 4785 6821 7937 9509
0172 1089 3047 4850 6921 8020 9607
0201 1302 3124 4905 6966 8025 9608
0210 1523 3167 5059 7030 8148 9651
0424 1569 3344 5433 7096 8528 9749
0437 1621 3472 5476 7133 8583 9779
0438 1741 3667 5643 7243 8611 9828
0439 1885 3696 5907 7366 8621 9882
0499 2000 4311 5992 7380 8624
0567 2089 4469 6259 7411 8735
0675 2112 4477 6357 7643 8755
0752 2364 4543 6484 7667 9089
0780 2542 4745 6707 7797 9091

DAY - KUIL SERIES Dr No:211
1st Prize Rs.100000/- 984715
2nd Prize Rs.7000/- 77006
3rd Prize Rs.3500/-
00452 09560 12327 12445 49205
53162 55926 60238 87688 98346
4th Prize Rs.200/-
0246 0991 2232 2251 2661 5160 6169
7487 8076 8550
5th Prize Rs.100/-
0076 0550 1378 5949 7216 8329 8794
9688 9762 9777
6th Prize Rs.50/-
0179 1154 2532 3714 5785 7844 9696
0244 1172 2558 3773 5818 8039 9707
0344 1291 2595 3859 6084 8040 9708
0432 1539 2596 3907 6267 8139 9796
0574 1765 2716 4161 6315 8490 9875
0649 1766 2749 4426 6627 8602 9914
0688 1847 2817 4579 6641 8745 9927
0874 1863 2842 4590 6805 8975 9928
0875 1873 2906 4649 6864 9243 9966
0898 1927 3109 5045 7075 9323 9971
0939 2083 3228 5218 7320 9328
1000 2121 3264 5415 7336 9339
1006 2207 3373 5501 7628 9340
1061 2425 3431 5676 7707 9463
1078 2521 3539 5769 7751 9607

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:02/11/23

DAY - ROSA SERIES Dr No:211
1st Prize Rs.100000/- 678203
2nd Prize Rs.7000/- 85109
3rd Prize Rs.3500/-
00150 00154 03065 05261 11555
28297 35378 46946 92795 99532
4th Prize Rs.200/-
0542 1401 1489 1862 3848 4943 5018
6125 9343 9432
5th Prize Rs.100/-
0680 0782 2342 4080 4699 6462 7031
7107 8842 9264
6th Prize Rs.50/-
0101 1682 2642 3847 5622 7417 8960
0301 1748 2688 3949 5661 7522 9105
0383 1794 2721 4185 5776 7577 9113
0401 1873 2826 4209 5846 7582 9205
0698 1929 3149 4335 5880 7892 9362
0955 1974 3218 4417 5990 8027 9401
0962 2052 3308 4630 5993 8045 9411
1106 2223 3317 4694 6273 8188 9473
1160 2238 3404 4713 6332 8195 9517
1162 2266 3526 5160 6713 8198 9665
1167 2300 3610 5271 7055 8279
1224 2409 3699 5321 7203 8546
1233 2420 3723 5384 7282 8636
1411 2484 3732 5392 7338 8816
1624 2582 3792 5596 7387 8874

DAY - DEAR SERIES Dr No:211
1st Prize Rs.100000/- 437192
2nd Prize Rs.7000/- 70685
3rd Prize Rs.3500/-
00462 27596 30369 33678 37523
43818 45930 57782 76625 91908
4th Prize Rs.200/-
0718 1038 1945 4160 4169 4208 7403
7467 8062 9218
5th Prize Rs.100/-
0081 0200 0558 1143 1375 1531 3023
4459 4540 5435
6th Prize Rs.50/-
0007 1493 3083 4192 6272 7459 8970
0061 1515 3140 4603 6274 7463 9087
0281 1909 3219 4849 6281 7560 9120
0323 1999 3285 4854 6314 7593 9136
0708 2121 3305 5036 6387 7889 9172
0723 2163 3417 5101 6414 8167 9240
0744 2171 3487 5113 6436 8228 9334
0760 2192 3495 5127 6527 8237 9463
0761 2232 3507 5195 6885 8250 9614
0962 2370 3567 5258 6948 8292 9892
1119 2544 3616 5490 7047 8720
1315 2585 3792 5807 7126 8721
1386 2736 3853 5834 7197 8740
1422 2825 3964 6186 7251 8889
1474 2873 4062 6239 7421 8925

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:02/11/23

DAY - THANGAM SERIES Dr No:211
1st Prize Rs.100000/- 114740
2nd Prize Rs.7000/- 34949
3rd Prize Rs.3500/-
12836 15859 28177 49148 57529
60962 71278 74083 78851 87621
4th Prize Rs.200/-
0142 2496 4117 4896 4934 6361 6505
6665 7204 7566
5th Prize Rs.100/-
0768 1542 1602 2334 2756 6419 6624
6678 7429 9745
6th Prize Rs.50/-
0140 1283 2881 4261 6246 7272 8436
0397 1420 2984 4337 6269 7423 8452
0447 1501 3422 4364 6430 7573 8918
0616 1618 3540 4579 6445 7682 9015
0664 1803 3605 4585 6468 7695 9030
0750 1853 3666 4713 6595 7772 9085
0978 2196 3801 4975 6769 7790 9216
1058 2219 3832 5032 6779 7938 9324
1061 2281 3949 5309 6920 7964 9536
1153 2393 3956 5539 6965 8128 9601
1197 2406 4012 5638 6999 8170
1206 2480 4079 5987 7005 8217
1225 2594 4097 6011 7070 8251
1245 2633 4152 6199 7096 8388
1248 2855 4201 6209 7237 8406

DAY - VAIRAM SERIES Dr No:70
1st Prize Rs.50000/- 583222
2nd Prize Rs.7000/- 05473
3rd Prize Rs.3500/-
00202 22739 22985 37122 60532
67473 70474 73021 82624 84898
4th Prize Rs.200/-
0049 1253 2294 2467 5086 5130 5314
8516 8568 9805
5th Prize Rs.100/-
2268 3639 5369 5817 5902 6151 6668
7172 7290 8931
6th Prize Rs.50/-
0106 1373 2519 4361 5492 7796 9309
0214 1391 2597 4538 5568 8039 9368
0379 1402 2607 4543 5799 8215 9371
0513 1448 2708 4556 5899 8290 9398
0556 1538 2753 4653 6107 8345 9399
0611 1555 2769 4725 6660 8429 9512
0695 1573 3007 4828 6746 8489 9593
0728 1767 3299 4829 6748 8614 9655
0794 1855 3305 4882 6925 8688 9707
0900 1888 3412 4915 7019 8897 9899
0903 1938 3516 4999 7152 8939
1021 1939 3729 5047 7154 9041
1045 2066 3988 5050 7161 9064
1136 2459 3996 5234 7175 9178
1185 2511 4292 5441 7726 9194

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:02/11/23

DAY - NALLANERAM SERIES Dr No:211
1st Prize Rs.50000/- 259811
2nd Prize Rs.7000/- 94682
3rd Prize Rs.3500/-
03744 20092 28570 45725 54172
83595 89543 90471 96640 96733
4th Prize Rs.200/-
0291 0354 0434 0877 2634 3002 3249
5419 5968 6526
5th Prize Rs.100/-
0069 0220 0739 2771 3712 4544 5132
8197 8513 9065
6th Prize Rs.50/-
0042 1625 2716 4449 6399 8357 9440
0199 1781 2987 4502 6795 8366 9458
0296 1811 3222 4759 6966 8437 9576
0421 1815 3233 4791 6986 8508 9679
0464 1829 3280 5101 7118 8527 9700
0773 1840 3316 5142 7123 8574 9787
0808 1844 3492 5391 7256 8613 9790
0848 1888 3723 5395 7300 8826 9838
0854 1995 3779 5530 7553 8962 9915
0868 2239 4132 5811 7610 8976 9970
0952 2274 4180 5818 7717 9044
1047 2330 4219 6023 7884 9142
1380 2437 4240 6056 8049 9150
1504 2564 4264 6073 8145 9153
1538 2648 4279 6144 8154 9365

DAY - MANI SERIES Dr No:70
1st Prize Rs.50000/- 948955
2nd Prize Rs.7000/- 21048
3rd Prize Rs.3500/-
03768 10093 18580 19613 20116
36834 40663 83608 92532 97291
4th Prize Rs.200/-
0088 1359 1392 1902 2982 6072 6077
6410 9278 9953
5th Prize Rs.100/-
0100 0160 1563 1895 2116 2341 2813
3027 4663 9166
6th Prize Rs.50/-
0134 2367 3589 4784 6191 7585 8654
0253 2631 3590 4825 6397 7597 8719
0445 2671 3681 4887 6414 7639 8872
0579 2868 3869 4984 6452 7790 8915
1339 2917 3905 5025 6542 7852 9135
1546 2978 3967 5127 6592 7856 9271
1746 3016 3978 5180 6644 7900 9323
1832 3096 4008 5224 6663 8148 9392
1845 3118 4017 5320 6782 8251 9593
1910 3156 4023 5480 7102 8386 9709
1949 3189 4507 5551 7156 8410
1969 3250 4576 5724 7216 8485
2011 3409 4578 5820 7305 8502
2021 3494 4681 5931 7454 8560
2280 3529 4713 5965 7492 8620

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:02/11/23

DAY - KUMARAN SERIES Dr No:211
1st Prize Rs.50000/- 824726
2nd Prize Rs.7000/- 53298
3rd Prize Rs.3500/-
05343 20250 31542 31747 38766
44253 45294 62238 79284 97393
4th Prize Rs.200/-
0559 0866 2759 5369 6115 7598 8234
8322 9188 9296
5th Prize Rs.100/-
0932 1315 1757 6370 6541 7341 7586
9178 9531 9568
6th Prize Rs.50/-
0264 1890 3142 4560 6297 7963 9201
0333 1904 3159 4613 6453 7967 9221
0343 1981 3195 4638 6457 7973 9269
0407 2018 3480 4708 6527 8161 9498
0667 2065 3630 4800 6575 8176 9560
0868 2162 3659 4988 6840 8321 9574
0869 2168 3867 4995 6977 8385 9599
0965 2333 3923 5072 7063 8412 9825
1164 2542 4076 5357 7130 8617 9839
1357 2573 4132 5401 7451 8644 9978
1360 2632 4156 5412 7555 8689
1374 2645 4195 5425 7797 8802
1634 2697 4200 5599 7799 8812
1668 2925 4274 5723 7869 8978
1822 2952 4455 5728 7894 9037

DAY - VISHNU SERIES Dr No:211
1st Prize Rs.50000/- 743617
2nd Prize Rs.7000/- 63680
3rd Prize Rs.3500/-
07768 11721 13293 13803 27196
57152 69214 72864 77869 84744
4th Prize Rs.200/-
0021 0117 1162 1441 1609 2139 2922
3192 8260 8425
5th Prize Rs.100/-
0306 0330 0351 4344 5105 6637 7154
8382 8662 9467
6th Prize Rs.50/-
0209 1778 3065 4502 5858 7143 8883
0400 1820 3111 4585 5911 7165 8889
0562 1830 3211 4691 6180 7186 8924
0576 1857 3239 4693 6235 7226 9015
0636 2091 3320 4717 6288 7284 9038
0678 2165 3396 4774 6425 7375 9223
0832 2384 3470 4855 6469 7632 9318
0914 2398 3477 5245 6571 7654 9544
1110 2434 3494 5301 6580 7815 9581
1219 2484 3504 5336 6586 8052 9909
1282 2547 3637 5426 6609 8250
1303 2731 3639 5528 6659 8303
1328 2815 3640 5548 6860 8314
1406 2863 3982 5578 6921 8660
1722 2964 4365 5775 7099 8775

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:02/11/23

SWARNALAXMI SERIES Dr No:211
1st Prize Rs.50000/- 449834
2nd Prize Rs.7000/- 51929
3rd Prize Rs.3500/-
16131 27341 38439 49531 51607
62710 73246 73928 84817 95535
4th Prize Rs.200/-
0803 2440 2599 2893 3963 5205 5563
8316 8756 9299
5th Prize Rs.100/-
1693 2270 2654 2668 3022 6082 6839
7236 7775 9378
6th Prize Rs.50/-
0011 1300 2699 4232 5675 6841 8745
0364 1460 2734 4276 5737 7019 8887
0455 1462 3088 4453 5813 7054 9227
0569 1489 3262 4522 5823 7055 9244
0583 1560 3282 4779 5878 7145 9324
0613 2037 3293 4814 6066 7175 9467
0626 2056 3375 4938 6228 7271 9499
0627 2059 3688 5090 6233 7292 9552
0630 2143 3793 5116 6241 7607 9566
0635 2315 3850 5174 6303 7616 9928
0934 2394 3854 5378 6392 7757
1055 2413 4045 5455 6405 7917
1097 2464 4120 5464 6457 7988
1148 2475 4151 5487 6672 8163
1273 2632 4208 5644 6787 8423

DAY - LION SERIES Dr No:70
1st Prize Rs.50000/- 761308
2nd Prize Rs.7000/- 37796
3rd Prize Rs.3500/-
15393 26195 37300 48280 48747
59242 61746 72413 83641 94556
4th Prize Rs.200/-
0362 0372 0789 4264 6564 7141 7629
8223 8622 9550
5th Prize Rs.100/-
0409 1052 1285 1763 2024 3822 7425
8076 9503 9896
6th Prize Rs.50/-
0015 1166 2465 3993 5251 6489 8308
0058 1232 2510 4009 5317 6547 8551
0290 1252 2572 4029 5349 7074 8664
0403 1253 3096 4054 5403 7244 8973
0428 1484 3299 4250 5529 7456 9118
0543 1628 3423 4278 5685 7638 9136
0608 1901 3426 4333 5714 7645 9230
0743 2094 3553 4581 5799 7706 9391
0806 2148 3627 4647 5889 7742 9684
0827 2187 3865 4705 5963 7958 9780
0830 2231 3890 4864 5997 7960
0909 2247 3897 4914 6008 7985
1076 2277 3913 5143 6065 8213
1112 2298 3922 5185 6377 8251
1146 2325 3988 5208 6485 8263

# ఎపి అభివృద్ధి కనిపించడంలేదు

≫ స్తుంది, ఇది కెసిఆర్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో కలిపిన పోలవరం ముంపు గ్రామంలో ఉన్న ఏడు గ్రామాల ప్రజలు ఎపిలోకి వస్తామని అంటున్నారని పేర్కొన్నారు. ఆ గ్రామాల్లోని ప్రజలు ఎందుకు ఎపిలో కలుస్తామని వస్తున్నారనేది కెసిఆర్ ముందుగా తెలుసుకోవాలన్నారు.

గతంలో ఎపిలో పింఛన్లు ఎలా అమలు చేస్తున్నారని తెలుసుకొని తెలంగాణలో కూడా అదే విధంగా అమలు చేయా లని కెసిఆర్ వ్యాఖ్యలు చేశారని, ఎపిలో పాఠశాలలు తెలంగాణలో పాఠశాలలను పరిశీలిస్తే అభివృద్ధి ఎక్కడ జరిగిందో అనేది పూర్తిగా అర్థమవుతోందన్నారు. ఆరోగ్యం బాగాలేని చంద్రబాబుకు రాజమండ్రి నుంచి విజయవాడ రావడానికి చంద్రబాబుకు 14 గంటలు సమయం పట్టిందని, అనారోగ్యం ఉన్న వ్యక్తి ఎవరైనా 14 గంటలు కారులో కూర్చుంటారా? అని ప్రశ్నించారు.

# కీలక పదవులు

≫ అందిస్తుందని మూడు వంతుల్లో రెండు వంతులు బడుగుబలహీన వర్గాలకి స్థానం కల్పించారని చెప్పారు. మూడు వంతుల్లో రెండు వంతులు బడుగుబలహీన వర్గాలు స్థానం కల్పించారని కీలకమైన పదవులు బడుగు బలహీనవర్గాలకు కట్టబెట్టారని తెలిపారు. నాడు నేడుద్వారా విద్యావైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలను మార్చారని ఆయన తెలిపారు. ఆంగ్లంలో అందరూ విద్యనేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఇంగ్లీషు మీడియంను తీసుకొని వస్తే వాటిని ఆలీబాబా 40 దొంగలు హేళన చేస్తున్నరని ఆయన దుయ్యబట్టారు. చంద్రబాబు, గంటా, అయ్యన్న, బండారు మనవాళ్లు ఇంగ్లీష్ మీడియంలో చదువుకొని ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. పేదలు పిల్లలు మాత్రం ఇంగ్లీష్ మీడియంలో చదవకూడదంటూ చెప్పి వారికో న్యాయం ప్రజలకోన్యాయం తీసుకొని వస్తున్నారని ఆయన చెప్పారు. దివంగత నేత ఫీజ్ రియంబర్స్‌మెంట్ వలన పేదలపిల్లలు విదేశాల్లో ఉద్యోగాలు సాధించారని బడుగు బలహీనవర్గాలకు ముఖ్యమంత్రి పాలనలో న్యాయం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సత్యవతి, మంత్రి ధర్మాన ప్రసాదరావు, డిప్యూటీ సిఎం రాజన్నదొర , మంత్రి గుడివాడ అమర్నాథ్, బొత్స సత్యనారాయణ, పీడిక రాజన్నదొర, ధర్మాన కృష్ణప్రసాద్, ప్రభుత్వ విప్ కర్ణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్, అదీప్‌రాజ్, గొల్లబాబూరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి జెడిప్ప ఛైర్మన్ సుభద్ర, పలువురు ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయ అభివృద్ధి

≫ నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించామన్నారు. గదులు కట్టించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు.స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు,భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ప్రతి దేవాలయంలో భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.రాష్ట్రంలో జీర్ణోద్ధరణ స్థితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు. దేవస్థానాల్లో అన్న ప్రసాదం,దేవుని ప్రసాదం తయారీ సరుకుల నాణ్యత పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని దేవాదాయశాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. దేవాలయాల్లో టెండర్ల నిర్వహణలో విమర్శలకు తావులేకుండా మార్పులు చేస్తామన్నారు. గతంలో అన్ని కలిపి ఒకే టెండరు పిలిచేవారని తెలిపారు.

ఇకపై పడితరం సామాగ్రికి రూ.కోటి టర్నోవరు, అన్న ప్రసాదం తయారీ సరకులు రూ.5కోట్లు టర్నోవరు ఉన్న కాంట్రాక్టర్లుకు టెండరులో పాల్గొనే అర్హత కల్పించామన్నారు.డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో విజిలెన్స్‌వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# భారీగా అవకతవకలు!

≫ మేరకు వివరాలి ఉన్నాయి.ఈ నెల ఒకటవ తేదీన సాయంత్రం గం 4.45సమయంలో బేగంపేట ఎస్సై ఆర్.జయచందర్ బేగంపేట విమానాశ్రయం సమీపంలో సిబ్బందితో కల్సి విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. బేగంపేట నుంచి చంద్రబాబు నాయుడు జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి బయలు దేరారు.ఇదే సమయం టిడిపి హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రటరీ జివిజి నాయుడు మరికొందరు వ్యక్తులు ముందస్తు అనుమతి లేకుండా బేగంపేట విమానాశ్రయంలో గుమిగూడారు.

అనంతరం వారు 50 బైకులు,20కార్లతో పాటు 400మందితో ర్యాలీ నిర్వహించారు.దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.బేగంపేట నుంచి పంజాగుట్ట వరకు దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్ సమస్య ఏర్పడిందన్నారు.ఈసంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై గంగాధర్ తెలియజేసారు.

## వారం - వర్జ్యం

తేది : 03-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
షష్ఠి రా.11.07, ఆరుద్ర ఉ.9.03,
వ.సా.6.57-8.41
దు.ఉ.8.24-9.10
2) మ.12.13-12.59
శుభసమయం ఉ.6.15-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఉపయుక్తం లేని అంశాలతో చర్చలు సాగుతాయి. ప్రజాసంబంధాలు లాభిస్తాయి.

**వృషభం:** భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామ మాత్రమవుతుంది.

**మిథునం:** ఉద్యోగస్తులకు నేడు అనుకూలంగా ఉంది. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** స్వయం అభివృద్ధి ప్రణాళికలు కామధేనువు వలే మేలు చేస్తాయి.

**సింహం:** వృత్తి పరంగా మీరు అనుసరించే రహస్య వ్యూహం విజయవంతమవుతుంది.

**కన్య:** విదేశీ వస్తువులు అమితంగా ఆకర్షిస్తాయి. పారిశ్రామిక పెట్టుబడులపై దృష్టిని సారిస్తారు.

**తుల:** ధనమే అన్నింటికీ మూలమనే ఆలోచనలు మీలో బలపడతాయి. వస్తులాభం

**వృశ్చికం:** సంతానాన్ని క్రమశిక్షణలో ఉంచడానికి తగు ప్రయత్నాలను సాగిస్తారు. ధనలాభం పొందుతారు

**ధనుస్సు:** కఠినమైన బాధ్యతలను కూడా విజయవంతంగా నిర్వహిస్తారు. వాహనసౌఖ్యం.

**మకరం:** రాజకీయ నాయకులకు కూడా ఈ రోజు మంచి ఫలితాలను గ్రహస్థితి సూచిస్తోంది.

**కుంభం:** వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించి సానుకూల ఫలితాలనే సాధిస్తారు.

**మీనం:** వ్యాపారాలు, మీ ప్రణాళికలు అంచనాల మేరకు అనుకూల దిశలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అదునుకోసం అన్నదాతల ఎదురుచూపు



## సాధారణంకంటే తక్కువ వర్షపాతం

## కరవు కోరల్లో నలుగుతున్న జనం

### ధరల దరువు, సామాన్యుని జీవితం బరువు

**శ్రీకాళహస్తి, నవంబరు 2 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో ఈశాన్య రుతుపవనాలతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. కానీ గత కొన్ని సంవత్సరాలుగా రుతుపవనాలలో వర్షం ప్రశ్నార్థకంగా మారింది. బంగాళాఖాతంలో అల్ప పీడనాలతో కూడా ఈ ప్రాంతాల్లో వర్షాలు కురవటం లేదు. కేవలం తమిళనాడులోని కడలూరు వద్ద అల్పపీడనం తీరం దాటితే తప్ప ఈ ప్రాంతాల్లో వర్షాల జాడ కానరావటం లేదు. ఇక సత్యవేడు నియోజకవర్గంలోని గ్రామాలను తెలుగుగంగ ఆదుకునేది. కానీ ఈ ఏడాది అక్కడ కూడా నీటి నిల్వ లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. స్వర్ణముఖి నదిలో ఇసుకాసురుల పుణ్యమా అని నదిమ తల్లికి గర్భ శోకం మిగిలింది. భూగర్భ జలాలు అడుగింటి పోతున్నాయి.

**వర్షాభావం: కరువు తాండవం:**
జిల్లాలోని తూర్పు మండలాల్లో అక్టోబర్‌నుంచి డిసెంబరు వరకు సుమారు 1,000 మి.మీల వర్షపాతం నమోదు కావటం ఆనవాయితి. అయితే ఇటీవల సంవత్సరాల్లో రుతుపవనాల వర్షాలు కరువయ్యాయి. కేవలం బంగాళాఖాతంలో అల్ప పీడనంతో వర్షాలు కురవటం చెరువులు కుంటలు నిండుతున్నాయి. దాంతో వ్యవసాయం ఎత్తు భారంగా మారుతుంది. ఈ ఏడాది కూడా అక్టోబర్ సాధారణ సగటు వర్షపాతం కన్నా తక్కువనే నమోదైంది. శ్రీకాళహస్తిలో అక్టోబరు సాధారణ సగటు వర్షపాతం 229.3 మీ.మిలు కాగా అక్టోబరు 31 వరకు 34.2 మి.మీలు మాత్రమే నమోదైంది. తెలుగుగంగ నీటిపై ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్న తొట్టంబేడు మండలం సత్యవేడు నియోజకవర్గంలోని మండలాల్లో సాధారణ సగటు వర్షపాతం 223 మిమీలు కాగా 24.8మిమీలు మాత్రమే వర్షం కురిసింది. దాంతో ఇక ఈ ఏడాది కరువు తప్పదనే చెప్పాలి. ఇక స్వర్ణముఖి నదీ తీరాన గల సుమారు 100 గ్రామాల్లో నదిలో ఒక సారి నీరు పారితే తప్ప బావుల్లో ఊటరాదు. బావులు నిండవు. బోర్లలో భూగర్భజలాలు పెరగవు. దాంతో అన్నదాతలు 'స్వర్ణముఖి పారుతుందా? లేదా? అని ఎదురు చూస్తుంటారు. గత 25 సంత్సరాలుగా రుతు పవనాలతో వర్షాలు కురిసి నది పారటంలేదు. దాంతో భూగర్భ జలాలు అడుగింటిపోతున్నాయి. ఒకప్పుడు స్వర్ణముఖి నదీ తీరాన ఉన్న సన్నిధివీధి, దుర్గాంబ కొండ పరిసరాల్లో కేవలం 30అడుగుల లోతులోనే నీరు వచ్చేది. కానీ నేడు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. నదీ తీరాన కూడా సుమారు 100 నుంచి 150 అడుగుల లోతు వెళితే తప్ప నీరు లభ్యత లేదు. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది. పట్టణంలో మంచినీటి సరఫరా తెలుగుగంగపై అధారపడి ఉంది. ఇప్పటి వరకు నది పారలేదు. దాంతో బావులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. బోర్లలోనీరు సన్నగా వస్తుంది.

**నార్లు పోసుకొని ఎదురుచూపులు:**
శ్రీకాళహస్తి పరిసరాల్లోని రైతులు నార్లుపోసుకొని నాట్ల కోసం వరుణ దేవుని కరుణ కోసం ఎదురు చూస్తున్నారు. పలువురు రైతులు దుక్కులు దున్నుకొని నార్లు పోసుకోవటానికి మేలైన, నాణ్యమైన విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారు. దీపావళి తరువాత వ్యవసాయ పనులు వేగం పుంజుకోనున్నాయి. ఇప్పటికే నాట్లు పూర్తి కావాల్సి ఉంది. కానీ వరుణ దేవుని కరుణ లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. రబీసీజన్లో ఈ ప్రాంతాల్లో సుమారు 32 వేల హెక్టార్లలో వరి సాగు జరుగుతుంది. వరుణుని కరుణ లేకున్నా సత్యవేడు నియోజకవర్గంలోని రైతులు తెలుగుగంగ జలాలతో నార్లు పోసుకొని నాట్లు పనులు ప్రారంభించారు. సాధారణంగా చిత్తకార్తె లో వర్షం సమృద్ధిగా కురువాలి. కానీ ఈ కార్తెలో ఈ సారి నామమాత్రంగా మాత్రమే నమోదైంది. ప్రస్తుతం స్వాతి కార్తెలో వర్షం కురుస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు.

**ధరలు దరువు:**
ఓ వైపు వర్షాభావం మరో వైపు ధరల దరువుతో సామాన్యుడు తల్లడిల్లుతున్నాడు. ధరలు సామాన్యుని నడ్డి విరుస్తుంది. ముఖ్యంగా పప్పుల ధరలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. నిత్యం ఉపయోగించే కందిపప్పు సచిన్ బ్రాండ్ కిలో రూ.200లు కాగా ఉద్దిపప్పు కిలో రూ.140 దాటింది, బ్రాండెడ్ ఉద్దిపప్పు కిలో 180 తాకింది, ఇక పచ్చి శెనగపప్పు కిలో రూ.100లు అయ్యింది, పెసల పప్పు కిలో రూ.125 నుంచి 130 వరకు ఉంది. ఇక ఉల్లిపాయలు కిలో రూ.70 కాగా వెల్లులి కిలో రూ.250కు పెరిగింది. సామాన్యుని ఆదాయాలకు మార్కెట్లో ధరలకు పొంతన కుదరటం లేదు.

## పురుషోత్తపురం ఎంవిఐ చెక్‌పోస్టుపై ఎసిబి దాడులు



ఎంవిఐ చెక్‌పోస్టులో తనిఖీలు నిర్వహిస్తున్న ఎసిబి అధికారులు

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 2 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సరిహద్దు తనిఖీ కేంద్రం పురుషోత్తపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చెక్‌పోస్టుపై అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం వేకువజామున దాడులు నిర్వహించారు. విజయనగరం ఎసిబి డిఎస్పీ బివిఎస్ఎస్ రమణమూర్తి ఆధ్వర్యంలో వేకువజాము 2 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఏకధాటిగా సోదాలు నిర్వహించారు. అనధికారికంగా రూ.1.30లక్షలు నగదు గుర్తించారు. నగదు రహిత లావాదేవీలు జరుగుతున్న సమయంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడడంతో ఎసిబి అధికారులు నివ్వెరపోయారు. తరచూ తమకు వస్తున్న ఫిర్యాదులు నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు డిఎస్పీ చెప్పారు. విధుల్లో ఉన్న ఎంవిఐ అనిల్ కుమార్, మరోఇద్దరు కానిస్టేబుళ్లపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఉన్నతాధికారులకు చర్యల నిమిత్తం నివేదిక అందజేస్తామని అన్నారు. ఈ దాడుల్లో సిఐలు రమణ, హరి, వెంకటరమణ, శ్రీనివాసరావు, మహేశ్వరరావు, ఎస్సైలు ఇస్మాయిల్, కె.వాసునారాయణ పాల్గొన్నారు. నాలుగు నెలల క్రితం తనిఖీలు నిర్వహించగా మరోమారు దాడులపై అంతా చర్చనీయాంశమైంది.

## సీమ మీదుగా తిరిగే యశ్వంతపూర్-బీదర్ కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు తాజావేళలు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రాయలసీమజిల్లాల మీదుగా (కొత్తగా నిర్మించిన గుల్బర్గా-బీదర్ రైలు మార్గం మీదుగా) యశ్వంతపూర్-బీదర్-యశ్వతపూర్‌లమధ్య కొత్తగా రైలు సర్వీసులను ఈ నెల 04 నుంచి నిర్వహించేందుకు రైల్వేబోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16577 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌రైలు ప్రతిశనివారం రాత్రి 11:15 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి యలహంక 11:33/35, గౌరిబిదనూరు 12:25/26, హిందూపురం 12:44/45, ధర్మవరం తెల్లవారుజామున 3:35/3:40, అనంతపురం 4:38/40, గుంతకల్లు ఉదయం 6:05/10, మంత్రాలయం రోడ్ 07:39/40, రాయచూరు 08:03/05, యాద్గీర్09:08/10, వాడి 10:10/15, షహాబాద్ 10:33/35, గుల్బర్గా 10:50/55, కమలాపూర్ 12:04/05, హమ్నాబాద్ 12:34/35, బీదర్‌కు ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో బీదర్‌నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 16578 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 2:40 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి, గుల్బర్గా సాయంత్రం 04:50/55, షాహబాద్ 05:20/22, గుంతకల్లు రాత్రి 09:40/45, అనంతపురం 10:48/50, ధర్మవరం అర్ధరాత్రి 11:40/45, హిందూపురం 12:44/45, యశ్వంత పూర్‌కు సోమవారం తెల్లవారు జామున 04:00 గంటలకు చేరుకుంటుంది.

## నేటి నుంచి కొన్ని రైళ్ల రద్దు

### ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 2 ప్రభాతవార్త :** నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-రాయదుర్గం సెక్షన్‌లో జరుగుతున్న రైలు మార్గం పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ముఖ్యంగా గుంతకల్లు-చిక్‌బజార్-గుంతకల్లు మధ్య ప్రతి రోజు తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు గుంతకల్లు, బళ్లారి, రాయదుర్గం తదితర ప్రాంతాలకు తమ తమ అవసరాల నిమిత్తం నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఈ రైలు సర్వీసులను నేటి నుంచి ఈ నెల 30 వరకు రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. ఈ రైలు సర్వీసులను బళ్లారి-చిక్‌జాజూర్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేసి కనీసం గుంతకల్లు-బళ్లారి-గుంతకల్లు మధ్య నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07589/90 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సైతం నేటి నుంచి డిసెంబర్ 01 వరకు రద్దు చేశారు. అనంతపురం జిల్లా నుంచి తిరుపతి మధ్య రాకపోకలు



సాగించే ప్రయాణికులకు/ యాత్రికులకు ఈ రైళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. ఈ రైళ్ల రద్దుతో జిల్లాలోని గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, కదిరిలతోపాటు మదనపల్లి, పాకాల తదితర ప్రాంతాలనుంచి తిరుపతిల మధ్య నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది. ఈ నేపథ్యంలో ఈ రైళ్లను గుంతకల్లు-కదిరిదేవరపల్లిల మధ్య పాక్షికంగారద్దు చేసి, తిరుపతి-గుంతకల్లు- తిరుపతి/ తిరుపతి-గుంతకల్లు- మంత్రాలయం-గుంతకల్లు-తిరుపతిల మధ్య నడిపితే ప్రయాణికులకు/ యాత్రికులకు ఎంతో ఉపయోగకరంగాఉండటంతో పాటు రైల్వేకు రెవెన్యూ సైతం వచ్చే అవకాశం ఉంది.



## జాతీయ స్థాయి అందాల పోటీల్లో విన్నర్‌గా నిలిచిన నిహారిక

**మామిడికుదురు, నవంబరు 2, ప్రభాతవార్త:** మోంటీ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో రాయల్ ప్యాలెస్ రోటరీ క్లబ్ సహకారంతో విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి అందాల పోటీల్లో దేశ వ్యాప్తంగా అనేకమంది హాజరుకాగా గార్జియస్ ఆఫ్ మిస్టీన్ ఇండియా 2023 విన్నర్‌గా తెలగారెడ్డి నిహారిక నిలిచింది. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలంలోని పాశర్లపూడిలంక నిహారిక స్వగ్రామం. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉంటూ ఆకాష్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. నిహారిక కూచిపూడిలో దేశంలో అనేక ప్రదర్శనలు ఇచ్చి మిస్ ఉత్తరాంధ్ర, బ్రైడ్స్ ఆఫ్ ఇండియా రన్నర్‌గా నిలిచింది.

## ప్రభుత్వంపై సిబిఐ విచారణ జరపాలి

### హైకోర్టులో రామకృష్ణరాజు పిఎల్‌సి

**విజయవాడ, నవంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నాలుగున్నరేళ్లలో జరిగిన పరిపాలనా వ్యవహారాలపై సిబిఐ విచారణ కోరుతూ ఎంపి కనుమూరి రఘురామకృష్ణరాజు ఎపి హైకోర్టులో పబ్లిక్ లిటిగేషన్ పిల్ ఫైల్ చేసారు. ఈ నాలుగున్నరేళ్లలో సంక్షేమం పేరిట తీవ్ర అవినీతి జరిగిందని ఆరోపించారు. ఆయా సంక్షేమ పథకాల అభివృద్ధి ఇతరంశాలపై ప్రచారానికి రూ.వేల కోట్లు దుర్వినియోగం చేసారని కనుమూరి తన పిల్‌లో ఆరోపించారు. సంక్షేమ పథకాలపేరిట రాష్ట్రంప్రజాధనానికి నష్టం కలిగేలా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు తీసుకుందని పిటిషన్‌లో కనుమూరి తన పిటిషన్‌లో పేర్కొన్నారు కొన్ని సంక్షేమ పథకాలను రద్దు చేయాలని ఈ పిటిషన్‌లో ఆయన అభిప్రాయపడినట్లు సమాచారం.

నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ప్రకటించిన పథకాలు లబ్దిదారులకు ఉపకరించలేదని అభియోగించారు. ఒక్కో శాఖలో జరిగిన అవినీతిపై విపులంగా పిటిషన్‌లో రఘురామ వివరించినట్లు చెబుతున్నారు. సిఎం జగన్ పాలనపై సిబిఐ విచారణ జరపాలని కనుమూరి తన పిటిషన్‌లో కోరినట్లు సమాచారం! అధికార పార్టీకి చెందిన ఎంపి కనుమూరి రఘురామకృష్ణరాజు సొంత పార్టీ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేస్తున్నారు. పలు కేసులు కోర్టుల్లో వేసారు. తాజా పిఎల్‌సిలో ఆయన ఏకంగా ప్రభుత్వంపై సిబిఐ విచారణను కోరారు.

## నాఫెడ్ కేంద్రంలో కొబ్బరి కొనుగోలు ప్రారంభం

### ఎపి ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు

**అంబాజీపేట, నవంబరు 2, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు నాఫెడ్, ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కొబ్బరి కొనుగోలు ప్రారంభించామని, కొంతమంది రైతులు తీసుకొచ్చిన ఎండు కొబ్బరిని కేంద్రం వద్ద బుధవారం కొనుగోలు చేశామని ఎపి ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు.సుధాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకరరావు మాట్లాడుతూ నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంలో కొబ్బరిని విక్రయించే రైతుల వివరాలను ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఆర్బీకేల్లో నమోదు చేసుకున్న రైతుల నుండి మాత్రమే కొబ్బరిని కొనుగోలు చేస్తామన్నారు. తయారైన కొబ్బరి రైతుల వద్ద సిద్ధంగా ఉంటే ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో రైతు పేరున రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సిఎం యాప్ ద్వారా రైతులతో కొబ్బరి వివరాలు ఆన్‌లైన్లో నమోదు అవుతాయన్నారు. వివిధ గ్రామాల్లో 25 మంది కొబ్బరి రైతులు ఆర్బీకేల్లో నమోదు చేయించుకున్నారని వారి వద్ద నుండి త్వరలో కొబ్బరిని కొనుగోలు చేయనున్నామన్నారు.

కొబ్బరిని తయారు చేసే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొబ్బరి తేమ శాతం, దుమ్ముధూళి తదితర అంశాలను రైతులు పాటించాల్సి ఉందన్నారు. మిల్లింగ్ కోప్రాకు రూ.10, 860, బాల్ కోప్రాకు రూ.11,750 మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కొబ్బరిని కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మాచవరం-3 రైతు భరోసా కేంద్రం విహెచ్ఎ గుత్తుల కుమారి, రైతులు ముత్యాల జమ్మీల్, ఉప్పుగంటి భాస్కర రావు, అరిగెల సూరిబాబు, మేడేపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 12 మంది ఐఎఎస్‌లను విచారించండి

### సిఐడికి న్యాయవాది ప్రసాద్ ఫిర్యాదు

**విజయవాడ, నవంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 12 మంది ఐఎఎస్ అధికారులను విచారించాలంటూ ప్రసాద్ అనే న్యాయవాది సిఐడి అదికారులకు ఫిర్యాదు చేసారు. టిడిపి హయంలో సీమెన్స్ ప్రాజెక్ట అమలు, పర్యవేక్షణ కమిటీల్లోని అధికారులను విచారణ పరిధిలోకి తీసుకుని రావాలని ప్రసాద్ తన ఫిర్యాదులో కోరారు..అజయ్‌రెడ్డి కల్లం, అజయ్‌జైన్, రావత్, రవిచంద్ర, ఉదయలక్ష్మి. ప్రేమ్ చంద్రారెడ్డి సిసోడియా, కేవీ సత్యనారా యణ, శ్యామూల్ ఆనంద్‌కుమార్, కృతిక శుక్ల, అర్జున్ శ్రీకాంత్. జయలక్ష్మిలను విచారించాలని పేర్కొన్నారు. ప్రస్తుత స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, అప్పటి సిఎండి బంగారు రాజులను విచారించాలని కోరారు. వీరితో పాటు సీఎఫ్‌వో, సీఇవో, ఈడీని విచా రించాలని కోరారు. కాంట్రాక్ట్, చెక్‌పవర్‌తో సంబంధం ఉన్న వివిధ స్థాయిల్లోని అధికారులను కుడా విచారించాలని సిఐడికి ఫిర్యాదు చేసారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కీలక నిందితునిగా చంద్రబాబు ఉన్నారు. ఈ కేసులో 9మంది వరకు ప్రభుత్వ, ప్రభుత్వేతర వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. వీరిలో చంద్రబాబు మధ్యంతర బెయిల్ పైన. మిగిలిన వారు సాధారణ బెయిల్‌పైన బయట వున్నారు. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఇద్దరు విదేశాల్లో ఉన్నారు. మరో 24మంది కేసు పరిధిలో ఉన్నారంటున్నారు. ఈ క్రమంలో కేసు పరిధిలో 12 మంది ఐఎఎస్ అధికారులను విచారించాలంటూ ప్రసాద్‌అనే న్యాయవాది సిఐడి అదికారులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది.

# తిరుమల సమాచారం



## సమన్వయంతో తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతికి సమీపంలోని తిరుచానూరులో వెలసిన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లాయంత్రాంగం సమన్వయంతో నిర్వహించుకోవాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సూచించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు కూడా ఎంతో విశేషమని, ఈనెల 10వతేదీ నుండి 18వరకు జరిగే కార్తీక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో నవంబరు 14వతేదీ మంగళవారం గజవాహనం, 18వతేదీశనివారం పంచమీ తీర్థంకు విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గట్లు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, బారికేడ్లు ఏర్పాట్లు చేయాలన్నారు. పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లుపై గురువారం తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనంలో తిరుపతిజిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర రెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, అర్చకులు బాబుస్వామి, మణికంఠస్వామి తదితరులతో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. పంచమీతీర్థం జరిగే 18వతేదీ వెంకన్న నుండి పడి ఊరేగింపు అలిపిరి పాదాలమండపం నుండి మొదలవుతుందని, కోమలమ్మసత్రం, పసుపుమండపం మీదుగా అమ్మవారి ఆలయం చేరుకుంటుందన్నారు. దారి పొడవునా గజరాజులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని, ఈ మార్గాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. 18వతేదీ పుష్కరిణి స్నానంకోసంవచ్చే భక్తులు వేచివుండేందుకు తిరుచానూరు మార్గంలోని నవజీవన్ కంటి ఆస్పత్రి, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, పూడి రోడ్డులో జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. భక్తులరద్దీని దృష్టిలోఉంచుకుని అవసరమైన అన్ని ఏర్పాట్లుచేయాలన్నారు. వాహనసేవలో భక్తులను ఆకట్టుకునేలా కళాబృందాలు ఆహ్వానించాలన్నారు. 7వతేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 9న లక్షకుంకుమార్చన, అంకురార్పణ ఉంటుందని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

## పుణ్యక్షేత్ర పవిత్రతకు భంగంకలిగించిన మంత్రి ఫొటోగ్రాఫర్

### అన్యమతగుర్తుఉన్న గొలుసుతో హల్‌చల్

#### తిరుమల ఆలయానికి ఎదురుగా గొల్లమండపంపై సంచారం

**తిరుమల, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార వైఎస్సార్సీ ఫైర్‌బ్రాండ్, రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ అన్యమత గుర్తుఉన్న గొలుసు మెడలో ధరించి తిరుమల వెంకన్న ఆలయం ముందు హల్‌చల్ చేయడం పవిత్రతకు భంగం వాటిల్లిందని భక్తులు మండి పడుతున్నారు. ఏకంగా మంత్రి ఫోటోగ్రాఫర్ ఆలయ మహద్వారానికి ఎదురుగా ఉన్న గొల్లమండపం ఎక్కి మెడలోని అన్యమతగుర్తు గొలుసు కనిపించేలా వ్యవహరించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కలియుగవైకుంఠం తిరుమల కొండ హిందూవుల పవిత్రపుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. కొండపై హిందుమతానికి సంబంధించిన నినాదాలు, ప్రార్థనలు తప్ప మరే ఇతర మతాల దేవుని ప్రతిమలుగానీ, ఆచారాలుగానీ ఉండవు. అలాంటిది గురువారం ఉదయం ఏకంగా రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా ఏడుకొండల వెంకన్న దర్శనార్థం తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆమె ఆలయంలోనికి వెళ్లారు. ఆమె ఆలయం లోపల నుండి వెలుపలకు వచ్చేలోపు వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ స్టెయిన్ అన్యమత గుర్తుతో ఉన్న గొలుసు ధరించి గొల్లమండపం ఎక్కారు. ఫోటోలు చిత్రీకరిస్తున్న సమయంలో అతని మెడలోని అన్యమత గొలుసును భక్తులుగుర్తించారు.

మంత్రి హోదాలో ఆమె తిరుమలకు వచ్చిన ప్రతిసారి ఫోటోగ్రాఫర్ వెనుక వుంటాడని, హిందువుల, శ్రీవారి ఆలయ పవిత్రతకు భంగం వాటిల్లేలా వ్యవహరిస్తుండంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగానే తిరుమలకు వచ్చే ప్రతి భక్తులను అలిపిరి తనిఖీ కేంద్రంలో క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత అనుమతినిస్తారు. అలాంటిది ఏకంగా మెడలోని అన్యమత గుర్తు ఉన్న గొలుసును గుర్తించలేకపోవడం భద్రత సిబ్బంది నిర్లక్ష్యంగా ఆరోపణలు. తరచూ అన్యమత ప్రతిమలతో, స్టిక్కర్‌లతో ఉన్న వాహనాలు తిరుమలకు చేరుతుండటం విశేషం. మరీ ప్రతిపక్షాలపై విరుచుకుపడే ఫైర్‌బ్రాండ్, మంత్రి ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తారనేది భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీనివాసుడి ఆశీస్సులు ప్రజలపై కలగాలి

### రాష్ట్రమంత్రి వేణుగోపాలకృష్ణ



**తిరుమల, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల, వెనుకబడిన తరగతుల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ తెలిపారు.

గురువారం ఉదయం తిరుమలేశుని దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన మంత్రి ఆనందనిలయం లోని మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మంత్రివెంట తిరుపతి జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి కృష్ణయ్య ఉన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమంతోనే ప్రజలు సంతోషం: మంత్రి రోజా

**తిరుమల, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగేన్నరేళ్లలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతుండటంతోనే ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా తెలిపారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనిషి అని, ప్రజల కోసం మంచిచేయాలని తపన పడుతుంటారని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రాద్ధాంతాలు చేసినా, ప్రజలు మళ్లీ జగన్‌ను సిఎం కావాలని కోరు కుంటున్నారని తెలిపారు. గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి రోజా విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్నాం

### -ఎపి ఎథిక్స్‌కమిటీ ఛైర్మన్ హానుమంతరావు

**తిరుమల, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవాన్ని గురువారం ఉదయం ఎపి ఎథిక్స్ కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయంలోనికిచేరుకుని వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.

-జాన్ కెనడీ

# ఇది మనిషి ద్రోహమే!

తమలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లాంట అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్ల విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. వాతావరణంలో ఊహించని మార్పులు వస్తున్నాయి. ఈ అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి , విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడటం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు కూడా పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుకతవ్వకాలు మొదలుపెడితే కొండలు తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా 145కోట్లకు చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీసంపద వేగంగా హరించుకుపోతున్నదని స్పష్టం చేసింది. భారత్‌లో రోజూకు 330 ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గుగనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్‌వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. అందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. పెరుగుతున్న వాహనాల సంఖ్యకురెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీ కలిపి గాలి కాలుష్యాన్ని కూడా పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణశాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి కూడా తీవ్రంగా స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం కారణంగా సకాలంలో వర్షాలు కురియకపోవడం, కురిస్తే ఒకేసారి ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవలకాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫానులతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలుకూడా చోటు చేసుకుంటున్నాయి.యేటా దాదాపు 380కిపైగాప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టం గూర్చి చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యలవల్ల ఇటీవల కాలంలో ప్రాణ,ఆస్తి నష్టాలను కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. ఆధునికంగా ఎంతో పురోగాభివృద్ధిలో పయనించినా, మరెంతో సాంకేతిక విజ్ఞానం సంపాదించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితి నుండి మానవుడు బయటపడలేకపోతున్నాడు. ఆర్థికంగానో, సాంకేతికపరంగానో ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతిముందు తలవంచక తప్పదు. వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ వానన్ ప్రావిన్స్‌లో ఒకేరోజు 2021 జులైలో ఏకంగా 457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చింది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేక దేశాలు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగాఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబయి నగరానికి అయితే ప్రతి వర్షాకాలంలో వరద ముంపు తప్పడం లేదు. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. తుఫానుల బారినుండి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాలసీమగా మార్చేసింది. ఇప్పటికీ ఈ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. 1993లో మహారాష్ట్రలోని లాతూర్ భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది.ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు వస్తాయో,భూకంపాలు ఎప్పుడుముంచుకొస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణ శుద్ధిగా కృషి చేయాల్సి ఉంది. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా భవిష్యత్‌లో ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లించక తప్పదు.

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజి

## ప్రజావాక్కు



### ఎన్నికల కాలం

వసంతకాలం వస్తే కాకేదో, కోకిలేదో తెలుస్తుంది. అలాగే ఎన్నికలు సమీపిస్తుండగా ఎవరుఎవరో స్పష్టమవుతుంది. కొందరు ఆదర్శాలు వల్లిస్తూ ఆచరణలో మాత్రం వాటికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. మరికొందరు ఆదర్శాలు ఉన్నట్లు నటిస్తూ సమయానుకూలంగా ప్లేటు ఫిరాయిస్తున్నారు. అధికారాన్ని మించిన మత్తు లేదు. దానికి అలవాటు పడిన వారికి అవి లేకపోతే బతకలేరు. అందుకే పార్టీలు మార్పిడే తార్కాణం. ఈ అధికార వ్యామోహానికి హేమాహేమీలే పడిపోతున్నారు. అయితే కొన్నాళ్లుగా అలవాటు పడిన ప్రజలకు మాత్రం ఎవరు ఏ పార్టీలో చేరినా ఆశ్చర్యపడడం లేదు. నాయకులు పార్టీలు మారేది తమ పదవులను తమ ఆస్తులను కాపాడుకోవడానికేనని ప్రజలు ఏనాడో గ్రహించారు. పవిత్రులెవరో, అపవిత్రులెవరో తెలివైన ప్రజలకు బాగా తెలుసు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పేదలకు ఐబి చదువు

ఒక వ్యక్తి బాగుపడితే ఆ కుటుంబం బాగుపడుతుంది. అటువంటి కొన్నికుటుంబాలుబాగుపడితే గ్రామం అభివృద్ధి చెందుతుంది. అలాంటి కొన్నిగ్రామాలు అభివృద్ధి పథంలో నడిస్తే రాష్ట్రం అభివృద్ధిపరుగులు తీస్తుంది. ప్రతి పేద విద్యార్థి ఉన్నతంగా చదవాలనే ఆశయంతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లుగా విద్యకు ఎనలేనిప్రాధాన్యత కల్పించింది. 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు అన్నిప్రభుత్వ పాఠశాలల్లోఇంగ్లీష్ మీడియం తీసుకువచ్చింది. నాడు, నేడు పనులతో సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దింది. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది. ఒకటవ తరగతి నుంచి ప్రారంభించి యేటా ఒక తరగతి చొప్పున పెంచుతూ ప్లస్ 2వరకు ఐబి బోధన అందించేందుకు చర్యలు తీసుకుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### మహిళా రైతులను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యం కల్పించాలి. రుణాలు, వ్యవసాయ పరికరాలు, రైతు సంఘాలలో ప్రధానమైన బాధ్యత కూడా అమలుచేయాలి. నిధుల కేటాయింపులో నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రత్యేకమైన మహిళ రైతు సదస్సు నిర్వహించాలి.

- కె.భార్గవి, గుంటూరుజిల్లా

### రైలు ప్రమాదాల నివారణ

మనదేశంలో వరుసగా రైలు ప్రమాదాలు ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందుకు అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలు, డ్రైవర్లకు సుదీర్ఘ పనిగంటలు కేటాయించడం. అలాగే డ్రైవర్ల ఆరోగ్య సమస్యల వల్ల కూడా ఇటువంటి ప్రమాదకర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.ప్రస్తుతం మనరైల్వేశాఖలో లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఇందులో భద్రతా విభాగానికి చెందినవే ఎక్కువగా ఉండడం గమనార్హం. రైలు ప్రమాదాల నివారణకు జర్మనీ, జపాన్, చైనా వంటి దేశాలు ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మన భారతీయ రైల్వేశాఖలో కూడా అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చు. నిత్యం కొన్ని వేలమందికి పైగా ప్రజలు రైళ్లలో ప్రయాణం చేస్తున్నారు. కావునా ప్రయాణీకులందరికీ భద్రత సౌకర్యాలను కల్పించే బాధ్యతను రైల్వేశాఖ అధికారులు విస్మరించకూడదు. వీలైనంత త్వరగా రైల్వేశాఖలో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి.

-కూరపాటి ఉమా, కొండాపూర్, జనగామ జిల్లా

### అవకాశం ఇవ్వాలి

నీతి నిజాయితీ సేవాగుణం గల పేదవారికే తెలంగాణ శాసన సభ ఎన్నికలలో పోటీచేసేందుకు అవకాశం కల్పించాలి. వీలయితే ఇలాంటి గుణాలున్న వారినే ముఖ్యమంత్రిని చేయాలి. ఇలాంటి వారు అధికార పదవుల్లో ఉంటే ప్రజలకు మంచి జరుగుతుంది. అన్ని వర్గాల వారు ప్రయోజనం పొందుతారు. అందరికి అవకాశాలు కల్పించే కాంగ్రెస్ పార్టీ గతంలో కూలిపని చేసుకుని బతికిన నిరుపేదను సిఎం సీట్లో కూర్చోబెట్టింది. అన్నిపార్టీల వారు దీన్నిఆదర్శంగా తీసుకోవాలి. కులం, మతం, ధనం వంటి వాటికి కాకుండా నీతి, నిజాయితీ సేవాగుణం గల వారికి ప్రాధాన్యతనివ్వాలి.

-ఎన్.రామకృష్ణ,నల్గొండజిల్లా

### దాడులు సరికాదు

ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. మెదక్ సిట్టింగ్ ఎంపి త్వరలో దుబ్బాక శాసనసభ నియోజకవర్గం నుండి ఒక పార్టీ తరపున పోటీ చేయనున్న కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడి ప్రజాస్వామిక వాదులు తప్పనిసరిగా ఖండించవలసిన అవసరం ఉంది. ప్రజల చేత, ప్రజల కొరకు సేవ చేయడానికి పార్లమెంటుకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిపై దాడి చేసిన దుండగులను పార్లమెంటు చట్టం ప్రకారం శిక్షించాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయంలో దాడులు చేయడం దారుణమైన చర్య.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిసి ముఖ్యమంత్రి..రాజ్యాధికార మంత్రం!

*భారతీయ జనతా పార్టీ కేంద్ర కేబినెట్‌లో 27 మంది ఓబిసిలకు మంత్రులుగా అవకాశం కల్పించినట్లుగానే జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కి రాజ్యాంగ హోదా కల్పించినట్లుగానే బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా కులగణన, ఓబిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్లకోసం మహిళాబిల్లు తీసుకురాగలిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కూడా తీసుకురాగలిగితే దేశంలో అత్యధిక జనాభా గల వెనుకబడిన తరగతుల తమ చిరకాల స్వప్నమైన రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తాయి. బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం పార్టీలు ఆ విధమైన ఆలోచనలు చేయాలి.*



డాక్టర్ తిరునాహరి శేషు

తెలుగు రాష్ట్రాలలో 50 శాతంపైగా జనాభా గల బలహీనవర్గాల చిరకాల వాంఛ అయిన రాజ్యాధికారం దిశగా తెలంగాణ రాష్ట్ర శాసనసభకు మూడోసారి జరగబోతున్న ఎన్నికలలో బిజెపి ప్రకటించిన బిసి ముఖ్యమంత్రి ప్రకటనతో తొలి అడుగు పడిందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో బిజెపికి అవకాశం ఇస్తే బిసివర్గాల నుండి బిసిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తామని సూర్యాపేటలో జరిగిన బహిరంగ సభలోకేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక కీలక పరిణామంగానే చెప్పాలి. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులలో తప్ప సహజంగా జాతీయ పార్టీలు ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ముందుగా ముఖ్యమంత్రిని ప్రకటించే సంప్రదాయం లేదు. కానీ బిజెపి రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలలో భాగంగా తన అమ్ములపొదిలో ఉన్న బ్రహ్మాస్త్రమైన బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామనే ప్రకటన చేసిందనే చెప్పాలి. ఆరు దశాబ్దాల తెలుగు రాష్ట్రాల ఎన్నికల చరిత్రలో ఇలాంటి ఒక ప్రతిపాదన ఏ పార్టీ నుండి రాకపోవడంతో బిసి ముఖ్యమంత్రి ప్రకటన బిజెపికి రాజకీయంగా ఎన్నికలలో కలిసి వస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.బిసిలు సగం, బిసిలకు సగం, అవకాశాలలో సగం, ఆర్థికంలో సగం మేమెంతో మాకు అంత వాటా రాజ్యాధికారమే బిసిల అంతిమ లక్ష్యం అని బిసిలు అనేక దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు. 58 సంవత్సరాలు కొనసాగిన సమైక్యాంధ్రప్రదేశ్‌లో కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన దశాబ్దకాలంలో కానీ బిసిలకు ముఖ్యమంత్రిగా అవకాశం దక్కకపోగా అధికారంలో కూడా సరైన ప్రాతినిధ్యం దక్కలేదనే అసంతృప్తి బిసి వర్గాలలో గూడుకట్టుకొని ఉంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో 1982లో కొన్ని నెలలు మాత్రమే సి జగన్నాథ రావుకి ఉప ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయాలని ఇందిరాగాంధీ భావించినా ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. తెలంగాణ రాష్ట్రంలో 50 శాతానికిపైగా బలహీనవర్గాల జనాభా ఉన్నా రాజ్యాధికారంలో బిసిలకు సరైన ప్రాతినిధ్యం వాటా దక్కటం లేదనేది వాస్తవం. ఈ నేపథ్యంలోనే బిజెపి బిసికి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తామనే హామీ బిసి వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలైన భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలలో ఒక్క బిజెపికి మాత్రమే భవిష్యత్తులోనైనా బిసిని ముఖ్యమంత్రిగా చేయగల అవకాశం ఉందని బిసి సామాజిక వర్గాలు విశ్వసిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీ అయిన బిఆర్‌ఎస్ ఎన్నడూ బిసిని ముఖ్యమంత్రి చేయలేదు. కాంగ్రెస్ గత చరిత్రను పరిశీలిస్తే కూడా బిసికి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తుందనే నమ్మకం కుదరటం లేదు.కాబట్టి బిసిల చిరకాల స్వప్నమైన రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యం అనే



అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను, తెలంగాణ రాష్ట్రంలోనూ రెండు సామాజిక వర్గాలే రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయిస్తుంటే జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బలహీన వర్గాలు మాత్రం పల్లకీలు మోసే బోయలుగా మాత్రమే మిగిలిపోయారనే విషయాన్ని గమనించాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డి, కమ్మ, సామాజిక వర్గాలు తెలంగాణలో కొన్ని సామాజిక వర్గాలు రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయిస్తుంటే బిసిలు మాత్రం రాజ్యాధికారం కోసం ఎదురుచూపులు చూస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి 16మంది ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తే ఒక్క రెడ్డి సామాజిక వర్గం నుండి తొమ్మిది మంది కమ్మ సామాజిక వర్గం నుండి ముగ్గురు ముఖ్యమంత్రులుగా వ్యవహరిస్తే అటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకసారి ఇటు తెలంగాణలో రెండు పర్యాయాలు వెలమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రిగా అవకాశం దక్కింది. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ తెలంగాణ రాష్ట్రంలో కానీ ఒక్కసారి కూడా బిసిలకు ముఖ్యమంత్రిగా అవకాశం దక్కలేదు. గడిచిన తెలంగాణ శాసనసభలో బిసిల ప్రాతినిధ్యం కేవలం 23 మంది శాసనసభ్యులు మాత్రమే ప్రస్తుతం తెలంగాణ శాసనసభకు జరగబోతున్న ఎన్నికలలో కూడా బిఆర్‌ఎస్ 22 మంది బిసి అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ కేవలం 20 మంది బిసి అభ్యర్థులకు మాత్రమే పోటీ చేయడానికి అవకాశం కల్పించాయి. ఆంధ్రప్రదేశ్‌లో కానీ తెలంగాణ రాష్ట్రంలో కానీ బిసిలను ఓట్లు వేసే యంత్రాలుగాను జెండాలు మోసే కూలీలుగా పార్టీలు భావించడం వలన బిసిలు రాజ్యాధికారానికి దూరంగా నెట్టివేయబడ్డారు. ఒక పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బిసిని ముఖ్యమంత్రిని చేస్తామనే హామీ ఇవ్వడం ఇదే మొదటిసారి. దశాబ్దాలుగా రాజ్యాధికారం కోసం ఎదురుచూస్తున్న బలహీనవర్గానికి బిసి ముఖ్యమంత్రి ఆ వర్గాల ఆత్మగౌరవానికి సంబంధించిందిగానే భావించాలి. బిసిముఖ్యమంత్రి హామీఇచ్చిన బిజెపి అధికారంలోకి వస్తుందా?రాదా? గెలుస్తుందా? గెలవదా? అనేది ముఖ్యం కాదు. ఒక పార్టీ ఎన్నికలలో తన వైఖరిని స్పష్టం చేసింది. మిగతా పార్టీలు కూడా తమ వైఖరి స్పష్టం చేయకుండా విమర్శలు చేయడమంటే వారి అగ్రకులాల ఆధిపత్య భావజాలం బలహీనవర్గాలకి అధికారం దక్కకూడదని భావిస్తున్నట్లుగానే కనపడుతుంది. భారతీయ జనతా పార్టీ బిసిని ముఖ్యమంత్రిగా చేస్తామనే హామీ మిగతా రెండు రాజకీయ పార్టీలపైన ప్రభావం చూపెడుతుంది అనటంలో సందేహం లేదు. భారతీయ జనతా పార్టీ ప్రకటనతో ఎన్నికలలో బిసి ముఖ్యమంత్రి బిసిలకు దక్కాల్సిన వాటా బిసిల అభివృద్ధి సంక్షేమం అనేటువంటి అంశాలు తెరపైకి వస్తాయి. ఒక అజెండాగా మారుతాయి. భారతీయ జనతా పార్టీ కేంద్ర కేబినెట్‌లో 27 మంది ఓబిసిలకు మంత్రులుగా అవకాశం కల్పించినట్లుగానే జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కి రాజ్యాంగ హోదా కల్పించినట్లుగానే బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా కులగణన, ఓబిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు మహిళలకు చట్టసభలలో రిజర్వేషన్లకోసం మహిళాబిల్లు తీసుకురాగలిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కూడా తీసుకురాగలిగితే దేశంలో అత్యధిక జనాభా గల వెనుకబడిన తరగతుల తమ చిరకాల స్వప్నమైన రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తాయి.బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం పార్టీలు ఆ విధమైన ఆలోచనలు చేయాలి.●

# మహిళలపై గృహహింస ఆగేదెన్నడో?



ఐ.ప్రసాదరావు

దేశవ్యాప్తంగా నవంబర్ 3వ తేదీన జాతీయ గృహిణిల దినోత్సవం జరుపుతూ వివిధ కార్యక్రమాలు చేపడుతూ అభినందనలు తెలుపుతూ ఉంటాం. కానీ నేటికీ దేశంలో 81.2 శాతం మహిళలు వెట్టిచాకిరి వలలో జీవితాలు గడుపుతూ ఉండుట గమనార్హం. ఇంటికి దీపం ఇల్లాలే అనే పేరుతో మన పితృస్వామిక కుటుంబ వ్యవస్థలో మహిళలను ఇంటికే పరిమితం చేస్తూ, వంటింటికే తన జీవితం అంతా అంకితం చేసేలా మన కుటుంబ వ్యవస్థ నిర్మించుటచే, ఎన్ని సామర్థ్యాలు ఉన్నా మహిళల ఎదుగుదలకు అడ్డుకట్ట వేసేందుకు మన దేశంలో ఉన్న పితృస్వామిక కుటుంబ వ్యవస్థ నిర్మించబడింది. అనేక సామాజిక పోరాటాల ద్వారా ముఖ్యంగా సావిత్రి బాయ్ పూలే, జ్యోతిరావు పూలే, రఘుపతి వెంకటరత్నం నాయుడు, గురజాడ, వీరేశలింగం, అంబేద్కర్ వంటి ఎందరో సంఘసంస్కర్తలు కృషి ఫలితంగా దేశంలో మహిళలకు చదువు, ఉద్యోగం, హక్కులు,చట్టాలు వచ్చాయి. అంతేకాకుండా వరకట్న నిషేధ చట్టం, నిర్భయ చట్టం, దిశాయాప్, 2005లో వచ్చిన గృహహింస నిరోధక చట్టం వచ్చినా మహిళలకు రక్షణ భద్రత లేకుండా ఎక్కడ చూసినా మహిళల పట్ల వివక్షత లైంగిక వేధింపులు, దాడులు జరుగుతూనే ఉన్నాయి. దేశంలో చాలా కుటుంబాల్లో వెలుగుచూడని మహిళలపై జరుగుతున్న దాడులు, హింసలు కోకొల్లలు.ముఖ్యంగా వరకట్న వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటున్న మహిళలు ఎందరో. ఆ తల్లిదండ్రుల కడుపు కోత తీరేదెన్నడు? అనాథలుగా మిగులుతున్న వారి పిల్లలకు రక్షణ ఎవరు? అనే ప్రశ్న వెంటాడుతూనే ఉంది. ఇక పిల్లలను కని, పెంచి పెద్ద చేసిన మాతృమూర్తిగా, తల్లిదండ్రులు పెద్దవారు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన తాను ఇష్టపడిన వ్యక్తిని వివాహం చేసుకొని 24/7 ప్రతీక్షణం తన జీవితాన్నితన కుటుంబం కొరకే తాను వెలుగుతూ, కరుగుతూ తన జీవితాన్ని



అర్పించే గృహిణిల త్యాగం కొలవగలమా? వెలకట్టలేని ఆ జీవితాలను మానవతా వాదులుగా మనమే మనలో సగభాగంగా అన్ని విధాలుగా తీర్చిదిద్దాలి. గృహిణిలు అంటే వంటింటికే పరిమితం అనే భావన నుంచి బయటపడాలి. వారి శ్రమలో భాగస్వాములు కావాలి. కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉండాలి. సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలి. మత, కుల, లింగ, ఆధారంగా అణచివేయరాదు. ముఖ్యంగా మహిళల చదువులకు పెద్ద పీట వేయాలి. మహిళల ఆరోగ్యానికి కుటుంబ సభ్యులు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ఎందుకంటే మహిళల్లో ముఖ్యంగా గృహిణిల్లో చాలా మంది పోషకాహారం లోపం ఎక్కువగా ఉంటుంది అని ఆరోగ్య సర్వే పేర్కొంటుంది. కరోనా కాలంలోఎక్కువగా వీరికే నష్టం వాటిల్లింది. ఇంటిలో తల్లిదండ్రులు, అత్తమామలు, భర్త, పిల్లల పోషణలోనే గృహిణిల జీవితం గడిచిపోతుంది. దీంతో వీరి ఆరోగ్యం క్షీణిస్తుంది. చదువుకుని, ఉద్యోగం చేస్తున్నగృహిణిల జీవితాల్లోకూడా అణచివేత, హింసా జరుగుతూనే ఉంది. మహిళలు గృహిణిలకు ఆర్థికస్థోమత, స్వాతంత్ర్యం కంటే సామాజిక న్యాయంచేయాలి. మగవారితో సమానంగా మహిళలకు స్థానం కల్పించాలి.ప్రస్తుతం వచ్చిన చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం తక్షణమే అమలు చేయాలి. అంతేకానీ 2029 నుంచి అమలు చేస్తాం అనే భావన వెనుక ఉన్న అణచివేసే గుణాన్ని ప్రశ్నించాలి. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే భావన మరువరాదు.ఈ రోజు అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. ఇటీవల కాలంలో దేశభద్రతకు సంబంధించి ఆర్మీ, శాస్త్రసాంకేతిక రంగాల్లో, క్రీడల్లో మహిళలు రాణిస్తూఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. అదే విధంగా ప్రతీ ఇంటిలో మహిళగా, గృహిణిగా అనేక సేవలు అందిస్తున్న మహిళల శ్రమను ఇకనైనా గుర్తించాలి. గౌరవించాలి.మహిళలు,బాలికలు, గృహిణిలపై జరుగుతున్న దాడులు, అణచివేతలు,హింసలపై మనం అందరం గళంఎత్తాలి. మహిళా సాధికారత దిశగా ప్రయాణం చేయాలి. చట్టాలు చేయడమేకాదు వాటిని సక్రమంగా అమలుచేయాలి.ముఖ్యంగా మహిళా చట్టాలపై గృహిణిలకు, బాలికలకు అవగాహన కల్పించాలి. మహిళలు, బాలికలు భద్రత రక్షణ కోసం వారి అభివృద్ధి కొరకు పురుషులు ప్రభుత్వాలు,మీడియా,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సహకరించుటయే ఈ దినోత్సవ ప్రాధాన్యతను అని అందరూ గ్రహించాలి. ●

# అన్ని దేశాల లక్ష్యం ఉగ్రవాద నిర్మూలనే!

డాక్టర్ ఆసయ్య ఐఐఎస్

భారతదేశ విదేశాంగ విధానం, విధివిధానాలను ఏ దేశం ప్రశ్నించలేదు. కానీ ఇటీవల భారత్ అన్ని అంతర్జాతీయ సమావేశాలలో మన ప్రధాని నరేంద్రమోడీ మానవాళిని అంతర్జాతీయ ఉగ్రవాదం నుండి బయటపడేయాలి అని పిలుపు నీయడమే కాక ఉగ్రవాదాన్ని పారద్రోలడానికి దేశాలన్నీ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిస్తున్నారు. కానీ ఉగ్రవాదం తొలగకపోగా పాకిస్థానీయులు ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నారు. కాశ్మీరులో ఉగ్రవాదుల దాడులు తగ్గాయని ప్రకటించిన ప్రభుత్వమే తరచు కాశ్మీరు సెక్టారులో ఉగ్రవాదుల దాడులకు మిలిటరీ అధికారులు, సామాన్య పౌరులు బలవుతున్నారని ప్రకటిస్తుంది. ఉగ్రవాదం భారత్‌కు పక్కలో బల్లెంలా తయారైంది. ఒకపక్క ఆజాద్ కాశ్మీర్ లేదా ఆక్రమిత కాశ్మీరులు ఉగ్రవాద గ్రూపులకు స్థావరం కల్పిస్తున్న పాకిస్థాన్, మరోపక్క అఫ్ఘానిస్థాన్‌లో ఉగ్రవాద సంస్థ అయిన తాలిబన్‌ల పరిపాలనతో భారత్‌కు నిరంతరం ముప్పు పొంచి ఉంది.అదే రీతిలో మధ్య ఆసియాలో ఉగ్రవాదులకు స్వర్గధామంగా కొన్ని గ్రూపులు ఐఎస్‌ఐఎస్, తాలిబన్, జయిషే మహ్మద్, తారిక్ ఇతారిక్‌లు వారి మద్దతును పొందుతున్న ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థ 1985-90వరకు కొనసాగిన ఉగ్రవాదం అనంతరం అణిగిపోయింది. కానీ ఇటీవలే కెనడాలో నివసిస్తున్న సిక్కు మతస్థులు తిరిగి ఖలిస్థాన్ నేషన్ స్వతంత్ర దేశం కావాలనే డిమాండ్‌తో కెనడా దేశం భారతదేశంవైపు వేలెత్తి చూపిస్తుంది. జి20 దేశాల సమావేశానికి కెనడా ప్రధాని, ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జార్ భారతదేశ మద్దతుతో హత్యగావింబడ్డాడని ఆరోపణ చేయడం హాస్యాస్పదంగా ఉంది. ఆ స్టేట్‌మెంట్ భారత్ అన్నివిధాలుగా ఖండించింది. ఈ ఖలిస్థాన్ ఉగ్రవాదులు 1980, 1990 దశకంలో కెనడా ప్రధాని సీనియర్ ట్రూడో మద్దతు నిచ్చారు. తిరిగి 2023లో జూనియర్ ఆస్టిన్ ట్రూడో ఖలిస్థానీయుల తరపున వారికి మద్దతుగా మాట్లాడటం మానిపోయిన పుండును గాయపరిచినట్లే అవుతుంది. ఖలిస్థాన్ ఉగ్రవాది 2022లో రెడ్‌ఫోర్టు మీద వారి జెండా ఎగుర వేయడం, అనంతరం భారత్ మూడు వ్యవసాయ చట్టాల రద్దుకు జరిగిన ఉద్యమంలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు పరోక్షంగా మద్దతు నివ్వడం అలా చెదురు మదురు సంఘటనలకు ఖలిస్థాన్ సంస్థ మద్దతు ఉందని ఇంటెలిజెంట్ సంస్థలు ఆరోపణలు చేయడంతో ఇరుగుపొరుగు దేశాలు భారత విదేశాంగ విధానాన్ని తప్పుపడుతున్నాయా? అన్న సందేహం కలుగక మానదు. అదే విధంగా ప్రధాని మోడీ కొన్ని ఉగ్రవాద లేదా నియంతృత్వ దేశాలను సందర్శించడం కూడా భారత్‌పై ఉగ్రవాద నీలినీడలు కమ్మాయని చెప్పవచ్చును. ప్రధాని మోడీ తటస్థ విధానం పేరుతో ఇజ్రాయెల్ నియంతృత్వ ప్రధానిని మన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పిలవగా హాజరుకావడంతో ఇజ్రాయెల్ దేశాన్ని ఐక్యరాజ్యసమితి 1990లో ఉగ్రవాద దేశంగా ప్రకటించిన దేశంతో స్నేహం కుదుర్చుకోవడాన్ని మధ్య ఆసియా ముస్లిం, అరబ్బు దేశాలు కూడా తప్పుపట్టాయి.అలాంటి టెర్రరిస్టు స్టేట్‌ను భారత్ గుర్తించి, సత్సంబంధాలు కొనసాగించడం ఎంత వరకు సబబు? అటు ఉగ్రవాద దేశంతో స్నేహం ఇటు దానికి వ్యతిరేకంగా పోరాడే దేశాలతో మైత్రి కొనసాగించడం వలన ఇలాంటి ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా సిరియా, ఈజిప్టు, లెబనాన్, ఇరాన్‌లు వ్యతిరేకంగా ఒకరి మీద ఒకరు కత్తికట్టి ఉన్నాయి. అది నిన్నమొన్న జరిగిన పాలస్తీనా మద్దతు ఉగ్రవాద సంస్థ 'హమాస్' ఇజ్రాయెల్‌పై దాడి చేసి 300 మందిని ఊచకోత కోయడం ప్రపంచదేశాలన్నింటిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ దాడులు సంఘర్షణలు నేటివికావు. గత నాలుగు దశాబ్దాలుగా ఇజ్రాయెల్ వర్సెస్ అరబ్బు దేశాల మధ్య సంఘర్షణల ఫలితమే. ఇజ్రాయెల్ రెండువేలలో పాలస్తీనా అరబ్బుల దేశాన్ని ఆక్రమించుకొని కలిపేసుకుంది. ఆనాటి నుండి ఉగ్రవాదులు భారత్‌కు వ్యతిరేకంగా బాహాటంగా విమర్శించడం జరుగుతుంది. మరోపక్క శ్రీలంక ఎల్.టి.టి.ఇ ఉగ్రవాదంతో పోరాటం జరపడం వలన ఆ ఎల్‌టిటిఇ భారత్‌ను వ్యతిరేకంగా చూడడం జరిగింది. భారత్,శ్రీలంకకు మద్దతు నిచ్చి ఎల్‌టిటిఇ ఉగ్రవాదులను మట్టుపెట్టించింది. అప్పటి నుండి శ్రీలంక భారత్ పట్ల వ్యతిరేకతతో చైనాతో జతకట్టింది. 2021-22లో శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం రాగా అంతకుముందు కోవిడ్-19తో ఒట్టిపోయిన దేశం శ్రీలంకకు ఆర్థికంగా భారత్ ఆదుకొంది. అయినా శ్రీలంకలో చైనాకు యుద్ధ స్థావరాలను ఏర్పర్చుకునేందుకు స్థలాన్ని కేటాయించింది. ఎందుకంటే అంతర్జాతీయంగా చైనా ఆదుకొంటున్నది. చివరకు భారత్ శ్రీలంకకు ఆహార కొనుగోలుకు ఇరవై మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందచేసింది. అదే రీతిలో మారిషస్‌ను కూడా భారత్ ఆదుకుంటున్నది. కాని 2023 జూన్‌లో జరిగిన ఎన్నికలలో చైనా మద్దతు దారుడు అధ్యక్షుడుగా గెలిచాడు. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ ఉగ్రవాద వ్యవస్థ ప్రభుత్వం కొనసాగుతుంది. దీనివలన భారత్ సరిహద్దు ఎన్‌డబ్ల్యుఎఫ్‌ఎ సురక్షితంగా లేదు. మరోవైపు పాకిస్థాన్ ఇండియాపట్ల 1948 నుంచి శతృత్వం కలిగి భారత్‌ను ఒక భూతంగా చూపించి పశ్చిమ దేశాల నుండి సహాయం పొందుతుంది. అంతేకాదు హిందూముస్లిం భేధాలు సృష్టించి అన్ని విధాలుగా లబ్ధిపొందుతుంది. మరోవైపు చైనా ఇండియాకు 3,600 కి.మీ సరిహద్దు ఉంది. దాన్ని ఆక్రమించేందుకు చైనా 1962లో ఇండియాపై దండెత్తింది. శ్రీలంక, ఐక్యరాజ్యసమితిలో దౌత్యంతో ఇండో- చైనా బార్డర్‌గా మాక్‌మోహన్ లైను గీసింది. కాని రెండు దేశా ఆ సరిహద్దును స్థిరీకరణచేయలేకపోవడంతో తరచు ఇండియా చైనాల మధ్య 2009 తరువాత సరిహద్దు సమస్య తలెత్తింది. 2021-22లో ఘర్షణకు దారితీసి రెండు వైపుల ప్రాణనష్టం జరిగింది. చైనా అక్రమదాడులు వలన ప్రాణ, ధన నష్టం జరిగింది. ఇండియాపై పాక్ ఉగ్రవాదులు తరుచు కాశ్మీరులోని ఆక్రమిత కాశ్మీరులో చైనా, పాక్, అఫ్ఘాన్ ఉగ్రవాద దాడులకు నిలయమైంది. ఐక్యరాజ్యసమితి కూడా పాకిస్థాన్‌ను ఉగ్రవాద డెన్‌గా గుర్తించింది. పాక్‌లో అన్ని వ్యవస్థల దాడులకు మూలమైన ఉగ్రవాదులున్నారు. వారికి చైనా ఆర్థికంగా సహాయపడుతుంది.ఉగ్రవాదం నిరుద్యోగులకు ఒక వృత్తి. బతుకు తెరువు. ఉగ్రవాదం నిరుద్యోగ సమస్యకు ప్రత్యామ్నాయంగా మారింది. నిరుద్యోగులలో తెలివైన నాయకుడు ఒకర్ని ఎన్నుకొని ఆయన కింద నడుపుతుంటారు. ఉగ్రవాదులు ప్రభుత్వాలను నిలబెడతాయి, పడగొడలాయి.ఉగ్రవాదులకు ప్రభుత్వాలు ప్రాజెక్టులు కట్టబెట్టడం, నిర్మాణపు పనులు కాంట్రాక్టు ఇవ్వడం ద్వారా ఉగ్రవాదులను నిలబెట్టుకొంటాయి. ఉగ్రవాదం ప్రభుత్వనేతలను మార్చుతుంది. వారికి అంటే ఉగ్రవాదులకు అనుకూలమైన ప్రభుత్వాలను కొనసాగించడం వాటితో బేరసారాలు కుదుర్చుకొని ఉగ్రవాదులు పబ్బం గడుపుకుంటాయి. రౌడీలు మార్పు చెంది ఉగ్రవాదులుగా మారుతారు. ఆయా దేశాలపై పెత్తనం చెలాయిస్తారు. నాయకులను కిడ్నాప్ చేయడం, చంపేయడం, బాంబులు పెట్టడం వంటివి చేస్తాయి. వీరి ఉద్దేశ్యం సంపాదనే ముఖ్యం.గ్యాంగ్‌ను మెయింటేన్ చేస్తాయి.కనుక భారతదేశం వీరిని దృష్టిలో ఉంచుకొని నిరోధించుటకు ప్రత్యేక ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది.వివిధ దేశాలతోను సమన్వయం చేస్తుంటారు. కనుక తృతీయ ప్రపంచ దేశాలు వీరిపట్ల జాగరుకతో వ్యవహరించి దౌత్యసంబంధాలను పటిష్టం చేసుకొని విదేశాంగ విధానం నడుపుతుంటాయి. అన్ని దేశాలు,వ్యవస్థలు, ఐక్యరాజ్యసమితి, జి-5, జి-20 లాంటి దేశాలు ఎన్నోవిధాలుగా ఉగ్రవాదాన్ని నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నాయి. ●

# ఇడి విచారణకు కేజ్రీవాల్ గైర్హాజరు

## సమన్లు చట్టవిరుద్ధమంటూ లేఖ
## మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారానికి పయనం




**న్యూఢిల్లీ, నవంబరు 2:** మద్యం కుంభకోణం కేసులో తనకు జారీచేసిన సమన్లు వాపస్ తీసుకోవాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఇడికి లేఖ రాశారు. అవి పూర్తిగా రాజకీయ కక్షతో జారీ చేసినవని అభివర్ణించారు. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం గురువారం నవంబరు 2న ఆయన ఇడి కార్యాలయంలో హాజరుకావాల్సి ఉంది. ఈ క్రమంలో ఆయనకు సమన్లు జారీచేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇడి కార్యాలయం సమీపంలో ఆప్ కార్యకర్తలు గుమిగూడకుండా భారీగా భద్రత ఏర్పాట్లు చేశారు. తుగ్లక్ రోడ్డులోని ఇడి కార్యాలయం వద్ద పోలీసు యంత్రాంగం పలు వరుసల్లో బారికేడ్లను ఏర్పాటు చేసింది. భారీ సంఖ్యలో పోలీసులు, పారా మిలిటరీ బలగాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. అలాగే డిడియు మార్గ్‌లోని బిజెపి కార్యాలయం వద్ద, ఐటిఒ ప్రాంతంలోని ఆప్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. దాంతో ఇండియా గేట్, వికాస్ మార్గ్, ఐటిఒ ప్రాంతంలో కొద్దిమేర ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. కేజ్రీవాల్ రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించేందుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలియడంతో అక్కడ భద్రతను పెంచారు. ఇడి సమన్లపై తాజాగా కేజ్రీవాల్ స్పందిస్తూ, 'ఈ సమన్లు చట్టవిరుద్ధమైనవి. రాజకీయ ప్రేరేపితమైనవి. బిజెపి సూచన మేరకే వాటిని పంపారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నన్ను దూరం చేసేందుకు వీటిని జారీచేశారు. తక్షణమే సమన్లను ఉపసంహరించుకోవాలి' అని డిమాండ్ చేశారు. అలాగే గురువారం ఇడి ఎదుట హాజరుకాకూడదని నిర్ణయించుకున్న ఆయన, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్‌మాన్‌తో కలిసి మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని అన్ని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. దాంతో ఇడి ఆయనకు కొత్త తేదీతో మరోసారి సమన్లు జారీచేసే అవకాశం ఉంది. ఈ సమన్ల నేపథ్యంలో ఇదివరకు ఆప్ నేతలు కేజ్రీవాల్ అరెస్టుపై అనుమానం వ్యక్తం చేశారు. 'నవంబరు 2న కేజ్రీవాల్‌ను అరెస్టు చేసే అవకాశమున్నట్లు సమాచారం అందింది. ఒకవేళ ఆయన అరెస్టయితే అవినీతి ఆరోపణలపై మాత్రం కాదు. బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారనే! ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిను ఆమ్ ఆద్మీ పార్టీ రెండుసార్లు ఓడించింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఆప్ చేతిలో ఆ పార్టీ ఓటమిపాలైంది. కేజ్రీవాల్‌ను చూసి ప్రధాని మోడీ భయపడుతున్నారు. ఎన్నికల్లో కేజ్రీవాల్‌ను ఓడించలేమని బిజెపికి అర్థమైంది. అందుకే ఇలా తప్పుడు కేసులు పెడుతోంది' అని ఢిల్లీ మంత్రి అతిషీ విమర్శించిన విషయం విదితమే.

# యుద్ధంలో వెనక్కి తగ్గం

## ఇజ్రాయెల్‌పై ఇంకా ఇంకా దాడులు :హమాస్

**జెరూసలేం, నవంబరు 2:** యుద్ధం విషయంలో తాము వెనక్కి తగ్గేదే లేదని హమాస్ తెగేసి చెప్పింది. ఇజ్రాయెల్‌కు గుణపాఠం చెప్పేందుకు మళ్లీ మళ్లీ దాడులు చేస్తామని చెప్పింది. ఇజ్రాయెల్‌పై గత నెల7న హమాస్ ఉగ్రవాదులు మెరుపు దాడికి దిగిన విషయం తెలిసిందే. ఇక అప్పటి నుంచి రెండు దేశాల మధ్య యుద్ధం ఉధృతంగా సాగుతోంది. ఈ యుద్ధంలో రెండు వైపులా భారీగా, ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఇక హమాస్‌ను తుదముట్టించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్.. గాజా స్ట్రిప్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. భూతల, వాయు, జల మార్గాల్లో హమాస్ స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులు చేస్తోంది. ఈ క్రమంలో హమాస్‌తో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తేల్చి చెప్పారు. మరోవైపు యుద్ధం విషయంలో హమాస్ సైతం అదే పదం పాడుతోంది. ఇజ్రాయెల్‌పై తమ దాడుల్ని సమర్థించుకుంటోంది. ఈ క్రమంలోనే హమాస్ ప్రతినిధి ఘాజీ హమాద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. ఇజ్రాయెల్‌కు గుణపాఠం చెప్పేందుకు మళ్లీ మళ్లీ ఇలాంటి దాడులే చేస్తామంటూ ఆయన తేల్చి చెప్పారు. గత నెల 24న ఆయన లెబనాన్ టీవీ చానెల్‌కు ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలను సదరు ఛానెల్ తాజాగా బయటపెట్టింది. ఆ ఇంటర్వ్యూలో ఘాజీ హమాద్ మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్‌పై దాడి చేసినందుకు మేం సిగ్గు పడట్లేదు. ఇజ్రాయెల్‌కు గుణపాఠం నేర్పాలనుకున్నాం కాబట్టే దాడులు చేశాం. మళ్లీ మళ్లీ చేస్తూనే ఉంటాం. ఆ దేశాన్ని సమూలంగా నాశనం చేసేవరకూ దాడులు ఆపే ప్రసక్తే లేదు. పాలస్తీనా భూభాగాన్ని స్వాధీనం చేసుకుంటాం. అప్పటివరకూ పోరాడుతూనే ఉంటాం' అని ఆయన వ్యాఖ్యానించారు. అసలు ఇజ్రాయెల్ ఉనికే అనైతికమని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ కారణంగా ఇంత హింస జరుగుతోందని.. రక్తం పారుతోందని, ఎంతో మంది కన్నీళ్లు పెట్టుకుంటున్నారని అన్నారు. 'ఇజ్రాయెల్ ఆక్రమణలకు మేం బాధితులుగా మారిపోయాం. కాబట్టి, మమ్మల్ని నిందించ కూడదు. ప్రస్తుతం ఇజ్రాయెల్‌పై జరిపి దాడి (అల్ అక్సా ఫ్లడ్) ప్రారంభం మాత్రమే. ఇకపైనా దాడులు కొనసాగిస్తాం. రెండు, మూడు, నాలుగు.. ఇలా దాడులు కొనసాగుతూనే ఉంటాయి' అని ఆయన స్పష్టం చేశారు. అయితే, గత నెల 7న ఇజ్రాయెల్‌లోకి జొరబడి హమాస్ మిలిటెంట్లు జరిపిన దారుణ ఊచకోతపై, సామాన్యుల మరణాలపై స్పందించాలని టివి యాంకర్ పదేపదే ప్రశ్నించగా.. ఘాజీ హమాద్ ఇంటర్వ్యూ మధ్యలోనే లేచివెళ్లిపోయారు. ఈ ఇంటర్వ్యూకు సంబంధించిన వీడియో ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది.

### 70 మంది ఐక్యరాజ్యసమితి సహాయక సిబ్బంది మృతి



ఇజ్రాయెల్ ప్రతిదాడులతో గాజా నగరంలో విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రోజులుగా శరణార్థి శిబిరాలపై కూడా దాడులు జరగడంతో గాజాలో సురక్షిత ప్రాంతమనేదే కరువైందని ఐక్యరాజ్యసమితి సహాయక బృందాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో అక్టోబరు 7 హమాస్ దాడుల అనంతరం నెలకొన్నప్పటి పరిస్థితుల నాటి నుంచి సహాయక చర్యల్లో పాల్గొంటున్న వారిలో 70 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ (యుఎన్‌ఆర్‌డబ్ల్యూఎ) తెలిపింది. గురువారం యుఎన్‌ఆర్‌డబ్ల్యూఎ కమిషనర్ జనరల్ ఫిలిప్ లజారిని తొలిసారి గాజాలో సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బందిని పరామర్శించారు. 'మానవతా చర్యల్లో ఇలాంటి కఠిన పరిస్థితులను ఇప్పటి వరకు చూడలేదు. మా సిబ్బందిలో చాలా మంది విడిపోయారు. వారిలో కొంతమంది ఆచూకీ గల్లంతైంది. కానీ మా సిబ్బంది సహాయక చర్యలు కొనసాగించేందుకు నిరంతరం పనిచేస్తున్నారు. గాజాలోని ప్రజలకు మద్దతుగా మా సహాయక చర్యలు కొనసాగుతాయి' అని లజారిని తెలిపారు. 'మా సిబ్బందిలో కొందరు సహాయక చర్యల్లో పాల్గొంటూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం, సిబ్బందిలో ఒకరు ఇంట్లో ఉన్న సమయంలో దాడి జరగడం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. తన కారుపై యూఎన్ అనే అక్షరాలు రాసి ఉన్నప్పటికీ, భార్య, ఎనిమిది మంది పిల్లలతో ఇంట్లో ఉండగా బాంబు దాడి జరిగింది. గాజాలో సురక్షిత ప్రాంతమనేది లేదనేందుకు ఇదే ఉదాహరణ' అంటూ యుఎన్‌ఆర్‌డబ్ల్యూఎ కమ్యూనికేషన్ డైరెక్టర్ జులియట్ తౌమా తెలిపారు. మరోవైపు హమాస్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు 17 మంది సైనికులు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. గాజాపై దాడులకు ఆ దేశానికి గుణపాఠం నేర్పుతామని హమాస్ రాజకీయ అధికార ప్రతినిధి ఘాజీ హమాద్ హెచ్చరించారు.

### ఇజ్రాయెల్‌కు చమురు, ఆహార ఎగుమతుల్ని ఆపేయాలి: ఇరాన్ సుప్రీం లీడర్ పిలుపు

హమాస్‌ను సర్వనాశనం చేయాలనే లక్ష్యంతో గాజాలో ఇజ్రాయెల్ నిర్వహిస్తున్న దాడుల్ని ఇరాన్ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ దాడుల్ని ఆపేయాల్సిందిగా ఆ ముస్లిం దేశం ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేస్తూ వస్తోంది. లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని పరోక్ష హెచ్చరికలు కూడా జారీ చేసింది. ఇప్పుడు తాజాగా మరోసారి ఇజ్రాయెల్‌కి వ్యతిరేకంగా ఇరాన్ గళమెత్తింది. పాలస్తీనియులపై అన్యాయంగా పోరు సాగిస్తున్న ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయాలని, ఆ దేశానికి నిత్యావసర



ఎగుమతుల్ని నిలిపివేయాలని ముస్లిం దేశాలకు (ఒఐసి – ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్) ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేని పిలుపునిచ్చారు. 'గాజాలో జరుగుతున్న బాంబు దాడులు తక్షణమే ఆపేయాలి. ఇందుకోసం ఇజ్రాయెల్‌పై ఇత్తిడి తెచ్చేలా ముస్లిం దేశాలన్నీ చమురు, ఆహార ఎగుమతుల్ని నిలిపివేయాలి' అని ఖమేని ఒక ప్రసంగంలో పేర్కొన్నట్లు ఓ మీడియా సంస్థ పేర్కొంది. ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ అభ్యర్థనలు చాలా చేసింది. ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించాలని, ఆ దేశంతో దౌత్య సంబంధాలు తెంచుకోవాలని కోరుతోంది. కొన్ని దేశాలు ఇరాన్ మాటకు కట్టుబడి ఉంటే, మరికొన్ని మాత్రం ఇప్పటికీ తమ వైఖరి వెల్లడించకుండా మౌనం పాటిస్తున్నాయి. మరోవైపు.. హమాస్‌తో హిజ్బుల్లాకు ఇరాన్ రహస్యంగా నిధులతో పాటు ఆయుధాల సహకారం అందిస్తోందని ఇరాన్‌పై విమర్శలు ఉన్నాయి.

# వచ్చే ఫిబ్రవరి11న పాక్ సార్వత్రిక ఎన్నికలు

**ఇస్లామాబాద్,నవంబర్ 2 :** పాకిస్థాన్ అసెంబ్లీ రద్దై నెలలు గడుస్తున్నా ఆ దేశం లో ఎన్నికలు నిర్వహించడ లేదు. పలువురు సుప్రీం కోర్టునాశ్రయించారు. సార్వత్రిక ఎన్నికల నిరవహణ తేదీని పాకిస్తాన్ ఎన్నికల సంఘం (ఈసీపీ) వెల్లడించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తామని ప్రకటన జారీ చేసింది.సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశంలోని సుప్రీం కోర్టులో పిటిషన్లపై న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ నేపథ్యంలో గురువారం ఈసీపీ తరఫు న్యాయవాది ఎన్నికల నిర్వ్వహణ తేదీనికోర్టుకు తెలిపారని జియో న్యూస్ పేర్కొంది. వచ్చే ఏడాది జనవరి29 నాటికి నియోజకవర్గాల ఏర్పాటు అంశం ఓకొలిక్కివస్తుందని,ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగం అవుతుందని ఎన్నికలు సంఘం తరఫున న్యాయవాది సజీల్ స్వాతి తెలిపారు. జాతీయ అసెంబ్లీ, ప్రావిన్షియల్ లెజిస్లేచర్‌ను రద్దే చేసిన 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ న్యాయస్థానంలో పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ తీరును, ఈసీ న్యాయవాది కోర్టు దృష్టికితీసుకెళ్లారు. నవంబర్30నాటికి నియోజక వర్గాల పునర్విజన పూర్తవుతుందని చెప్పారు. పాక్‌లో 2022 ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంతో ఇమ్రాన్ ప్రభుత్వం రద్దయినప్పటి నుంచి దేశంలో అనిశ్చిత కొనసాగుతోంది. ఆ తరువాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నవాజ్ షరీఫ్ ఈ ఏడాది ఆగస్టు 9న జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో సింధ్, బలూచిస్తాన్ అసెంబ్లీలు కూడా ముందస్తుగానే రద్దయిపోయాయి. నిబంధన ప్రకారం 90రోజుల్లో ఎన్నికలునిర్వహించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాల్సి ఉంది. అసెంబ్లీలను రద్దు చేయడానికి ముందే కౌన్సిల్ ఆఫ్ కామన్ ఇంట్రస్ట్ (సీసీఐ) 7వ జనాభా, గృహ గణను ఆమోదం తెలిపింది. దాంతో ఈసీపీ నిబంధన ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. దాంతో జనాభా లెక్కలు,నియోజకవర్గాల పునర్విభజన పూర్తయిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని ఈసీపీ నిశ్చియించుకుంది.

# లంచం తీసుకున్న ఇడి అధికారులు

## అరెస్టు చేసిన ఎసిబి

**జైపూర్, నవంబర్ 2 :** లంచం తీసుకున్న ఆరోపణలపై ఇద్దరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్ట్ అయ్యారు. ఒక కేసు ఆపేందుకు డబ్బులు డిమాండ్ చేసిన ఈడీ అధికారులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాజస్థాన్‌లో ఈ సంఘన జరిగింది.చిట్ ఫండ్ వ్యవహారంలో కేసు నమోదు చేయకఉండా ఉండేందుకు ఈడీ అధికారులైన నావల్ కిషోర్ మీనా, బాబూలాల్ మీనా రూ.15 లక్షలు అడిగారు. ఈడీ ఇన్‌స్పెక్టర్లు ఒక మధ్యవర్తి వ్యక్తిని నుంచి ఆ డబ్బు తీసుకుంటుండగా రాజస్థాన్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ట్రాప్ చేసి అరెస్ట్‌చేసింది. ఆ ఇద్దరు ఈడీ అధికారుల నివాసాల్లో సోదాలు చేస్తున్నట్లుఏసీబీ అధికారులు తెలిపారు.కాగా, కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో ఈ నెల 25న అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే విదేశీ మారకద్రవ్య నిబంధనలు ఉల్లంఘించిన కేసులో రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లోట్ కుమారుడు వైభవ్‌ను అక్టోబర్ 30న ఈడీ తొమ్మిది గంటల పాటు ప్రశ్నించింది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలకు ముందు తన కుమారుడ్ని ఈడీ ప్రశ్నించడం రాజకీయ ప్రతీకారచర్య అని అశోక్ గెహ్లోట్ విమర్శించారు.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థల దుర్వినియోగం చేస్తుందని ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్,ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) ఆరోపించాయి. కాగా, ఆప్‌నేత , ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కూడా ఈడీ సమన్లు జారీచేసిన విషయం తెలిసిందే.

# గవర్నర్‌పై 'సుప్రీం'కు కేరళ ప్రభుత్వం

## పెండింగ్ బిల్లుల వివాదం

**తిరువనంతపురం,నవంబర్ 2 :** కేరళ అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లులు ఏళ్లగా పెండింగలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.



బిల్లులను సకాలంలో క్లియర్ చేసేలా గవర్నర్ ఆరిఫ్‌ను ఆదేశించాలని కోరింది. సిఎం పినరయి విజయన్ ప్రభుత్వం ఈ మేరకు సర్వోన్నత న్యాయస్థానం గురువారం పిటిషన్ దాఖలు చేసింది. కాగా, అసెంబ్లీ ఆమోదించి పంపిన ఎనిమిది బిల్లుల్లో మూడు బిల్లులు రెండేళ్లకు పైగా,మరో మూడు బిల్లులు ఏడాదికి పైగా గవర్నర్ వద్దే పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. ప్రజా ప్రయోజాల కోసం ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా శాసనసభలో ఆమోదించి పంపిన ఈ బిల్లులను గవర్నర్ తన రాజ్యాంగ అధికారాలు, విధులను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆ పిటిషన్‌లో ఆరోపించింది. మరోవైపు బిల్లులపై గవర్నర్ నిష్క్రియాత్మక చర్యల ఏకపక్షం , చట్ట విరుద్ధం, రాజ్యాంగ బాధ్యత నుంచి తప్పుకోవంతో సమానమని కేరళ ప్రభుత్వం వాదించింది. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ఎమిది బిల్లులు ఆమోదించేలా ఆఉత్తర్వులు జారీచేయాలని సుప్రీం కోర్టును అభ్యర్థించింది. గవర్నర్ ఆరిఫ్‌ను యూనివర్సిటీ ఛాన్సలర్ నుంచి ప్రభుత్వంతొలగించిన బిల్లుకూడ ఆ ఈపెండింగ్‌లో ఉంది.

# టపాకాయలు కాల్చేందుకు.. రెండుగంటలే!

**చెన్నై,నవంబర్ 2 :** దీపావళి రోజున కేవలం రెండు గంటల పాటు మాత్రమే బాణసంచా కాల్చేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్వర్వులు జారీ చేసింది. ఉత్తరాది రాష్ట్రాలలో బాణసంచాలకు నిషేధం ఉన్న నేపథనయంలో ఈ ఏడాది శివకాశిలోని పరిశ్రమలకురూ.700 కోట్ల మేరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని భావిస్తున్నారు. వెలుగులు చిమ్మే దీపావళి పండుగ అంటే అందరికీ ఇష్టం. బాణసంచా పేల్చడం అంటే, మరెంతో ఆనందం. దీపావళిని పురస్కరించుకుని రాష్ట్రంలోని విరుదునగర్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బాణసంచాలు మార్కెట్లో వస్తోంది. ఇక టపాకాయల తయారీకి పేరుగాంచిన విరుద్‌నగర్ జిల్లాలోని శివకాశిలో ప్రస్తుతం నిరాశజన వాతావరణం నెలకొంది. అయితే గత కొన్నేళ్లుగా ఇక్కడి ఉత్పత్తి దారులకు షాకులమీదు షాకులు తప్పడం లేదు. ఇక కోర్టులు ఇచ్చిన కొత్త నిబంధనలు, పలు రాష్ట్రాల్లో బాణసంచాలకు నిషేధం వెరసి వ్యాపారులు ఏటా నష్టాలను ఎదుర్కొంటున్నారు. గత ఏడాది వెయ్యి కోట్ల స్టాక్ శివకాశికేపరిమితమైంది. ఈ ఏడాది 50శాతం మేరకు ఉత్పత్తిని తగ్గించినా, రూ.700 కోట్ల నష్టాన్ని తాము ఎదుర్కొనక తప్పదని పరిశ్రమల యాజమన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఈ ఏడాది కూడా దీపావళి సందర్భంగా పర్యావరణానికిఆటకం కలిగించకుండా ఉండే బాణాసంచాలేపేల్చాలని ఉదయం 6 నుంచి 7వరకు, రాత్రి 7నుంచి8గంటల రకు రెండు గంటల సమయాన్ని కేటాయిసూనత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తామన్న హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇక పండుగకు పది రోజుల సమయం ఉండడంతో ఆయా ప్రాంతాలో బాణా సంచాల విక్రమయాల దుకాణాల ఏర్పాట్లు వేగవంతం అయ్యాయి.

# కాంగ్రెస్, అభివృద్ధి ఒకే దగ్గర మనుగడ సాగించలేవ్

## చత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**రాయ్‌పూర్, నవంబర్ 2:** కాంగ్రెస్, అభివృద్ధి ఈ రెండూ ఒకే దగ్గర మనుగడ సాగించలేవని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎద్దేవా చేశారు. చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంకెర్‌లో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ఆయన భూపేష్ బఘేల్ పాలనలో రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేసిన వారిని విడిచి పెట్టేది లేదన్నారు. కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నాయకులు కష్టపడుతు న్నారన్నారు. ఒబిసి వర్గానికి చెందిన తనను 2014 ఎన్నిలకు ముందు కాంగ్రెసన దూషించే దన్నారు. కుటుంబ పాలన, బంధుప్రీతి, అవినీతి అనేవి కాంగ్రెస్ విధానాలు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా చత్తీస్‌గఢ్ యువతను కాంగ్రెస్ మోసం చేసింది. అయిదేళ్ల పానలో రాష్ట్రంలో కేవలం ఆ పార్టీ నేతల పిల్లలు, బంధువులే ప్రయోజనం పొందారు. పేదలకు ఎటువంటి లబ్ధి చేకూరలేదు. కాంగ్రెస్ ఉన్నచోట అభివృద్ధి ఉం డదు. ఆ రెండూ ఒకే దగ్గర మనుగడ సాగించలేవు. దేశాభివృద్ధికి చత్తీస్ గఢ్ వేగంగా అభివృద్ధి చెందడం ఎంతో అవసరం అని ప్రధాని అన్నారు. రాష్ట్రంలో అవినీతిలో కాంగ్రెస్ రికార్డు సృష్టిస్తోందన్నారు. చత్తీస్ గఢ్‌ను దేశంలో అగ్రరాష్ట్రాల జాబి తాలో చేర్చడమే బిజెపి లక్ష్యమని పేదలు, గిరిజనులు, వెనుకబడిన వారి శ్రేయస్సు కోసం పనిచేస్తామని నరేంద్రమోడీ అక్కడి ఓటర్లకు హామీ ఇచ్చారు. చత్తీసగఢ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దఫాల్లో జరగనున్నాయి. తొలివిడతలో 20 అసెంబ్లీ స్థానాలకు, నవంబర్ 7న పోలింగ్ జరగనుండగా, రెండో విడతలో మిగతా 70 స్థానాలకు నవంబర్ 17న పోలింగ్ జరగనుంది.



# ఇండోనేసియాలో భూకంపం

**జకార్తా, నవంబరు 2:** ఇండోనేషియాలోని తైమూర్‌లో భారీ భూకంపం వచ్చింది. గురువారం తెల్లవారుజామున 2.34 గంటలకు తైమూర్ దీవులకు సమీపంలోని కుపాంగ్‌లో భూమి కంపించింది. దీని తీవ్రత 6.1గా నమోదైందని యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. పశ్చిమనుసా టెంగారా ప్రావిన్స్ రాజధాని కుపాంగ్‌కు 21 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని తెలిపింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని పేర్కొంది. ఈ భూకంపం వల్ల సునామీ వచ్చే ముప్పు లేదని ఇండోనేషియా జియోలాజికల్ ఏజెన్సీ పేర్కొంది. అర్ధరాత్రి వేళ భూమి కంపించడంతో ప్రజలు ఇళ్లనుంచి బయటకు పరుగులు తీశారు. పలు ప్రాంతాల్లో ఇళ్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి.

# ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణకు విరామం ఇవ్వాలి: బైడెన్

**వాషింగ్‌టన్,నవంబర్ 2 :** ఇజ్రాయెల్– హమాస్ మధ్య భీకరంగా పోరుసాగుతోంది. దాంతో గాజాలో భారీగా ప్రాణ నష్టం సంభవిస్తోంది. గాజా నగరంపై ఇజ్రాయెల్ దాడుల్ని కొన్ని దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ సమయంలో ఇజ్రాయెల్ -హమాస్ ఘర్షణకు స్వల్ప విరామం ఇవ్వాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ సూచించారు. మిన్నియా పొలిస్‌లో నిధుల సేకరణ నిమిత్తం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బైడెన్ పాల్గొన్నారు. అక్కడ ఓవ్యక్తి మీరు ఇప్పుడే కాల్పుల విరమణకు పిలుపునివ్వాల్లి అని అధ్యక్షుడిని ఉద్దేశించి బిగ్గరగా కేకలు వేశారు. దానిని బైడెన్ బదులిచ్చారు. విరామం అవసమని భావిస్తున్నాను. బంధీలను బయటకు తీసుకు రావడానకి సమయం ఇవ్వాలి. అని అన్నారు. ఈ క్రమంలో ఆయన బందీలు అనికాకుండా ఖైదీలు అనే పదం వాడారు. దీనిపై తర్వాత శ్వేత సౌధం స్పష్టత ఇచ్చింది. ఆయన మాట్లాడింది బందీల గురించి అని తెలిపింది. అక్టోబర్7వ తేదీ ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన ఉగ్రదాడిలో 1400 మంది మృతి చెందగా.. 200 మందికి పైగా బందీలుగా మారారు. గాజాలో ఉన్నవారిని చర్చల ద్వారా విడిపించుకోవాలని ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఇజ్రాయెల్ మాత్రం హమాస్‌ను భూస్థాపితం చేయాలనే లక్ష్యంతో భీకర వైమానిక దాడులు చేస్తోంది. కొద్ది రోజుల క్రితం భూతల దాడుల్నికూడా ప్రారంభించింది. ఈ క్రమంలో గాజా నగరంలోని జబాలియా శరణార్థి శిబిరం ఉన్న అపార్టుమెంట్‌పై బుధవారం ఇజ్రాయెల్ దాడి చేసింది.శిబిరంపై వరుస దాడులతో చాలా మంది మరణించి ఉంటారని ఆందోళన




వ్యక్తమవుతోంది. శిథిలాల కింద అనేకమంది చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. ఈ దాడిలో195 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారని హమాస్ ప్రకటించింది. మరోవైపు ఇజ్రాయెల్ రక్షణ (ఐడిఎఫ్) ప్రతినిధి రీర్ అడ్మిరల్ డానియల్ మాట్లాడుతూ.. ముందస్తు ప్రణాళిక, కచ్చితమైన నిఘా సమాచారం, సంయుక్తంగా జరుపుతోన్న దాడులతో మా దళాలు హమాస్ ఫ్రంట్‌లైన్‌ను ధ్వసంం చేశాయి. అని తెలిపారు. గాజా నగరంప జరుపుతోన్న దాడుల్ని బాధకమై భారీ మూల్యం అని ఐడీఎఫ్‌చీఫ్ ఆఫ్ స్టాఫ్ అంగీకరించారు. కానీ అది అవమసమని సమర్థించుకున్నారు. మేం యుద్ధం మధ్యలో ఉన్నాం ఇది సుదీర్ఘమైన పోరాటం. చివరివరకు ఇది కొనసాగుతోంది అని వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీపై నితీశ్ కుమార్ తీవ్ర విమర్శలు



**పాట్నా,నవంబర్ 2 :** కాంగ్రెస్ పార్టీ వ్యవహారిస్తున్న తీరు బీహార్ సీఎం నితీశ్ కుమార్ తప్పుపట్టారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపైనే కాంగ్రెస్ పార్టీ తన దృష్టిని కేంద్రీకరించిందని, ఇండి యా కూటమి గురించి ఆ పార్టీ పట్టించు కోవడం లేదని సీఎం నితీశ్‌కుమార్ ఆరోపించారు.బీజేపీ సర్కార్‌పై పోరాటం చేసేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష పార్టీలు ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ కూటమిలో జేడీయూ నేత, బీహార్ సీఎం నితీశ్ కుమార్‌కూడా ఉన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును తప్పు పట్టారు. ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ తన దృష్టిని కేంద్రీకరించిందని, ఇండియా కూటమి గురించి పార్టీ పట్టించుకోవడంలేదని సీంఎ నితీశ్ కుమార్ ఆరోపించారు. పాట్నాలో సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బీజేపీ హటావో, దేశ్ బజావో ర్యాలీని ఉద్దేశి స్తూ సీఎం నితీశ్ కుమార్ మాట్లా డారు. బీజేపీని ఎదుర్కొనేందుకు కూటమిని ఏర్పాటు చేసింది నిజమే కానీ, ఆ దిశగా మాత్రం కాంగ్రెస్‌పార్టీ పని చేయడం లేదన్నారు. ఐదు రాష్ట్రాల్లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలపైనే మాత్రం కాంగ్రెస్ పార్టీ ఆసక్తి చూపుతోందన్నారు.

# కేరళ పేలుళ్లపై వ్యాఖ్యలు.. కేంద్ర మంత్రిపై మరో కేసు నమోదు



**న్యూఢిల్లీ, నవంబరు 2:** కేంద్ర ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌పై మరో కేసు నమోదైంది. కేరళలో ఇటీవల జరిగిన వరుస పేలుళ్ల ఘటనలో వివిధ మతాల మధ్య విద్వేషాన్ని పెంపొందించే విధంగా వ్యాఖ్యలు చేసినందుకుగాను ఆయనపై కేరళ పోలీసులు రెండు రోజుల కిందట ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. అదే అంశంలో తాజాగా మరో కేసు నమోదు చేశారు. సోషల్‌మీడియా ద్వారా వివిధ వర్గాల మధ్యశత్రుత్వాన్ని పెంపొందించేలా ఆయన వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై తాజాగా రెండో కేసు నమోదైంది. కెపిసిసి డిజిటల్ మీడియా కన్వీనర్ పి సారిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్నాకులం సెంట్రల్ పోలీసులు ఇదే ఘటనపై కేంద్ర మంత్రిపై రెండో కేసు నమోదు చేశారు. కేరళలోని ఎర్నాకుళం జిల్లా కలమస్సేరిలోని జెహోవా విట్‌నెసెస్ అనే క్రైస్తవ మత గ్రూపు ప్రజలు సమావేశమైన జమ్రా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో వరుస బాంబుపేలుళ్లు కలకలం రేపిన విషయం తెలిసిందే. కన్వెన్షన్ హాలులో ప్రార్థనలు ప్రారంభమైన తర్వాత నిమిషాల వ్యవధిలో మూడుసార్లు పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా 51 మంది గాయపడ్డారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో సంఘవిద్రోహ శక్తులు రెచ్చిపోతుంటే విజయన్ సర్కార్ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. మరోవైపు బాంబుపేలుళ్ల కేసులో నిందితుడు కీలక విషయాలు వెల్లడించాడు. ఇంటర్నెట్‌లో చూసి బాంబుల తయారీనేర్చుకున్నట్లు తెలిపాడు. ఈ బాంబుల తయారీకి కేవలం మూడు వేల రూపాయలు మాత్రమే వెచ్చించానన్నాడు.

# ప్రమాదకర స్థాయిలో ఢిల్లీ వాయు కాలుష్యం

## 616 పాయింట్లకు చేరిన గాలి నాణ్యతా సూచి

**న్యూఢిల్లీ, నవంబరు 2:** దేశ రాజధానిలో కాలుష్యం ఆందోళకర స్థాయికి చేరింది. ఢిల్లీలోని ముంద్కా ప్రాంతంలో గురువారం గాలినాణ్యతా ప్రమాణాలు తీవ్రస్థాయికి చేరాయి. నాణ్యతా ప్రమాణాల సూచీలో అత్యధికంగా 616 పాయింట్లకు పడిపోయిందని అధికారులు తెలిపారు. గత ఐదు రోజులుగా ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. బుధవారం ఉష్ణోగ్రత అత్యధికంగా 32.7 డిగ్రీలుగా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం ఢిల్లీ మొత్తం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ రాత్రి 7 గంటలకు 357 వద్ద నమోదైంది. దీంతో ఢిల్లీలో వాయు నాణ్యతను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# కేరళ సిఎం విజయన్‌కు బెదరింపు ఫోన్ కాల్

**తిరువనంతపురం, నవంబరు 2:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. సిఎం విజయన్‌కు చంపేస్తామని బుధవారం సాయంత్రం రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయానికి అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేశాడు. దీనిపై పోలీసపులు విచారణ చేపట్టారు. మరోవైపు ఈ ఫోన్ చేసింది మైనర్ బాలుడని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. పోలీసులు మాత్రం ఈ ఫోన్ కాల్‌పై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కొద్దిరోజుల క్రితం కేరళలోని కలమస్సేరిలో ఓ ప్రార్థనా సమావేశంలో వరుస బాంబు పేలుళ్ల చోటు చేసుకున్న సంగతి విదితమే. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, 52 మంది గాయపడ్డారు. బాంబు పేలుళ్లకు తానే బాధ్యుడినని పేర్కొంటూ త్రిశూర్‌కు చెందిన డొమినిక్ మార్టిన్ అనే వ్యక్తి పోలీసుల ఎదుట లొంగిపోయాడు.

ఈ క్రమంలో సిఎంకు బెదిరింపులు రావడంతో పోలీసుశాఖ ఉలిక్కిపడింది. గతంలో కూడా పలుమార్లు విజయన్‌కు చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి.



# 7న పుట్టపర్తికి సిఎం

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 02, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల 7వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టపర్తి పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలియజేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు స్పందన సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షా సామవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆఓఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని, జిల్లాలో రెండ లక్షల 75 వేల మంది రైతుభరోసా, ప్రధానమంత్రి కృషి యోజన లబ్ధిదారులు ఉన్నట్లు పేర్కొన్నారు. 7వ తేదిన ఉదయం 09:30 గంటలకు పుట్టపర్తి ఏయిర్‌పోర్టుకు విచ్చేస్తారని, అక్కడి నుండి పుట్టపర్తి వైజంక్షన్ పోలీస్ పరేడ్ గ్రౌండ్, రహదారుల వెంబడి పటిష్టమైన బారికెట్లు ఏర్పాటు చేయాలని, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఏయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి రాక, పోకలకు ముఖ్యమైన వారికి పాసులు మంజూరు చేయడం పుట్టపర్తి ఆర్‌డిఓ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటారని, కాన్వాయ్‌కు సంబంధించిన వివరాలు, రవాణశాఖ అధికారి , త్రాగునీటి సౌకర్యం, శానిటేషన్‌ను ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపాలిటీవారు, వైద్యశిబిరాలు, ఆంబులెన్స్‌లను డిఎంహెచ్‌ఓ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఆర్అండ్‌బి, ట్రాన్స్‌కో, రవాణా ఆర్‌టిసి, డిఎస్‌ఓ, అన్ని సంక్షేమ శాఖల అధికారులు తగు చర్యలు చేపట్టి కార్యక్రమం విజయవంతం చేయుటకు కృషి చేయాలన్నారు. లబ్ధిదారులతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పనులు పూర్తీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పిఆర్‌ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్‌ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్ డా.ఎం.టి.నాయక్, డిసిఓ కృష్ణానాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాష, పటుట్పరిశ్ర శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుందర్శన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిపిఓ విజయ్‌కుమార్, గిరిజిన సంక్షేమ శాఖ అధికారి నిర్మలజ్యోతి, సిపిఓ విజయ్‌కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యుం, చేనేత జౌళిశాఖ అధికారి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంలో బిసిలకు పెద్దపీట : మంత్రి కారుమూరి

**గన్నవరం(కృష్ణా), నవంబర్ 2, ప్రభాతవార్త :** జగనన్న ప్రభుత్వంలో బిసిలకు పెద్దపీట వేసారని రాష్ట్రపౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరావు పేర్కొన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర గురువారం కృష్ణాజిల్లా అవనిగడ్డలో జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభలో మం త్రి ప్రసంగిస్తూ రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటించిన ముఖ్యమ ంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. రాష్ట్రమంత్రి వర్గంలో 70శాతం మంది బిసిలే మంత్రులుగా ఉన్నారని తెలిపారు. బిసిలకు 56కార్పొరేషన్‌లు ఇచ్చారని కొనియాడారు. పార్టీలు కుల మతాలకు అతీతంగా సంక్షేమపథకాలు అందిస్తున్నామన్నారు. బిసి డిక్లరేషన్ ప్రకారం 136కులాలను వెలికితీసి 56కార్పొరేషన్‌లు ఇచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. పేదపిల్లల చదువు కోసం ఈనాలుగేళ్ళలో రూ.65వేలకోట్లు ఖర్చుచేసారని చెప్పారు. మరోమం త్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్, పూలే, తదితరులు సామాజిక అసమానతలు తొలగాలని ఉద్యమాలు చేయగా వారి ఆలోచనలు అచరిస్తూ సామాజిక విప్లవానికి దారితీసిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సి, ఎస్టీ, మైనార్టీలు ధైర్యంగా బతకటానికి కారణం సియం జగన్‌మేహన్‌రెడ్డి చేపట్టి చర్యలే అన్నారు. పేదలకు 31లక్షల ఇళ్ళపట్టాలు ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. జోగిరమేష్ మాట్లాడుతూ 50శాతం పదవులు బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన సియం జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశంసించారు. బిసిలను చంద్రబాబు వాడుకుని వదలివేసాడని ఆరోపించారు. యంపి నందిగం సురేష్ మాట్లాడుతూ జగన్ వచ్చిన తరువాత పేదవాడు సంతోషంగా ఉన్నాడని తెలిపారు. నాడు నేడుతో ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పించారని గుర్తుచేసారు. పేద విద్యార్థులు ఇంగ్లీషుమీడియం అందిస్తున్నారని తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలు అందరూ జగన్‌కు



అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనీల్‌కుమార్, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తదితరులు వై.సి.పి. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఇవో, చైర్మను

# దసరా ఆదాయం రూ.14కోట్ల 71 లక్షలు

## - ఈ యేడాది 15 లక్షల మంది భక్తులకు దుర్గమ్మ దర్శనం

## - దుర్గమ్మ సేవలో కలకత్తా న్యాయమూర్తి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 2, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మకు దసరా ఉత్సవాల సందర్భంగా 15 లక్షల మంది భక్తులు దర్శించుకుని కానుకలుగా రు.14కోట్ల 71 లక్షలను సమర్పించుకున్నారని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ ఎస్ రామారావు వెల్లడించారు. గురువారం దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో కలిసి మాట్లాడుతూ ఈ ఏడాది దేవదాయ శాఖ నుండి 300 మందిని డిప్యూటేషన్ మీద భక్తుల సేవకు నియోగించామని, అలాగే పోలీస్ శాఖకు సంబంధించి 3400 మందితో భక్తులకు సేవలందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ దసరాల్లో భక్తులకు 25 లక్షల లడ్డూ ప్రసాదాన్ని భక్తులకు అందుబాటులో వుంచామన్నారు. మహామండపం కింద అన్న ప్రసాదం కేంద్రంలో దర్శనం చేసుకున్న భక్తులందరికి శ్రీ అమ్మవారి అన్న ప్రసాదం అందించామన్నారు. ఉదయం 10,30 గంటల వరకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు, అనంతరం అన్న ప్రసాదాలు అందించామన్నారు. వికలాంగులు, వృద్ధులు, సేవా టికెట్లు కొనుగోలు చేసిన వారికి ప్రత్యేక ఉచిత బస్సులు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్, ట్రస్ట్‌బోర్డ్ మెంబర్లు, వైదిక కమిటీ సభ్యులు శంకర శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

- దుర్గమ్మ సేవలో కలకత్తా న్యాయమూర్తి:
కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిబాస్ రంజన్ దే సతీ సమేతంగా దుర్గమ్మను గురువారం దర్శించుకున్నారు. వారికి శ్రీ అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తదుపరి వేదాశీర్వచనం, ప్రసాదాలు, శ్రీ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలను అందజేశారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**దేవరపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త :** కొవ్వూరు గుండుగొలను 16వ నెంబర్ జాతీయ రహదారిపై దేవరపల్లి డైమండ్ జంక్షన్‌కు కూతవేటు దూరంలో జయశ్రీ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేటు బస్సు జాతీయ రహదారి మధ్య నున్న మొక్కలకు నీళ్ల పోసు_న్న జాతీయ రహదారి నిర్వహణకు చెందిన ట్యాంకర్‌ను ఢీకొట్టి పక్కనున్న డ్రైన్‌లో పడటంతో బస్సులో ప్రయాణిసు_న్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనసూరి శ్రీనివాసరావు, ఎస్సై కె.శ్రీహరిరావు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వైద్య నిమిత్తం రాజమండ్రికి తరలించగా వైద్యం పొందుతూ యార్లగడ్డ కృష్ణవేణి మృతిచెందింది. తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట మండలం తాళ్లూరులో మంగళవారం రాత్రి పెళ్లి ముగించుకుని తాళ్లూరు నుండి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో జరిగే సత్యనారాయణ వ్రతం శుభకార్యానికి సుమారు 25 మంది ప్రైవేట్ ట్రావెల్ బస్సు బుక్ చేసుకుని వెళ్తుండగా దేవరపల్లి వద్ద హైవేపై ఆగి ఉన్న వాటర్ ట్యాంక్‌ను ఢీకొట్టి పక్కనే ఉన్న కల్వర్టులోకి దూసుకుపోయింది. అటుగా వెళ్తున్న



గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెల్సుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులకు సూచించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు_న్నట్లు ఎస్సై ఐకె శ్రీహరి తెలిపారు.

# ఆంధ్రా, తెలంగాణ సరిహద్దులోని గరికపాడు హైవే ఆర్‌టిఎ చెక్‌పోస్ట్‌పై ఎసిబి మెరుపుదాడులు

## - రూ.76 వేల అదనపు అనధికార నగదు

**జగ్గయ్యపేట, నవంబర్ 2, ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాలకు సరిహద్దులో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపైగల రవాణాశాఖ చెక్‌పోస్ట్‌పై అవినీతి నిరోధకశాఖ (ఏసిబి) అధికారులు మెరుపుదాడులు చేశారు. బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం తెల్లవారుఝాము వరకు ఏసిబి అడిషనల్ ఎస్‌పి మహేంద్ర ఆధ్వర్యంలో ఏసిబి సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో రికార్డులు పరిశీలించి అవినీతి జరిగినట్లు గుర్తించారు. ఏసిబి అడిషనల్ ఎస్‌పి మహేం ద్ర వివరాలు వెల్లడిస్తూ ఎంవిఐ శేఖర్ వ్యక్తిగత డ్రైవర్, మరో నరుగురితో కలిసి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసిందని, సోదాల్లో రూ.76 వేల అనధికార నగదు దొరికిందని తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు



చెక్‌పోస్టును తనిఖీచేసి వివరాలు వెల్లడిస్తున్న ఎసిబి అడిషనల్ ఎస్‌పి మహేంద్ర.

జరుపుతున్నట్లు చెప్పారు. కాగా తూర్పుగోదావరి జిల్లా తాళ్ళపూడి మండలోనూ ఏసిబి జరిపిన దాడుల్లో మండల రెవిన్యూ అధికారులు రూ.7 వేల నగదు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడినట్లు సమాచారం తెలిసింది.

# గూడూరు ఎమ్మెల్యే ఇంటిపై దాడి!

**గూడూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు నివాసంలో బుధవారం రాత్రి ఓ వ్యక్తి కలకలం సృష్టించాడు. ప్రభుత్వ పథకాలకు చెందిన ఫ్లెక్సీలు చించడమే కాకుండా ఫర్నీచర్ ధ్వంసం చేసాడు. దీంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు స్థానిక నాయకులతో కలిసి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ జరిగిన సంఘటనపై డిఎస్పి ఇతర పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. వారు విచారించిన తరువాత ఏమన్నారంటే మతిస్థిమితం లేని వ్యక్తి, తాగిన వ్యక్తి అని, పారిపోయాడని తెలిపారన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

# కమ్యూనిస్టులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వరట!

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** 'ఇండియా' కూటమిలో ప్రధాన భాగస్వా మైన వామపక్షాల పార్టీలకు తెలంగాణలో త్వరలో జరుగబోతున్న అసెంబ్లీ ఎన్నిక లలో నాలుగు సీట్లైనా ఇవ్వడానికి ఔదార్యం చూపని కాంగ్రెస్ కేబినెట్‌లో బెర్త్‌లు ఇస్తామని ఆశ చూపుతున్నట్లు సమాచారం. సిపిఐ రెండు సీట్ల కోసం ఆశతో ఎదురు చూస్తుంటే సిపిఎం తనదారి తాను చూసుకొన్నది. తెలంగాణలో హంగ్ అసెంబ్లీ వస్తుందేమో అన్న భయంతో వామపక్షాలకు సీట్లు కేటాయించేందుకు వెనుకాడుతున్నామని కాంగ్రెస్ పార్టీ స్టార్ కాంపైనర్ కొమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆసక్తి కరమై వ్యాఖ్యలు చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఒంటరిగా బరిలో నిలుస్తామని ప్రక టించిన కొద్ది క్షణాలకు కొమటిరెడ్డి వెంకటరెడ్డి వామపక్షాలను కెబినెట్‌లో తీసుకొని చెరొక మంత్రి పదవి ఇచ్చేస్తామని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల పొత్తు అంశం ఇప్పటి వరకు ఉత్కంఠభరితంగా కొనసాగింది. కమ్యూనిస్టులు కోరుకున్న పలు స్థానాలను కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. దీనితో సిపిఎం తీవ్ర అసంతృప్తికి గురైంది. తమకు ఏఏ సీట్లు ఇస్తారు ఎన్నిఇస్తారో అని లెఫ్ట్ ఇప్పటి వరకు వేచి చూశాయి. కొమటిరెడ్డి వెంకటరెడ్డి లెఫ్ట్ పార్టీలకు నాలుగు సీట్లు ఇస్తే ఓడిపోతారని హంగ్ వస్తే తమపార్టీకి నష్టం జరుగుతుందని ఆయన ఓ టివి చానల్‌తో మాట్లాడుతూ అభిప్రాయపడ్డారు. అసలు లెఫ్ట్‌తో పొత్తు వద్దని ఆయన అభిప్రాయం కుండబద్దలు కొట్టి తెలిపారు. కమ్యూనిస్టుపార్టీలతో లోక్‌సభ ఎన్నికల్లో మాత్రమే పొత్తు ఉండాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ నాలుగు సీట్లు కేటాయిస్తే బిఆర్‌ఎస్‌కు వరంగా మారుతుంది.



# దక్షిణామూర్తికి విశేష అలంకరణ కాలభైరవునికి అభిషేకాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 2 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపధ్యంలో గురుదక్షిణామూర్తికి షోడసాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపధ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:**
ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓలు ధనపాల్, లోకేస్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం, సూపరింటెండెంట్ నాగభూషణం స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

# ఇఒపిఆర్డీ ఆత్మహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 2, ప్రభాతవార్త :** మనస్థాపంతో తాను బాధ్యతలు నిర్వరి_స్తున్న ప్రభుత్వ కార్యాలయంలోనే ఈఒపీఆర్డీ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరంలో చోటు చేసుకుంది. గురువారం తెల్లవారు జామున జరిగినట్లు భావిస్తున్న ఈ సంఘటనపై పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ప్రకారం.. కొండా వెంకటేశ్వరరావు (58) అల్లవరం మండలం ఈఒపీఆర్డీగా గత రెండేళ్లుగా పనిచేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వెంకటేశ్వరరావు తల్లి అనారోగ్యంతో ఉంది. దీనిపై సెలవు కొరకు యత్నించినా మంజూరు కాలేదని చెబుతున్నారు. మనస్థాపానికి గురైన తన కార్యాలయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లుగా భావిస్తున్నారు. ఆయనకి తల్లిదండ్రులు, భార్య, కుమారుడు , కుమార్తె ఉన్నారు.

# టిడిపి అధినేత నారా చంద్రబాబును కలిసిన మాజీ మంత్రి పరిటాల సునీత

## - మీ ఆరోగ్యం ఎలా ఉందంటూ పరామర్శ

**అనంతపురం, నవంబర్ 2 ప్రభాత వార్త బ్యూరో** రాజమండ్రి జైలునుంచి బైలుపై వచ్చిన టిడిపి అధినేత నారా చంద్రబాబును మాజీ మంత్రి పరిటాల సునీత కలిసారు. హైదరాబాదులోని చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆమె అధినేతను కలిసి మీ ఆరోగ్యం ఎలా ఉందంటూ పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆప్యాయంగా పలకరిస్తూ బాగానే ఉన్నానంటూ సమాధాన మిచ్చారు. అలాగే పరిటాల సునీతనుకూడా క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. చంద్ర బాబుని కలిసిన వారిలో పరిటాల సునీతతోపాటు యనమల రామకృష్ణుడు, బీద రవిచంద్ర, ఎంఎల్‌సీ రామ్‌గోపాల్‌రెడ్డి, నారాయణ తదితరులు ఉన్నారు.



చంద్రబాబును కలిసిన టిడిపి నేతలు

# మోసగాడు చంద్రబాబు చెంతకు చేరిన జనసేనాని

## సామాజిక సాధికారతే లక్ష్యంగా అడుడులు

## డిప్యూటీ సీఎంలు నారాయణస్వామి,అంజద్‌బాషాలు

**చిత్తూరు, నవంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం జగన్ సామాజిక సాధికారతే లక్ష్యంగా అడుగులు వేస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసీ మైరార్టీల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని డిప్యూటీ సీఎంలు నారాయణస్వామి, అంజద్ భాషాలు అన్నారు. చిత్తూరు నాగయ్యకళాక్షేత్రం ఆవరణలో గురువారం జరిగిన సమాజిక సాధికారిత బస్సు యాత్ర కార్యక్రమంలో జిల్లా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్.కె.రోజా, చెల్లుబోయిన వేణుగోపాల్‌కృష్ణలతో కలసి డిప్యూటీ సీఎంలు నారాయణస్వామి, అంజద్‌బాషాలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగతిన బహిరంగ సభలో డిప్యూటీ సిఎంలు మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం జగన్ పలు పథకాలను చేపట్టి అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో చేయని విధంగా సంక్షేమ నిధులు లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు సీఎం జగన్ నేరుగా జమ చేస్తున్నారన్నారు. 14 ఏళ్ళుగా సీఎంగా వున్న చంద్రబాబు నాయుడు ఎసీ , ఎస్టీ బిసీ, మైనార్టీలకు తీరని అనా య్యయంచేయగా నాలుగేళ్ళ లోనే సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బిసీ మైనార్టీలతో పాటు మిగిలిన అన్ని వర్గాల సంక్షేమ కోసం సంక్షేమ పథకాలు రూపొందించి వారికి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారన్నారు. మోసాలకు పేరు ప్రఖ్యాతులు గాంచిన ప్రతిపక్ష నేత నారా



చంద్రబాబునాయుడుకు జనసేనాని పవన్ కళ్యాణ్ చేరి నీతులు వల్లించడం విడ్డూరంగా వుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ,బిసీ మైనార్టీలకు అధికి ప్రాధాన్యత నిచ్చి సంక్షేమ ఫలాలు అందిసున్నారన్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే జగన్ వెనుకబడిన కులాలకు ఒక్కో కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. అలాగే సమావేశానికి ముందు చిత్తూరు కట్టమంచి నుండి నాగయ్య కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీకి చిత్తూరు పరిసర మండలాల నుండి ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీలు పాల్గొన్నారు. ఈసమావేశంలో విజయనగరం ఎంపీ చంద్రశేఖర్, చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, ఎంఎస్.బాబు,వెంకటేగౌడ, జడ్పీ చైర్మన్ గోవిదప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, రాఊష ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందారెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ బుల్లెట్ ఛైర్మన్, జడ్పీ వైస్ ఛైర్మన్‌లు ధనంయజయరెడ్డిచ రమ్మ, పాలఏకిరి సంఘ ఛైర్మన్ కుమార్‌రాజాలతో నాయకులు, పాల్గొన్నారు.

# సిద్దిపేట బిజెపికా! జనసేనకా?

## మూడో జాబితాలోనూ చోటుదొరకని సిద్దిపేట, హుస్నాబాద్

## అభ్యర్థుల ఎంపికలో జాప్యంపై నేతల అయోమయం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్ బిజెపి అభ్యర్థుల పేర్లను మూడో జాబితాలో సైతం ప్రకటించకపోవడంతో అశావ హుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. సిద్దిపేట అసెంబ్లీ టికెట్ బిజెపికి కేటాయిస్తారా లేక పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తారా అర్థం కాక అశావహులు తలలు పట్టుకుంటున్నారు. అ పార్టీలోని ప్రధాన నాయకులు హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాలలో బరిలో నిలపడానికి వేర్వేరు అభ్యర్థుల పేర్లను సూచిసుడడంతో అ నియోజకవర్గాల అభ్యర్థుల పేర్ల ప్రకటన అలస్యం అవుతుందని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. సిద్దిపేట నుంచి శ్రీకాంత్‌రెడ్డి, విద్యాసాగర్, చక్రధర్‌గౌడ్‌లు టికెట్‌ను అశిస్తున్నప్పటికి మూడో జాబితలో సైతం అభ్యర్థి ఎవరన్నది తేలకపోవడంతో అశావహకులు అందోళన చెందుతున్నారు. సిద్దిపేట స్థానాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయిస్తారన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మరి సిద్దిపేట బిజెపికి దక్కుతుందా లేక జనసేనకు కేటాయిస్తారవేచి చూడాల్సిందే. హుస్నాబాద్ టికెట్ సురేందర్‌రెడ్డి, బొమ్మం శ్రీరాం చక్రవర్తి, కర్ణకంటి మంజులలో ఎవరిని వరిస్తుందో వేచి చూద్దాం. కాగా దుబ్బాకలో సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, గజ్వేల్ నుంచి మాజీ మంత్రి ఈటెల రాజేందర్ బరిలోకి దిగుతున్నారు. రఘున ందన్‌రావు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈటెల రాజేందర్ సైతం గజ్వేల్‌లో ఇటీవల సమావేశం నిర్వహించి ఇతర పార్టీలలోని నాయకులను బిజెపిలోకి చేర్చుకునే పనిలో పడ్డారు. ఈనెల 3 నుంచి రాజేందర్ సైతం ప్రచారం నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల పేర్లను ఖరారు కావడంతో అయా పార్టీల అభ్యర్థులు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బిఆర్ఎస్ నుంచి అ పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ సిద్దిపేట మంత్రి తన్నీరు హరీష్‌రావుకు, హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్‌లకు కేటాయించగా గజ్వేల్ నుంచి సిఎం మూడో సారి బరిలోకి దిగుతున్నారు. దుబ్బాక నుంచి మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. ఇక కాంగ్రెస్ నుంచి సిద్దిపేట పూజల హరికృష్ణ, హుస్నాబాద్ మాజీ ఎంపి పొన్న ం ప్రభాకర్, గజ్వేల్ డీసీసీ అధ్యక్షులు తూకుంట నర్సా రెడ్డి, దుబ్బాక చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలకు టికెట్లను కేటాయించారు. హుస్నాబాద్, దుబ్బాకలో బిఆర్ఎస్ అభ్యర్థులు జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. సిద్దిపేటలో మంత్రి హారీష్‌రావు ఇతర నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం చేయాల్సి ఉండగా నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రచార బాధ్యతలను అప్పగిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రచారం చేయడానికి సర్వం సిద్ధం చేసుకుంటుండగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే మంత్రి హారీష్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మాణాలు చేస్తు న్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో సిఎం తన్నీరు హారీష్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ నిర్వహిస్తున్నారు.



బిఆర్ఎస్ వ్యతిరేక ప్రచారం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ గులాజీ రంగులో కార్లు సిద్ధం చేసి గురువారం గాంధీభవన్ వద్ద ఉంచిన దృశ్యం

# శుభకార్యాలకు 'కోడ్' టెన్షన్

## ● తెలంగాణలో ఎన్నికల కష్టాలు ● ఏం కొనాలన్నా తప్పని చిక్కులు ● మార్కెట్ చేసేందుకు కొత్త సమస్యలు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎన్నికల కష్టాలు వెంటాడుతున్నాయి. ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వ్యవహారం శుభకార్యాలు చేసే వారి ఇళ్లలో కొత్త కష్టాలు తెచ్చిపెట్టాయి. దీంతో వారు విపరీతమైన టెన్షన్‌లకు గురవుతున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో నగదు లావాదేవీలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోడ్ అమల్లోకి వచ్చాక ఎక్కువ మొత్తంలో డబ్బు తీసుకెళ్లడానికి అనుమతించరు. ఒక వ్యక్తి 50 వేల రూపాల కంటే ఒక్క రూపాయి ఎక్కువ తీసుకెళ్ళినా వాటిని సీజ్ చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడిక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఇప్పటికే భారీగా డబ్బు, నగలు, మద్యం, బంగారాన్ని సీజ్ చేశారు. రాష్ట్రంలో నవంబరు, డిసెంబరు నెలల్లో పెళ్లిళ్లకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. సాధారణంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు లిక్విడ్ క్యాష్ అవసరం ఉంటుంది. బంగారం కొనుగోళ్లు, పెళ్లి బట్టల షాపింగ్, ఫంక్షన్ హాల్స్ బుక్ చేయడం, డెకరేషన్, క్యాటరింగ్ ఇలా ప్రతీ వాటికి నగదుతో పని ఉంటుంది. దీంతో శుభకార్యాలు చేసే వారు టెన్షన్‌కు గురవుతున్నారు.

తెలంగాణ వ్యాప్తంగా పోలీసులు, ఎన్నికల అధికారులు ఎక్కడిక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఎక్కువ మొత్తంలో నగదు, బంగారం తదితర వాటిని తీసుకెళుతుండగా పట్టుబడితే వాటిని సీజ్ చేస్తున్నారు. ఇప్పుడదే శుభకార్యాలు చేసే వారికి చిక్కులు తెచ్చి పెడుతున్నాయి. సాధారణంగా శుభకార్యాల్లో పెళ్లి బట్టలు, బంగారం కొనుగోళ్లకు భారీగా డబ్బు అవసరం ఉంటుంది. ఈ సొమ్మును తీసుకెళ్లే క్రమంలో కొందరు సామాన్యులు పోలీసులకు పట్టుబడుతున్నారు. తర్వాత వాటిని విడిపించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. కచ్చితమైన ఆధారాలు చూపిస్తేనే తప్ప డబ్బును తిరిగి ఇచ్చేందుకు సుతారమూ అంగీకరించడం లేదు. శుభకార్యాల కోసం తీసుకెళ్తున్నామని చెప్పేందుకు సరైన ఆధారాలు చూపించి ఆ నగదును వెనక్కి తీసుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. ఒక వైపు ఇంట్లో పెళ్లి వేడుకలు తదితర శుభకార్యాల పనులు పెట్టుకుని, మరో వైపు ఆధారాలతో అధికారుల చుట్టూ తిరగడంతో సకాలంలో సజావుగా పనులు జరగడం లేదనే ఆందోళనలు పడుతున్నారు.

ఇలా శుభకారాల పనుల నిమిత్తం బ్యాంకుల్లో సొమ్ము తీసుకోవాలన్నా సమస్యలను ఎదుర్కోక తప్పడం లేదు. లక్ష రూపాయలకు మించి డిజిటల్ లావాదేవీలు జరపడం సాధ్యం కావడం లేదు. నెట్ బ్యాంకింగ్, యూపీఐ తదితర వాటి ద్వారా డిజిటల్ పేమేంట్‌లపై ఎన్నికల అధికారులు నిఘా పెట్టారు. వ్యక్తిగత ఖాతాలతో బ్యాంకుల నుండి రోజువారీ లెక్కలను తీసుకుంటున్న ఎన్నికల అధికారులు ఎక్కువ సొమ్ము డ్రా చేసిన వారిపై కన్నేసి పెట్టారు. రోజువారీగా అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు చలామణి అవుతున్న ఖాతాల వివరాలు సేకరిస్తున్నారు. ఒకే ఖాతా నుండి అత్యధిక లావాదేవీలు, గూగుల్ పే, ఫోన్ పే, వాట్సాప్ పే తదితర వాటిపై సీరియస్‌గా దృష్టి సారించారు. ఆన్‌లైన్, నగదు చెల్లింపు సంస్థల లావాదేవీల కోసం అధికారులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో డబ్బు తీసుకోవడం, వాటిని ఖర్చు చేయడం ఒక పట్టాన సాధ్యాం కావడం లేదు. ఇలా ఎన్నికల కోడ్ పుణ్యమా అని శుభకార్యాలు చేసే వారికి బయట అప్పులు కూడా పుట్టడం లేదు. ఎన్నికలు దగ్గరపడుతుండటంతో చాలా మంది ఎవరికీ డబ్బులు ఇవ్వడం లేదు. ఇటువంటి పరిస్థితుల మధ్య శుభకార్యాలు చేయాలంటే సామాన్యులకు తిప్పలు తప్పడం లేదు.

# ఆర్టీసి కార్మికులకు పోస్టల్ బ్యాలట్ అవకాశం కల్పించాలి: ఇయు విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున ఆర్టీసీ కార్మికులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించాలని టీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘానికి గురువారం వినతిపత్రం సమర్పించింది. అసెంబ్లీ ఎన్నికలలో ఆర్టీసీ ఉద్యోగులను అత్యవసర సేవా రంగం కింద పరిగణిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించడాన్ని స్వాగతించింది. అయితే, ఈనెల 3 నుంచి 17 తేదీ వరకు మాత్రమే 12 డి దరఖాస్తు స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉన్నప్పటికీ ఆర్టీసీ యాజమాన్యం పోస్టల్ బ్యాలెట్‌పై ఎలాంటి సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు. పోలింగ్ తేదీన బస్సులతో ఎన్నికల డ్యూటీకి వెళ్లే ఉద్యోగుల లిస్టు ఇప్పుడు అందు బాటులో ఉండదనీ, దీంతో పోలింగ్ తేదీకి రెండు రోజుల ముందే ఎన్నికల డ్యూటీకి పంపే వారి పేరు తెలుస్తుందన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే సర్వీసుల సిబ్బంది పోలింగ్ తేదీకి ముందు రోజు వెళ్లి అదే రోజు రాత్రికి రావడం జరుగుతుందన్నారు. గతంలో సొంత గ్రామంలో ఓటు హక్కు ఉన్న వారు వారి సొంత గ్రామాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే వారనీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలన్ని పరిగణనలోనికి తీసుకుని డ్రైవర్లు, కండక్టర్లు ఎదుర్కొనే ఇబ్బందులను తొలగించి అసెంబ్లీ ఎన్నికలలో పోస్టల్ బ్యలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని ఈయూ నేత రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# రాహుల్ బిసిలకు క్షమాపణ చెప్పాకే ఓట్లు అడగాలి

## బిజెపి నేతలు బండి సంజయ్, లక్ష్మణ్, రాజాసింగ్ ధ్వజం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** అధికారంలోకి వస్తే ఓబిసి కులగణన చేపడతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు వింటే నవ్వు వస్తుందని, భారతదేశాన్ని 50 సంవత్సరాలు పాలించిన పార్టీ కాంగ్రెస్ అని, అయినా ఏ రోజు ఓబిసి కులగణన చేయాలనే ఆలోచన చేయని పార్టీ కాంగ్రెస్ అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్, బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌లు మండిపడ్డారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిసిలను అవమాన పరుస్తున్నారని, బిసిలంటే అంత చులకనా అన్నారు. బిసిల దమ్మేందో చూపించాలన్నారు. బిసిని బిజెపి ముఖ్యమంత్రి చేస్తామనగానే కులగణన గుర్తుకువచ్చిందా అంటూ ప్రశ్నించారు. దేశంలో ప్రతిపక్ష స్థానం కోల్పోయిన పార్టీ చెప్తె నమ్మేది ఎలా అన్నారు. తక్షణమే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తరువాత తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలన్నారు. మొన్న సిఎం కెసిఆర్ కొడుకు, నిన్న రాహుల్‌గాంధీలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో బిసి సిఎం కాకుండా చేస్తున్న కుట్రలో భాగం అన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేయాలి

## ఢిల్లీలో ఎఐఎస్‌జిఇఎఫ్ ర్యాలీ

### టిఎన్‌జిఒ కేంద్ర సంఘం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేయాలని అఃల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు నేడు(శుక్రవారం) ఢిల్లీలోని రాంలీలా మైదానంలో ర్యాలీని నిర్వహిస్తున్నట్టు టీఎన్‌జీవో కేంద్ర సంఘం తెలిపింది. సీపీఎస్ రద్దు కోసం తలపెట్టిన ర్యాలీలో పాల్గొంటున్నట్టు టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ తెలిపారు. ర్యాలీలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, ఆర్ శ్రీనివాసరావు, కోశాధికారి లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్ హుస్సేన్ తదితరులు పాల్గొనబోతున్నట్టు చెప్పారు. సీపీఎస్ రద్దు కోసం చేతన్ ర్యాలీ పేరుతో భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీపీఎస్ రద్దుతో పాటు ఇన్‌కంట్యాక్స్ పరిమితి పెంపు, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రమే చొరవ తీసుకొని సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయా లని.. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపేయాలని డిమాండ్ చేశారు.

# ఎక్సైజ్ అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఎక్సైజ్ శాఖలో కీలకమైన హోదాల్లో ఉన్న కొందరు అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు వెల్లువెత్తినట్లు సమాచారం. తెలంగాణ అబ్కారీ శాఖ డైరెక్టర్‌గా కేవలం మూడు నెలలే పనిచేసిన ముషారఫ్ అలీపై ఇప్పటికే ఎన్నికల కమిషన్ వేటు వేసింది. తాజాగా ఆ శాఖలో కీలక హోదాలలో పనిచేస్తున్న మరో ఆరుగురు అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. 20 ఏళ్లగా హైదరాబాద్ ఆ చుట్టుపక్కలే పనిచేస్తూ ఎన్నికల సమయంలో ఆ శాఖలో ఉతమిస్తున్నారంటూ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి పలువురు ఫిర్యాదులు పంపినట్లు సమాచారం. డిప్యూటీ కమిషనర్‌తో పాటు ఐదుగురు సూపరింటెండెంట్‌ల గురించి ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పాటు మునుగోడు ఉప ఎన్నికల్లో అధికారిక వాహనాల్లోనే వీరు మద్యం సరఫరా చేశారనీ, ప్రస్తుత ఎన్నికల్లోనూ ఓటర్లకు పంచేందుకు వీలుగా అదనపు నిల్వలతో కూడిన మద్యం డంప్‌లు ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఓ సూపరింటెండెంట్ స్థాయి అధికారిని ఆదిలాబాద్‌కు పంపడంతో పాటు ఏడుగురు అధికారులను అనుకూల స్థానాల్లో పోస్టింగ్‌లు ఇప్పించుకోవడంలో కీలకపాత్ర పోషించారని ఎన్నికల కమిషన్‌కు పంపిన ఫిర్యాదుల్లో పేర్కొన్నట్లు సమాచారం.

# ఎస్‌ఎస్‌సి పరీక్ష ఫీజు గడువు కేవలం 15 రోజులే

## అపరాధ రుసుంతో డిసెంబర్ 20 వరకు అవకాశం

### ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫీజు చెల్లింపుకు కేవలం 15 రోజులు మాత్రమే అవకాశం కల్పించారు. పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 17 వరకు వరకు అవకాశం కల్పించారు. వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించనున్న ఎస్ఎస్‌సీ పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లించడానికి ఈ నెల 17 వరకు అవకాశం కల్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ. 50తో డిసెబర్ 1 వరకు, రూ. 200తో డిసెంబైర్ 11 వరకు.. అపరాధ రుసుం రూ. 500తో డిసెంబర్ 20 వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లింపుకు కేవలం 15 రోజులు మాతమ్రే అవకాశం కల్పించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అందరూ ఇదే హడావుడిలో ఉంటారు. అలాగే విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేయడానికి కూడా సమయం కావాల్సి ఉంటుంది. కానీ కేవలం 15 రోజుల సమయంలో వారికి సర్టిఫికెట్లు జారీ కావడంలో ఆలస్యం అవుతుందని కాబట్టి పరీక్షల ఫీజు చెల్లించడానికి గడువును ఎక్కువ ఇవ్వాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలకు సుమారు 5 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంటుంది.

# ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు 10 వరకు అవకాశం

## ప్రైవేటు కాలేజీల్లో చేరితే లేట్ ఫీజు రూ. 2,000 చెల్లించాలి

### ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వం, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందడానికి గడువును ఈ నెల 10 వరకు పొడిగించారు. అయితే ప్రభుత్వ, ప్రభుత్వ రంగ జూనియర్ కాలేజీల్లో చేరే వారికి ఎటువంటి లేట్ ఫీజు వసూలు చేయకూడదని.. ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చేరే వారికి రూ. 2000 లేట్ ఫీజు వసూలు చేయాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు ఆగస్టు 31 వరకు గతంలో అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. అయితే రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను మంజూరు చేయడంతోపాటు.. నప్రభుత్వరంగ కాలేజీల్లో చేరే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని భావించిన సర్కార్ అడ్మిషన్లకు సెప్టెంబర్ 16 వరకు పొడిగించారు. తరువాత ఇప్పుడు మరోసారి గడువును పొడిగించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 5.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో చేరినట్టు అధికారులు చెబుతున్నారు.

# 30 వరకు జెఇఇ మెయిన్ దరఖాస్తులు

## ఏప్రిల్ 1 నుంచి 15 వరకు పరీక్షలు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లోని ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2024 మొదటి సెషన్ దరఖాస్తులను ప్రారంభించారు. దరఖాస్తులను ఈ నెల 30 వరకు స్వీకరించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. మొదటి సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌కు సంబంధించిన అడ్మిట్ కార్డులను పరీక్షలకు మూడు రోజుల ముందు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మొదటి సెషన్ పరీక్షలు ముగిసిన అనంతరం ఫిబ్రవరి 12న ఫలితాలను విడుదల చేయనున్నారు. జేఈఈ మెయిన్ పరీక్షలను మొత్తం దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున.. 13 భాషల్లో నిర్వహించనున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడిశా, పంజాబీ, తమిళ్, ఉర్దూ భాషల్లో పరీక్షలను నిర్వహించనున్నారు.

ఇక జేఈఈ మెయిన్-2024 రెండో సెషన్‌కు సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 2 నుంచి మార్చి 2 వరకు స్వీకరించ నున్నారు. ఇక రెండో సెషన్‌కు సంబంధించిన పరీక్షలను వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించనున్నారు. ఫలితాలను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నారు.

# ఇన్‌కంటాక్స్ కేసులు.. ఇక ఇ-ఫైలింగ్‌లోనే దాఖలు: హైకోర్టు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** నూతన టెక్నాలజీని వినియోగిం చుకోవడంలో రాష్ట్ర హైకోర్టు మరో అడుగు వేసింది. ప్రధాన న్యాయమూర్తి కోర్టులో ఇప్పటికే పేపర్‌లెస్ విధానాన్ని అమలులోకి తెచ్చింది. దశల వారిగా హైకోర్టులోని ఇతర కోర్టుల్లో కూడా అమలు చేయాలని నిర్ణయించింది. తాజాగా ఆదాయపు పన్నుకు సంబంధించిన కేసులు ఈ ఫైలింగ్ లోనే దాఖలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఈ నిబంధన అమలులోకి రానుంది. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. పైలెట్ ప్రాజెక్టుగా ఆదాయపు పన్నుకు సంబంధించిన కేసులకు ఈ ఫైలింగ్ మొదలుపెడుతోంది. న్యాయవాదులు, జీపీలు, ఏజీపీలు తమ పిటిషన్‌లను ఈ ఫైలింగ్ చేయాలని రిజిస్ట్రార్ సూచించారు.

# సిఐపై హత్యాయత్నం..

## వివాహేతర బంధమే కారణమా?



**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబబరు 2, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీసీఎస్(సెంట్రల్ క్రైమ్ స్టేషన్)లో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఇఫ్తార్ అహ్మద్‌పై హత్యాయత్నం జరిగింది. అదే డిపార్ట్‌మెంట్‌కు చెందిన వేరే పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ఓ కానిస్టేబుల్ బుధవారం అర్ధరాత్రి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిసింది. కత్తితో దాడి చేయడంతో సీఐకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఎస్‌వీఎస్ హాస్పిటల్‌కు తరలించడంతో అక్కడ చికిత్స అందించారు. అయితే అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోదాకు తరలించారు. అయితే ప్రాణానికి ఎలాంటి ప్రమాదం లేదని పోలీసులు తెలిపారు. డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ హర్షవర్ధన్ ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. అయితే ప్రధానంగా వివాహేతర సంబంధం కారణంగానే జరిగినట్లు సమాచారం. కానిస్టేబుల్ కుటుంబానికి చెందిన మహిళ విషయంలోనే పలుమార్లు సీఐతో గొడవలు కూడా జరిగినట్లు సమాచారం. అయితే ఉదయం 6గంటల ప్రాంతంలో సీఐపై దాడిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు హుటాహుటిన దవాఖానకు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. దుండగుడు కారులో వచ్చి హత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం అందింది. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది.

# బైండోవర్ పేరుతో పోలీసుల వేధింపులు ఆపాలి

## టిజెఎస్ డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు తెలంగాణ జన సమితి కార్యకర్తలు, నాయకులను బైండోవర్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆ పార్టీ పేర్కొంది. తెలంగాణ ఉద్యమ కారులుగా నాటి జేఏసి నాయకులుగా తమపై ఆనాడు సీమాంధ్ర పాలకులు మోపిన కేసుల ఆధారంగా పాత నేరాలు పేరుతో పోలీసులు బైండోవర్ చేయడం అప్రజాస్వామికమని టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ పేర్కొన్నారు. స్థానిక పోలీసులు అధికార పార్టీ నేతల సూచనలతో ప్రశ్నించే నాయకులను ఇబ్బంది లకు గురి చేయడం సరికాదన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని ఈ తరహా అప్రజాస్వామిక పరిస్థితులను చక్కదిద్దాలని ఈ సందర్భంగా ధర్మార్జున్ విజ్ఞప్తి చేశారు.

# క్రెడాయ్‌కు కొత్త మేనేజింగ్ కమిటీ ఎంపిక

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్)కు విభాగంలో 260 శాతం వృద్ధిని హైదరాబాద్ నమోదు చేసిందన్నారు. ఇది ఇంకా కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. క్యూ3 2023లో




నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్షునిగా వి రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి జగన్నాథ రావు, ప్రెసిడెంట్ ఎలక్ట్ ఎస్ జైదీప్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి ప్రదీప్‌రెడ్డి, మురళీమోహన్, కె రాంబాబు, ఎం నశ్రీకాంత్, కోశాధికారిగా మనోజ్‌కుమార్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులుగా నితీష్‌రెడ్డి, కాంత్రికిరణ్‌రెడ్డి, సభ్యులుగా ఎ వెంకట్‌రెడ్డి, బి జైపాల్‌రెడ్డి, సంజయ్ కుమార్ బన్సల్, సి అమరేందర్‌రెడ్డి, సుశీల్‌కుమార్‌జైన్, ఎం శ్రీనివాస్, ముసునూరు రశీరామ్, ఎస్ వంశీధర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం క్రెడాయ్ ఒక ప్రకటనలో రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు జరుగనున్న ఈ కీలక సమయంలో బాధ్యతలు స్వీకరిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలోను, నివాస, వాణిజ్య స్థలం రెంటిలోనూ అభివృద్ధి కనిపిస్తోందని చెప్పారు. 2024 ఆర్థిక సంవత్సరం 9 నెలల్లోనూ లగ్జరీ హౌసింగ్ 2.9 మిలియన్ చదరపు అడుగుల కార్యాలయ స్పేస్ లావాదేవీలతో నగరం దేశంలోనే అత్యధిక లావాదేవీలు నమోదు చేసిందని చెప్పారు. వాణిజ్య, రిటైల్, వేర్ హౌసింగ్, నివాస రియల్ ఎస్టేట్ అంతటా డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని ఆశిస్తు న్నట్లు వెల్లడించారు. ఇది పెరిగిన కార్యాచరణ కారణంగా ధరల పెరుగుదల, ఉద్యగ సృష్టిని ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. జైదీప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి హైదరాబాద్ నగరం స్థిరమైన అభివృద్ధిని సాధించిందన్నారు. ఈ ఏడాది రెండో త్రైమాసి కంలో హైదరాబాద్ నివాస డిమాండ్‌లో 11 శాతం పెరుగుదల నమోదైందని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధిని అందించే అదర్శ పెట్టుబడి, వ్యాపార గమ్యస్థానంగా హైదరాబాద్ ఖ్యాతిని మరింత పెంపొందించడానికి తాము ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామన్నారు.

# బ్యాంకు ఉద్యోగులకు 15 శాతం పెరగనున్న జీతం!

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు, కొన్ని ప్రైవేటు బ్యాంకు ఉద్యోగులకు 15 శాతం మేర వేతనాలు పెరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఎ) ప్రతిపాదించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ తదితర బ్యాంకులు ఇప్పటికే పెరగనున్న వేతనా కోసం అధిక కేటాయింపులను జరపడాన్ని ప్రారంభించాయి. ఈ బ్యాంకులు వేతనాల నిమిత్తం ప్రత్యేక బడ్జెట్‌ను 10 శాతం మేర పెంచుతూ నిర్ణయించాయి. అలాగే 15 శాతం వేతనం పెరుగుదల కోసం సొమ్మును పక్క పెట్టాయి. కేంద్ర ప్రభుత్వంతో మూడేళ్ల పాటు జరిపిన సుదీర్ఘ చర్చల తర్వాత 2020 సంవత్సరంలో చివరిసారిగ బ్యాంకు ఉద్యోగుల వేతనాలను పెంచారు. మళ్లీ ఇప్పుడు పెంచబోతున్నారు. కాగా 2023-2024 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికంలో బ్యాంకులు మంచి లాభాలను ఆర్జించాయి. కరోనా మహమ్మారి సమయంలో రుణదాతలను తిరిగి ట్రాక్‌లోకి తీసుకురావడమే కాకుండా ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో బ్యాంకు ఉద్యోగులు కష్టపడ్డారు. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖతో వేతనాల పెంపుపై చర్చలు జరుపుతున్నారు. ఈ ఎన్నికలలోపు ఉద్యోగుల వేతనాలు పెంపునకు ఆమోదం లభించే అవకాశం ఉందని బ్యాంకు

# ఐఎఎస్, ఐపిఎస్‌లకు 360 డిగ్రీల విధానం అమల్లో లేదు

## పరిపాలనా ట్రిబ్యునల్‌కు స్పష్టం చేసిన కేంద్రం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఐఏఎస్, ఐపీఎస్, ఐఎస్ఎఫ్‌ల పదోన్నతుల విషయంలో సామర్థ్యానికి సంబంధించి తీసుకొచ్చిన 360 డిగ్రీల విధానంపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ఈ విధానాన్ని అమలు చేయడం లేదని కేంద్ర పరిపాలనా ట్రెబ్యునల్‌కు తాజాగా స్పష్టం చేసింది. తనకు పదోన్నతిని తిరస్కరించారంటూ ఐఎఫ్ఎస్ అధికారి సంజీవ్ చతుర్వేది ట్రెబ్యునల్‌ను ఆశ్రయించారు. తనపై సేకరించిన సమీక్షా వివరాలను సమర్పించేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో జరిగిన విచారణలో 360 డిగ్రీల విధానాన్ని తాము అమలు చేయడం లేదని కేంద్రం తాజాగా అఫిడవిట్ దాఖలు చేసింది.

కాగా సివిల్ సర్వీస్ అధికారులకు పదోన్నతి కల్పించే ముందు సీనియర్లు, సహద్యోగులు, జూనియర్ అధికారులు, వినియోగదారుల నుండి అభిప్రాయాలను సేకరించే విషయమై 360 డిగ్రీ విధానాన్ని తీసుకొస్తున్నట్లు 2020లో కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా ఉద్యోగి వారి బలాలు, బలహీనతలను అర్థం చేసుకునేందుకు అనుమతించే ప్రక్రియ విధానమే 360 డిగ్రీ పద్ధతి. ఈ ఫీడ్‌బ్యాక్ విధానంలో యజమాని, ఇతర సిబ్బంది, సహోద్యోగులు, సహచరులు, సబార్డినేట్‌లు మరియ ఒకే పని వాతావరణాన్ని పంచుకునే వ్యక్తులు సంబంధిత అధికారిపై అభిప్రాయాన్ని అందిస్తారు. సదరు అధికారికి పదోన్నతి కల్పించే విషయంలో ఈ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోనుంది. తాజాగా ట్రెబ్యునల్‌కు కేంద్రం అఫిడవిట్‌లో దీనిన అమలు చేయడం లేదని తెలియచేయడంతో ఈ విధానానికి బ్రేక్ పడినట్లయింది.

# ద్విపాత్రాభినయం రాజకీయాల్లో సాధ్యపడదు

## బిజెపి నాయకురాలు విజయశాంతి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** సినిమాల్లోని ద్విపాత్రాభినయం రాజకీయాలలో సాధ్యపడదని బిజెపి నాయకురాలు విజయశాంతి అన్నారు. ఈమేరకు గురువారం ఓ ట్వీట్ చేశారు. బిఆర్ఎస్ నుంచి తెలంగాణ ప్రజలను కాపాడుకోవడానికి కాంగ్రెస్ నుంచి పోరాడాలని కొందరు, బిజెపి వైపు నిలబడాలని మరెంత మంది బిడ్డలు, ఇంకోవైపు రెండు అభిప్రాయాలు కూడా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మేలు కోసమే అన్నారు. అయినా సినిమాల తీరుగా పోలీస్ లాకప్, రౌడీదర్బార్, నాయుడమ్మ తరహాలో ద్విపాత్రాభినయం చేసే అవకాశం రాజకీయాల్లో సాధ్యపడదన్నారు. ఏదైనా ఒక పార్టీకి మాత్రమే పనిచేయడం సాధ్యమవుతుందని ట్విట్టర్‌లో విజయశాంతి పేర్కొన్నారు.

# సల్మాన్‌ఖాన్ 'టైగర్ 3' విశేషాలు



యశ్‌రాజ్ ఫిల్మ్స్ తమ తాజా చిత్రం టైగర్ 3 దీపావళి పండుగ సీజన్‌లో సందడి చేయటానికి రెడీగా ఉంది.. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రాబోతున్న ఈ చిత్రంలో సల్మాన్‌ఖాన్, కత్రినా కైఫ్ జంటగా నటించారు. దీపావళి కానుకగా నవంబర్ 12న ఆదివారం టైగర్ 3 సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. ఉదయం 7 గంటలకు మొదటి షో పడిపోనుందని మేకర్స్ అధికారి కంగా తెలిపారు. నవంబర్ 5నుంచి ఇండియాలో బుకింగ్స్ ఓపెన్ కానున్నాయని నిర్మాతలు ప్రకటించారు. స్పాయిలర్స్‌ను కట్టడి చేసేందుకు ఏడు గంటలకు షోను వేయమని అభిమానుల నుంచి ఒత్తిడి రావటంతో నిర్మాతలు ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు అంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు.. ఏక్ థా టైగర్ టైగర్ హై జిందా,, వార్, పఠాన్ వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత వైఆర్ఎఫ్‌స్పై యూనివర్స్‌లో భాగంగా రాబోతున్న ఐదో చిత్రమే ఈ టైగర్ 3.. ఈచిత్రానిని మనీష్ వర్మ తెరకెక్కించారు.. మల్టీప్లెక్స్‌ని అన్ని ఫార్మాట్లలో ఈచిత్రం రానుంది.. 2డి, ఐమాక్స్ 2డి,, 4డిఎక్స్, 2డీ పివిఆర్ ఎక్స్‌ఎల్, డీబాక్స్, ఐసిఇ, 4డీఈ మోషన్ ఇలా అన్ని ఫార్మాట్లలో రానుంది.

# 90 .. మిడిల్ క్లాస్ బయోపిక్ టీజర్



హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రల్లో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరీస్ 90. ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిబింభించే ఈ వెబ్‌సిరీస్‌ను ఎంఎస్‌ఓపి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్ మేడారం నిర్మిస్తున్నారు. నవీన్ మేడారం సమర్పిస్తున్నారు. హీరో విక్టరీ వెంకటేష్ టీజర్‌ను విడుదల చేశారు. 90ల్లో జాపకాన్ని గుర్తుచేస్తూ టివిలో మనోరంజని కార్యక్రమాన్ని చూపిస్తూ టీజర్ ప్రారంభమవుతుంది.. దాదాపు రెండు నిమిషాల నిడివి గల టీజర్ ఆదనయంతం నవ్వులుపూయించింది.. శివాజీ ఓ మిడిల్ క్లాస్ ఫాదర్.. స్కూల్ టీచర్.. అతని భార్య పాత్రలో వాసుకి నటించారు.. వీరికి ముగ్గురు పిల్లలు.. ఈ కుటుంబం చుట్టూ అల్లుకున్న సన్నివేశాలు అలనాటి అందమైన జ్ఞాపకాలతో పాటు మధ్యతరగతి కుటుంబాల ఆనందాలు, సరదాలు సంఘర్షణలను ఎంతో అందంగా మనసుని హత్తుకునేలా చూపించాయి.. శివాజీ, వాసుకి తమదైన నటనతో ఆకట్టుకున్నారు.. పిల్లలు నటించిన నటులు కూడా చాలా హుషారుగా చక్కని నటన కనబరిచారు. దర్శకుడు ఆదిత్య హాసన్ అందరికీ కనెక్ట్ అయ్యే కాన్సెప్ట్‌ను తీసుకుని చాలా అద్భుతంఆ ప్రజెంట్ చేశారని, టీజర్ చూస్తే అర్థమవుతుంది... అజీమ్ మహ్మద్ ఫొటోగ్రఫీ చాలా లైవ్లీగా ఉంది.. ఈ సంక్రాంతికి ఈటివి విన్ యాప్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

'మా ఊరి పొలిమేర' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్నచిత్రం మా ఊరి పొలిమేర 2.. డాక్టర్ అనిల్ విశ్వనాథ్‌న దర్శకుడు.. సత్యం రాజేష్, కామాక్షి భాస్కర్ల ముఖ్యతారలుగా నటించారు. గౌరి కృష్ణ నిర్మాత.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు వంశీ నందిపాటి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.. నవంబర్ 3న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరో సత్యం రాజేష్ మీడియాతో మాట్లాడారు.



## మాకు అదే ధైర్యం..

**చాలా సినిమాల మధ్య విడుదల అవుతోంది ఏమైనా ఒత్తిడి ఉందా?**

అలాంటిదేమీ లేదు.. పార్ట్ 1 చూసిన ఆడియెన్స్, మాసినిమా కోసం ఎదురుచూస్తున్నారు. మా సినిమాకు ప్రత్యేకమైన ఆడియెన్స్ ఉన్నారు.. మాకుఅదే ధైర్యం..

**మొదటి భాగంతో పోలిస్తే రెండో భాగం మేకింగ్ పరంగా రిచ్‌గా ఉంటుందా?**

మొదటి భాగంలో మాకు ఉన్న బడ్జెట్ పరంగా అంతవరకే చూపించాం.. చాలా తక్కువ వర్కింగ్ డేస్‌లో పూర్తిచేశామని,కానీ రెండో భాగం ప్రారంబానికి ముందే దీన్ని చాలా ఖర్చుతో అనుకున్న లొకేషన్స్‌ల్లో ఖర్చుకు వెనుకాడకుండా చిత్రీకరణ చేద్దామను కు న్నాం,.. అదేవిధంగా రిచ్‌గా, క్వాలిటీ మేకింగ్‌లో చిత్రీకరణ చేశాం.

**మీ పాత్ర కొత్తగా ఉందని అన్పిస్తోంది?**

నేను మొదటి నుంచి కూడా కొత్త పాత్రలు చేయాలని అనుకునేవాడిని.. ఆ తరహాలోనే నా సినిమాల ఎంపిక ఉండేది.. నటుడిగా ప్రూవ్ చేసేఎలాంటి పాత్రలు చేయటానికైనా రెడీగా ఉండేవాడిని.. పొలిమేర లాంటి సినిమాలు చాలా అరుదూ వస్తుంటాయి.

**ఈసినిమా చేస్తున్నపుడు మీరు భయపడ్డారా?**

పార్ట్1 చేస్తున్నపుడు భయపడ్డాను.. ఫారెస్ట్‌లో, రాత్రి పూట శ్మశానంలో చేతబడుల సన్నివేశాలకు భయపడ్డాను. చాలా ఒరిజినల్ లొకేషన్స్‌లో షూట్ చేశారు.. ఈ సినిమాలో సన్నివేశాల డిమాండ్ మేరకు నేను న్యూడ్‌గా కన్పిస్తాను.. ఏదైనా సినిమాకోసమే ఇలాంటి అరుదైన అవకాశం అందరికీ రాదు.

**పొలిమేర 3లో కూడా మీరు నటిస్తున్నారా?**

ఒకే కథ కాబట్టి నాకు తెలిసి పొలిమేర3 లో కూడ నేనే ఉంటాను.

# మెసేజ్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో 'నరకాసుర'

పలాస ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా నటించిన సినిమా నరకాసుర.. అపర్ణజనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా నటించారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్లలో డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మించారు.. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహించారు.. ఈనెల 3న తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో నరకాసుర మూవీ రిలీజ్ కాబోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు సెబాస్టియన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. దర్శకుడు కావాలనేది నా కల . ఫిల్మ్ స్కూల్‌లో ట్రైనింగ్ తీసుకున్న అవకాశాల కోసం ప్రయత్నించాను.. అపుడు లక్ష్మణ్ అని ఒకాయన హెల్ప్ చేశారు.. మన చదువులకు ఇండస్ట్రీలో అవకాశాలకు సంబంధం లేదు.. నేను ఇంగ్లీషు మాట్లాడు తున్నా నని, ఒక ఆఫీస్ వాళ్లు బయటకు పంపించారు.. సినీమ్యాక్స్‌లో ఉండే ఒక బార్ అండ్‌రెస్టారెంట్‌లో వెయిటర్‌గా పనిచేశాను.. ఒకసారి అక్కడికి వచ్చిన రాఘవేంద్రరావుగారు నా గురించి అడిగారు..



ఫిల్మ్ స్కూల్ స్టూడెంట్‌ని అంటూ నా గురించి చెప్పుకోగానే,, వారి అబాబ్బాయి ప్రకాష్‌గారిని పిలిచి తన దగ్గర వర్క్ ఇప్పించమన్నారు.. అలా నా కెరీర్ సినీరంగంలో మొదలైంది. అంతే ముందు సినిమా వ్యాపారం తెలుసుకోవాలి.. ఆ తర్వాత మేకింగ్ అనుకున్నా.. అలా సాయి కొర్రపాటిగారి వారాహి చలన చిత్రం బ్యానర్ డిస్ట్రిబ్యూషన్‌లో పని నేర్చుకునేందుకు చేరాను.. అలా అక్కడ ప్రొడ్యూస్ అయిన చాలా సినిమాలకు డిస్ట్రిబ్యూషన్ విభాగంలో పనిచేశాను. అపుడు బిజినెస్ అంటే ఎలా ఉంటుందో తెలుసుకున్నా.. తొలిసినిమా అవకాశమే కష్టం అనుకుంటే.. నరకాసుర మేకింగ్ టైమ్‌లో నాకు పెద్దయాక్సిడెంట్ జరిగి కుడిచేయి పోయింది.. ఒరిస్సాలోషూటింగ్ చేసి జబల్‌పూర్ వెళ్తుంటే రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది.. చేయి కోల్పోయినా ఆత్మవిశ్వాసంతో సినిమా పూర్తిచేశాను.. ఆ ఘటనలో నేను బతికి బయటపడటమే గొప్ప అదృష్టం అని భావిస్తా.. ఈకథలో ట్రాన్స్ జండర్స్ అంశాన్ని పెట్టాం.. సినిమా అంతా హిజ్రాల అంశంతో ఉండదు.. కానీ అదొక ఇంపార్టెంట్ పాయింట్‌గా కథ సాగుతుంది.. నరకాసుర బ్రహ్మాండమైన సినిమా .



ప్రముఖ హీరో వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠిల వివాహ వేడుకలో మెగా కుటుంబ సభ్యులు

హీరో కార్తి తన 25వ చిత్రం జపాన్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధంగాఉన్నారు.. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ థ్రిల్లర్‌ను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించింది. ఇప్పటికే విడుదలైన ఈచిత్రంటీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. అన్నపూర్ణ స్టూడియోస్ తెలుగు రాష్ట్రాల్లో దీపావళికానుకగా గ్రాండ్‌గా విడుదల చేయనుంది.. ఈసందర్భంగా హీరో కార్తి మీడియాతో మాట్లాడారు.

## 'జపాన్' యూనివర్సల్ ఎంటర్‌టైనర్

**ఈటైటిల్ పెట్టటానికి కారణం?**

జపాన్ ట్రై స్టోరీ కాదు.. కానీ వాస్తవ సంఘటనల స్ఫూర్తి ఉంటుంది.. ఈచిత్ర దర్శకుడు రాజుమురుగన్ రిపోర్ట్ నుంచి డైరెక్టర్ అయ్యారు. ఆయనచూసిన అనుభవాలు కూడ ఇందులో ఉన్నాయి.. జోకర్ సినిమాకు ఆయనకు నేషనల్ అవార్డు వచ్చింది. జపాన్‌లోమరో కొత్త కోణం ఆవిష్కరించారు. సినిమాచాలా కొత్త అనుభూతిని ఇస్తుంది.. స్క్రిప్టు చదువు తున్నపుడే ఇది అవుట్ ఆఫ్ ది బాక్స్ మూవీ అన్పిం చింది.. ప్రతిసన్ని వేశం చాలా కొత్తగా ఉం టుంది.. జపాన్ అనేపేరు ఎందుకు పెట్టామో సినిమా చూస్తే అర్థమ వుతుంది.



**ఈ చిత్రం కోసం కొత్తగా మేకోవర్ అయ్యారు.. డైలాగులు కూడ చాలా పెక్యులర్‌గా చెప్పారు కదా?**

రాజ్ మురుగన్ నాకోసం ఒక కథ రాశారు. అందులో ఒక పాత్ర నాకు చాలా బాగా నచ్చింది. ఆ పాత్రతో ఒక కథ చెప్పగలమా అని అడిగాను.అలా వచినచందే జపాన్ మూవీ.. ఈ పాత్ర చాలా యూనిక్‌గా ఉం టుందని నాకుముందే తెలుసు.. ఈ పాత్రకు కొత్త కార్తి కావాలి.. దానికి తగ్గట్టు నన్ను నేను మార్చుకున్నాను.. డబ్బింగ్ చెప్పినపుడు కార్తి విన్పిస్తున్నపుడు జపాన్ కావాలని అడిగారు దర్శకుడు.. కొంతమంది పర్సనాలి టీకి వాళ్ల వాయిస్‌కు సంబంధంఉండదు. మనిషి దృఢంగా ఉంటారు కానీ, వాయిస్ కాస్త లేతగా ఉంటుంది.. జపాన్ పాత్ర కోసం అలా ప్రయత్నిం చాం.. ఇది అద్భుతంగా కుదిరింది.. జపాన్ క్యారెక్టర్ బెస్ట్ ఫిల్మ్ , ఈ పాత్ర చేసినపుడు చాలా ఎంజాయ్ చేశాను.

**మీ సినిమాల ఎంపిక ఎలా ఉంటుంది?**

సినిమాలోని మ్యాజిక్ నాకుచాలా ఇష్టం. ఏవోసమస్యలతోథియేటర్‌కు వచ్చిన ఆడియెన్స్ ఓ రెండు గంటలపాటు అన్నీ మర్చిపోయి వేరే ప్రపంచంలో ప్రయాణించి ఆనందాన్ని పొందుతారు. అదే సినిమా మ్యాజిక్.. ముందు ఇది సరిగ్గా నేర్చుకోవాలి.. ఇది నాకు పెద్ద లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్.. నా వరకూ చేను చేసిన ప్రతి సినిమా కథ, పాత్ర డిఫరెంట్‌గా ఉండేలా చూసుకుంటాను..

**కొత్తగా చేస్తున్న చిత్రాలు?**

సూదు కవ్వం చిత్ర దర్శకుడితో ఓసినిమా చేస్తున్నాను. అలాగే 96 దర్శకుడు ప్రేమ్‌కుమార్‌తో ఓ సినిమా చేస్తున్నాను.. ఈరెండూ దేనికవే ప్రత్యేకం.. అలాగే ఖైదీ2, సర్దార్ 2 కూడ ఉన్నాయి.





# నా రియల్ లైఫ్‌కు పూర్తిభిన్నమైన పాత్ర

రోహిత్ నందా హీరోగా ఆనంది హీరోయిన్‌గా ఐడియాబ్యానర్‌లో రంజిత్ ఎస్ నిర్మించినచిత్రం విధి.. శ్రీకాంత్ రంగనాథన్, శ్రీనాథ్ రంగనాథన్ ద్వయం తెరకెక్కించిన ఈమూవీ నవంబర్ 3న విడుదల కానుంది.. ఈచిత్రం హీరోరోహిత్ నందా , దర్శకులు మీడియాతోమాట్లాడారు. హీరో రోహిత్‌నందా మాట్లాడుతూ, నా రియల్ లైఫ్ క్యారెక్టర్‌కి పూర్తి భిన్నమైన రోలనను ఈసినిమాలో చేశానని అనాననరు. రా ఫ్లేవర్‌తోసినిమా ఉంటుందనాననరు. సినిమా సెట్స్‌కి వెళ్లేముందు వర్క్‌షాప్ చేశామన్నారు.. లుక్, డ్రెస్సింగ్, స్టైల్ ఇలాఅన్ని విషయాల్లో హోం వర్క్ చేసుకున్నామన్నారు.. చిరంజీవి, పవన్‌కల్యాణ్‌గారి సినిమాలు చూసి యాక్టర్ కావాలని అనుకున్నానని తెలిపారు. హీరోయిన్ ఆనందిగారు చాలా సెలక్టివ్‌గానే సిని మాలు చేస్తుతారని తెలిసిందే.ఆమె కథ విని రెండు రోజులు సమయం తీసుకుని సినిమా చేయటానికి అంగీకరించారని తెలిపారు. కొత్త తరహా కథలు వింటున్నానని,ఇంకా ఏదీ ఫైనలైజ్ చేయలేద న్నారు. దర్శక ద్వయం మాట్లాడుతూ, వచ్చిన ఓ కలను బేస్ చేసుకుని ఓలైన్ తయారుచేసుకుని దాన్నుంచి కథను తయారు చేసుకున్నామని తెలిపారు. విధి సినిమా రిలీజ్ తర్వాత నెక్స్ మూవీకి సంబంధించిన నిర్ణయం ఉంటుందన్నారు.



# ఆనంద్ దేవరకొండ 'డ్యూయెట్' ప్రారంభం

స్టార్ హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం డ్యూయెట్.. తాజాగా హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. ఈచిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో లావిష్ మేకింగ్‌తో కెఇ జ్ఞానవేల్ రాజానిర్మిస్తునాననరు. మధుర శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ వద్ద పనిచేసిన మిథున్ వరదరాజ కృష్ణన్ డ్యూయెట్ తో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది... హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో డ్యూయెట్ సినిమా ప్రారంభోత్సవం జరిగింది.. విజయ్ దేవరకొండ, దర్శకులు హరీశ్ శంకర్, చందూ మొండేటి, సాయి రాజేష్, హీరో సత్యదేవ్, ఆనంద్ పేరెంట్స్ గోవర్ధన్ దేవరకొండ, మాధవి అతిథులుగా పాల్గొన్నారు. తొలిసన్నివేశానికి హీరో, హీరోయిన్లపై దర్శకుడు



హరీష్‌శంకర్ క్లాప్ ఇవ్వగా, దర్శకుడు సాయి రాజేష్ జ్ఞానవేల్‌రాజా సహ నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి స్క్రిప్టును అందించారు..తొలి సన్నివేశానికి చందూమొండేటి డైరెక్టుచేశారు.. ఆనంద్ పేరెంట్స్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత కెఇ జ్ఞానవేల్‌రాజా మాట్లాడుతూ, నేను సూర్య, కార్తీతో కోలీవుడ్ లో మూవీస్ చేసినట్టే ఇక్కడ విజయ్‌తో నోటా సినిమా చేశానని అన్నారు.. ఆనంద్‌తో డ్యూయెట్ మూవీ నిర్మిస్తున్నానని తెలిపారు. ఆనంద్‌నాకు చాలాకాలంగా తెలుసు అని అన్నారు. నాకు లవ్ స్టోరీస్ కంటే యాక్షనన, కమర్షియల్ ఎంటర్‌టైనర్స్ ఇష్టమన్నారు.. మిథున్ ఈకథను చెప్పినపుడు కూడ అలాంటి ఫీల్ కల్గిందన్నారు.. మధుర శ్రీధర్‌గారు మాకు సపోర్ట్‌గా ఉన్నారన్నారు. ఈ సినిమానే కాదు మా స్టూడియోగ్రీన్ సంస్థలో రాబోయే ప్రాజెక్ట్సుకు కూడ ఆయన ఒక భాగంగా వస్తానన్నారని తెలిపారు.. రితిక్ యాక్టింగ్ బాగుంటుందని మా డైరెక్టర్‌చెప్పారని, ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతున్నానని తెలిపారు . వారం రోజుల్లో తొలి షెడ్యూల్‌ను స్టార్ట్‌చేస్తామన్నారు.. డ్యూయెట్ సూపర్‌హిట్ అవుతుందని టీం అంతా నమ్మకంగా ఉందన్నారు. కోప్రొడ్యూసర్ మధుర శ్రీధర్‌రెడ్డి, దర్శకుడు మిథున్ వరదరాజ కృష్ణన్, హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ రితిక నాయక్ తదితరులు మాట్లాడారు.

# ప్రేమ, స్నేహబంధాలకు గుర్తుగా 'డంకీ'



రాజ్‌కుమార్ హిరాణి తీసిన సినిమాలు, చెప్పిన కథలు దేశవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకు న్నాయి.. మరోసారి సున్నితమైన ప్రేమ స్నేహం అనే అంశాల చుట్టూ హాస్య భరితంగా తెరకెక్కించిన డంకీ థియేటర్లలో వచ్చేందుకు సిద్ధంగా ఉంది.. షారూఖ్‌ఖాన్ రాజ్‌కుమార్ హిరాణీ కాంబోలో మొదటి సారిగా సినిమా వస్తుండటంతో అచంనాలు భారీస్థాయిలోనెలకొన్నాయి.. షారూక్‌ఖాన్ పుట్టినరోజు సందర్భంగాద డంకీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు.. విదేశాలకు వెళ్లాలనే నలుగురుస్నేహితుల కథ చుట్టూ డంకీ కథ తిరుగుతుంది... ఈ క్రమంలో ఆ నలుగురికి ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి... యదార్ధ సంఘటన ఆధారంగా తీసుకున్న ఈ కథలో నరపేమ, స్నేహబంధాల గొప్పతనం చాటి చెప్పేలా ఉండబోతోంది.. రాజ్‌కుమార్ హిరాణీ తన మార్క్‌ను చూపిస్తూ ఆద్యంతం వినోదభరితంగా తెరకెక్కించారు.. బోమన్ ఇరానీ, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చార్, వారి పాత్రలను పరిచయం చేశారు.. అన్ని పాత్రలకు ప్రాముఖ్యత ఉన్నట్టుగా కన్పిస్తోంది... ఈ క్రిస్మస్‌కు అందరి మనసులు గెలుచుకునేందుకు డంకీ రాబోతోంది. జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, రాజ్‌కుమార్‌హిరాణీ ప్రజెంటేషన్ బ్యానర్లపై సంయు క్తంగా రాబోతున్న ఈ చిత్రానికి రాజ్‌కుమార్ హిరాణీ, గౌరీఖాన్‌లు నిర్మాతలుగా వ్యవహరిస్తునాననరు. రాజ్‌కుమార్ హిరాణీ, అభిజాత్ జోషి, కవితా థిల్లాన్ రాసిన ఈ కథను రాజ్‌కుమార్ హిరాణీ తెరకెక్కించారు.. ఈచిత్రం క్రిస్మస్ కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# విక్రమ్ పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్'

చియాన్ విక్రమ్ హీరోనగా నటిస్తున్న కొత్త సినిమా తంగలాన్.. ప్రముఖ దర్శకుడు షారంజిత్ ఈచిత్రాన్ని రూపొందిస్తునాననరు. పార్వతీ, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈసినిమా రూపొందుతోంది.. షారంజిత్ నీలమ్ ప్రొడక్షన్స్‌తోకలిసి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ



స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు.. తంగలాన్... సినిమాను జనవరి 26న రిలీజ్ చేయనున్నారు.. పాన్‌ఇండియా ప్రాజెక్టుగా హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈసినిమా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. బుధవారం హైదరాబాద్ ఎఎంబి మల్టీప్లెక్స్‌లో తంగలాన్ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. హీరో విక్రమ్, దర్శక, నిర్మాత షా రంజిత్, నిర్మాత కెఇ జ్ఞానవేల్‌రాజా, దర్శక, నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి,హీరో సత్యదేవ్, డైరెక్టర్స్ బాబి, సురేందర్‌రెడ్డి, కరుణకుమార్, వేణు ఊడుగుల పాల్గొన్నారు.. హీరో విక్రమ్ మాట్లాడుతూ, ఈ సినిమా నాకొక బ్యూటిఫుల్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. .. ఇప్పటిదాకా నేను లైవ్ సౌండింగ్‌లో సినిమా చేయలేదన్నారు. నా ప్రతిసినిమాలో కొంత గొంతు మార్చి మాట్లాడు తుంటానని అన్నారు. ఈసినిమాలోనూ అలాగే డైలాగ్స్ చెప్పానని అన్నారు. రోజంతా రెస్ట్‌లేకుండా పనిచేసేవాళ్లమని, ఆ ప్రాంతం వాళ్లు ఎలాంటి లైఫ్ లీడ్‌చేశారో మేమూ అలాంటి పరిస్థితులను ఫేస్ చేస్తూ షూటింగ్ చేశామన్నారు.మేం ఇప్పటి దాకా ఇలాంటి మూవీ చేయలేదన్నారు. అంతా కష్టపడిచేశామన్నారు. దానికి కారణం దర్శకుడ షా రంజిత్ గారే అని చెప్పారు. కార్యక్రమంలో ఎడిటర్ ఆర్కే సెల్వ, సినిమాటోగ్రాఫర్ కిశోర్ కుమార్, దర్శక, నిర్మాత మధుర శ్రీధర్‌రెడ్డి, దర్శకుడు వేణు ఊడుగుల, దర్శకుడు కరుణకుమార్, దర్శకుడు బాబీ, దర్శకుడు సురేందర్‌రెడ్డి, హీరో సత్యదేవ్, చిత్ర దర్శక, నిర్మాత షా రంజిత్, నిర్మాత కెఇ జ్ఞానవేల్‌రాజా మాట్లాడారు.



# పిల్లలకు ఆధ్యాత్మికత అవసరం !

పిల్లలకు చదువు ఎంత ప్రధానమో.. ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం. కానీ, నేటి తరం పిల్లలు గ్రేడ్‌లు, ర్యాంకుల హడావిడిలో పడి ఎక్కువ సమయం చదువుకోవడానికే కేటాయిస్తున్నారు. ఫలితంగా వారికి ఆధ్యాత్మిక విషయాల గురించి తెలుసుకునే అవకాశం లభించడం లేదు. కానీ, పిల్లలకు చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మిక చింతనను అలవరచాలంటున్నారు నిపుణులు. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతోపాటు, సవాళ్లను ఎలా ఎదుర్కొవాలి. ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి మొదలైన విషయాఇలు తెలుస్తాయంటున్నారు. అయితే పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చే క్రమంలో తల్లిదండ్రులు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు. మరి, అవేంటో తెలుసుకుందామా..

**ముందు మీరు తెలుసుకోండి!**

కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం సహజం. వాటివల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉంటాయి. కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటిఅసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి నచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు గుడ్డిగా పాటించేస్తూ అసలు విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలి. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆయా ఆచారాలు, సంప్రదాయాల వల్ల కలిగే లాభాలు ఏంటో వారు తెలుసుకోగలుగుతారు. తద్వారా వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుంది.

**కథలు చెప్పాలి.....** వివిధ మత గ్రంథాలు, పురాణాలు మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్న చిన్న కథల రూపంలోచెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది. అలాగే జీవితంలో వచ్చే ఎత్తుపల్లాలను ఎలా ఎదుర్కోవాలి. ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? వంటి ఎన్నో విషయాలు వారికి వ్యక్తిగత పాఠాలుగా ఉపయోగపడతాయి.

**చేసి చూపించాలి.....** అసలు విషయాలు శోధించాలే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉన్నాయి. చాలామంది వీటి గురించి నలుగురిలో ఉన్నప్పుడు మాట్లాడుతుంటారు కూడా. మానవ సేవే మాధవ సేవ, అబద్ధాలు చెప్పకూడదు. మోసం చేయకూడదు.. మొదలైనవన్నీ అందులో భాగమే. అయితే పాటించాల్సిన సమయం వచ్చినప్పుడుమాత్రం చాలామంది వెనకడుగు వేస్తుంటారు. పిల్లల విషయంలో మీరూ ఈ తప్పులు చేయవద్దంటున్నారు నిపుణులు. మంచి అలవాట్లను మీరు పాటిస్తూ, వారినీ పాటించేలా చేయాలంటున్నారు. అప్పుడే వాళ్లు ఆధ్యాత్మికతకు అసలైన అర్థమేంటో తెలుసుకోగలుగుతారు.

**ధ్యానం...** ఏ మతంలోనైనా ధ్యానానికి ఎంతో ప్రాముఖ్యం ఉంటుంది. అయితే ఒక్కొక్కరు ఒక్కో విధంగా ధ్యానం చేస్తుంటారు. ఎలా చేసినా అంతిమంగా కలిగే ప్రయోజనాలు మాత్రం దాదాపు ఒకేవిధంగా ఉంటాయి. కాబట్టి మీ పిల్లలు క్రమం తప్పకుండా ధ్యానం చేసేలా ప్రోత్సహించండి. దీనిద్వారా వారికి ఆధ్యాత్మిక భావన కలగడంతోపాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. ఫలితంగా చదువులోనూ రాణించగలుగుతారు.

**చదువుకు ఆటంకం కలగకుండా.....**

పిల్లలకు చదువుకునే వయసులోనే ఆధ్యాత్మికత చింతనను కూడా అలవరిస్తే వారు మంచి విజయాలను సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఆధ్యాత్మికతను అలవాటు చేసే క్రమంలో వారి చదువుకు భంగం కలగకుండా జాగ్రత్త పడాలి. ఎక్కువ సమయం పట్టే కార్యక్రమాలను సాధ్యమైనంత వరకు సెలవు రోజుల్లోనే సాధన చేయడం మంచిది. తద్వారా వారి చదువుకి ఎలాంటి ఆటంకం కలగదు.

# ఐదు రూపాయల భోజనంతో..

ఈ రోజుల్లో బయట కప్పు టీ తాగాలంటే కనీసం 10 రూపాయలైనా వెచ్చించాలి. పోనీ రూ.50 ఖర్చు పెట్టి ఓ ప్లేట్ టిఫిన్ అయినా తిందామంటే దాంతో కడుపే నిండదు. అలాంటిది కేవలం రే.5లకే కడుపునిండా భోజనం పెడుతూ ఎంతోమందికి అన్నపూర్ణగా మారారు రాజస్థాన్‌లోని కోటాకు చెందిన స్వాతి శ్రింగి. పేదలు, అవసరంలో ఉన్న వారి ఆకలి తీర్చడానికి 'ముస్కాన్ కీ రసోయి' పేరుతో ప్రత్యేక క్యాంటీన్లను ప్రారంభించా రామె. శుచి, శుభ్రతతో కూడిన ఇంటి భోజనంతో రోజూ వందలాది మంది కడుపు నింపుతోన్న స్వాతి. తిన్న ప్రతి ఒక్కరూ 'అన్నదాతా సుఖీభవ' అంటూ ఆశీర్వదిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. మరి, ఇంత తక్కువ ధరకే భోజనం పెట్టాలన్న ఆలోచన ఆమెకు ఎలా వచ్చిందో తెలుసుకుందాం....

రాజస్థాన్‌లోని కోటాలో పుట్టి పెరిగిన స్వాతికి చిన్నతనం నుంచే సామాజిక స్పృహ ఎక్కువ. ఈ మక్కువతోనే పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఆయా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకునేది పెళ్లయ్యాక గృహిణిగా ఇటు ఇంటి బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. అటు ఎన్జీవోలతోనూ కలిసి పనిచేసేదామె. అయితే అప్పుడప్పుడూ సోషల్ మీడియాలో కొంతమంది చేసే మంచి పనులు వైరలవుతుంటాయి.

**ఆ వీడియో స్ఫూర్తితో...** పేదలు, అవసరంలో ఉన్న వారికి ఏదో విధంగా సహాయపడాలని అనుకునేదాన్ని. ఈ క్రమంలోనే కొన్ని ఎన్జీవోలతో కలిసి పనిచేసే అవకాశం దక్కింది. అయితే ఓ రోజు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిని ఓ వీడియో నా కంట పడింది. ఉత్తరప్రదేశ్ నోయిడాకు చెందిన అనూప్ ఖన్నా అనే వ్యక్తికి సంబంధించిన వీడియో అది! తను వాళ్ల బామ్మ పేరు మీద 'దాదీ కీ రసోయి' పేరుతో రూ.5కే ప్లేట్ భోజనం పెట్టడం ఆ వీడియోలో చూశాను. నాకూ తన ఆలోచన నచ్చడంతో.. నేనూ అలాగే ఓ క్యాంటీన్ తెరవాలనుకున్నా. అనుకున్నదే తడవుగా 2018లో ముస్కాన్ కీ రసోయి పేరుతో తొలి క్యాంటీన్‌ను ప్రారంభించా. అది కూడా ఇక్కడి జైన్ సర్జికల్ ఆస్పత్రి ఎదుట తెరిచాను. ఎందుకంటే ఆస్పత్రిలో పేషెంట్స్‌తో పాటు ఉండే వారి కుటుంబ సభ్యులు రోజుల తరబడి ఇంటి ఆహారానికి దూరమవుతుంటారు. అలాగని ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి హోటల్స్‌లో తినలేకపోవచ్చు ! అలాంటి వారికి తక్కువ ధరకే ఇంటి భోజనాన్ని అందించవచ్చు కదా అనిపించింది వీరితో పాటు ఇక్కడికి చదువుకోవడానికి వచ్చే విద్యార్థులకు కూడా ఇది ఉపయుక్తంగా ఉంటుందనిపించ్చిది అంటూ చెప్పుకొచ్చారు స్వాతి.

**ఏమేం వడ్డిస్తారు? ...** ప్రయత్నం మంచిదైతే ప్రతి ఒక్కరూ మనకు తోడుగా నిలుస్తారు అంటుంటారు. మొదట్లో తన ఇంటి నుంచి వంట చేసుకుని తీసుకొచ్చి పెట్టాను. ఆపై కొంతమంది మహిళలు జత కలిశారు. దీంతో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని అందులో వంటగది ఏర్పాటుచేసిన ఆమె. అక్కడి నుంచే భోజనం తయారుచేయడం ప్రారంభించారు. తాను ప్రారంభించిన క్యాంటీన్‌కు మంచి స్పందన రావడం. తన వద్ద పనిచేసే వలంటీర్లు కూడా ఎక్కువడంతో.. ఆపై మరో రెండు క్యాంటీన్లు సైతం తెరిచారు స్వాతి. మరింకొంతమంది మంది పేద ప్రజల కడుపు నింపాలన్న ఉద్దేశంతో మరోరెండు ముస్కాన్ ర్యాంటీన్లను తెరిచాను. అవి కూడా మరో రెండు ఆస్పత్రుల దరిదాపుల్లోనే ఏర్పాటుచేశా. ఉదయాన్నే నాలుగ్గంటలకు నా దినచర్య ప్రారంభమవుతుంది. ఇంటి పనులు పూర్తిచేసుకొని.. కిచెన్‌కు చేరుకున్నాక.. మూడు క్యాంటీన్లకు సరిపడా ఆహారం అక్కడే వండుతాం. ఇక మా బోజనంలో భాగంగా రోజువారీ మెనూ మారుతూనే ఉంటుంది. రోజుకుమూడు షిఫ్టుల్లో.. మొత్తంగా 114 మంది వలంటీర్లు నాతో కలిసి వంట పనిలో పాలు పంచుకుంటున్నారు. ముఖ్యంగా మేం తయారుచేసే వంటకాల్లో.. అన్నం, పప్పు, సబ్జీ, రాజ్మా రైస్, రోటీ, కాయగూరలు, సలాడ్స్.. వంటి వాటితో పాటు పండ్లు, బిస్కట్లు, స్వీట్లు, కూడా అందిస్తున్నాం. ఇవన్నీ శుచి, శుభ్రతతో కూడిన వాతావరణంలోనే తయారుచేస్తున్నాం. అంటున్నారు స్వాతి.

**వారలా ఆశీర్వదిస్తుంటే... !** మొదట్లో తాను పొదుపు చేసుకున్న డుబ్బుతోనే క్యాంటీన్‌ను ప్రారంభించిన స్వాతికి ఆపై పలువురు నిధులు, నిత్యావసరాలు, వంటివి అందించడం ప్రారంభించారు.





దీంతో మరింత ఎక్కువ మందికి భోజనాన్ని అందించే వీలు కలుతుందంటున్నారామె. మొదట్లో ఉచితంగానే భోజనం అందించాలన్న ఆలోచన చేశాను. ఆహారం విలువ కూడా వారికి తెలుస్తుందనిపించింది. అందుకే అతి తక్కువగా రూ.5 తీసుకోవడం మొదలుపెట్టాను. మా మూడు క్యాంటీన్లలో కలిపి రోజూ వందలాది మంది మా వద్ద భోజనం చేస్తారు. అలా ఈ ఐదేళ్లలో మూడున్నర లక్షలకు పైగా పేదలు. అకలితో ఉన్న వారి కడుపు నింపగలిగాం. భోంచేసి వెళ్లేటప్పుడు చాలామంది ఈ రోజుల్లో రూ.5కు కనీసం నీళ్ల సీసా కూడా కొనలేం. అలాంటిది ఇదే ధరలో ఇన్ని వంటకాలతో రుచికరమైన భోజనం అందిస్తూ ఎంతోమంది కడుపు నింపుతున్నారు. మీరు చల్లగా ఉండాలి. అంటూ వాళ్లిచ్చే ఆశీర్వాదాలు సంతృప్తినిస్తున్నాయి. మా భోజనం రుచిని . చాలామంది క్యాటరింగ్ సేవలు కూడా మొదలు పెట్టమని కోరారు. దీంతో ఈ మధ్యే పార్టీలు, ఇతర ఫక్షన్లకు తక్కువ ధరకే క్యాటరింగ్ సేవలందించడమూ ప్రారంభించాం.. అంటోన్న స్వాతి.. తన సమాజ సేవకు గుర్తింపుగా పలు అవార్డులు, రివార్డులు కూడా అందుకున్నారు. ఒకరిని చూసి స్ఫూర్తి పొందిన తాను.. తన స్ఫూర్తితో మరొకరు ఇలాంటి సమాజ సేవను ప్రారంభిస్తే. ఎవరూ ఆకలితో ఉండే అవసరమే రాదంటూ తన మాటలతోనూ ఎంతోమందిలో ప్రేరణ కలిగిస్తున్నారు స్వాతి. ❑

# బౌల్ మసాజ్‌తో మెరిసిపోండి!

ఈ బౌల్ మసాజ్ ఆయుర్వే చికిత్సలో ఉపయోగిస్తారు కూడా. దీంతో కేవలం ముఖం మాత్రమే కాకుండా పాదాలు దగ్గర నుంచి బాడీ అంతా మసాజ్ చేస్తారు. ప్రత్యేకించి ఇత్తడి వంటి బౌల్‌తో మసాజ్ చేస్తారు. ఇది అలసట, వాపును తగ్గిస్తుంది. నిద్రలేమి నుంచి ఉపశమనం పొందుతారు. అలాగే అలసటతో ఉన్న పాదాలను ఈ బౌల్‌తో మసాజ్ చేసుకుంటే రిలీఫ్‌గా ఉండటమే గాక రక్తప్రసరణ సంక్రమంగా జరిగి చాలా ఉపశమనంగా ఉంటుంది. కంటి పనితీరుకి ఈ మసాజ్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు ఈ బౌల్ మసాజ్ విధానం వల్ల శరీర పనితీరుని నియంత్రించే వాతపిత్త కఫా దోషాలను సమతుల్యం చేస్తుందట. కాబట్టి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఒకసారి ఈ బౌల్ మసాజ్ ట్రై చేయండి. ❑



కొబ్బరి నూనె, ఫేస్ ఆయిల్, మాయిశ్చ రైజర్.. వీటిలో ఏదైనా ఒకటి ముఖానికి రాయాలి. ఇప్పుడు చిన్న స్టీల్‌గిన్నెను తీసుకుని ముఖమంతా మర్దన చేయాలి. నుదురు, కనుబొమ్మలు, బుగ్గలు, మెడ భాగంలో గిన్నెను గుండ్రంగా తిప్పుతూ ముఖానికి రాసిన నూనె లేదా మాయిశ్చరైజర్ చర్మంలోకి పూర్తిగా ఇంకిపోయేంత వరకు మర్దన చేయాలి.

**ఇలా చేస్తే...**

- ముఖం మీద ముడతలు తగ్గుతాయి.
- చర్మం మృదువుగా మారుతుంది.
- రక్తప్రసరణ మెరుగుపడి చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.
- కండరాల మీద ఒత్తిడి తగ్గి చర్మానికి విశ్రాంతి దొరుకుతుంది.

# సహజ సిద్ధంగా.. పట్టులా !

స్ట్రెయిట్‌నింగ్‌కోసంశిరోజాలను తీవ్రమైన వేడికి గురి చేస్తారు. దాంతో అవి పొడిబారే ప్రమాదం ఉంది. తేమ కోల్పోయి, చివర్లు చిట్లిపోయి పెరుగుదల ఆగుతుంది. ఇలాకాకుండా సహజ పదార్థాలతోనే మృదువైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. ఎలా అంటే..



రెండు చెంచాల కలబంద గుజ్జుకు చెంచా చొప్పున నిమ్మరసం, ఆముదం, రెండు చెంచాల తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు లేపనంలా పట్టించి ఆరనిచ్చి గాఢత తక్కువగా ఉన్న షాంపూతో తల స్నానం చేస్తే చాలు. కలబందలోని పోషకాలు, ఖనిజ లవణాలు జుట్టును బలంగా ఉంచుతాయి. ఇందులోని ఫ్యాటీ యాసిడ్స్, ఎ.బి 12, సి, ఈ విటమిన్లు కుదుళ్లను ఆరోగ్యవంతం చేస్తాయి. చుండ్రు, దురద వంటి సమస్యలకు దూరంగా ఉంచి రక్తప్రసరణ బాగా జరిగేలా చేస్తుంది. దీంతో రాలే సమస్య దూరమై, జుట్టు చక్కగా పెరుగుతుంది. అలాగే నిమ్మరసంలోని సి విటమిన్ మాడుపై ఇన్‌ఫెక్షన్లు రాకుండా సంరక్షిస్తుంది. జుట్టును మెరిపిస్తుంది. ఆముదం శిరోజాలను రాలకుండా నియంత్రిస్తుంది. అంతే కాదు, పొడవుగా జారుతు న్నట్లుగా అనిపించేలా మృదువైన పట్టుకుచ్చు లాంటి జుట్టును సొంతం చేస్తుంది.

**అరటిపండుతో...** ఒక అరటిపండు గుజ్జుకు చెంచా ఆర్గానిక్ తేనె, కప్పు, పెరుగు, రెండు చెంచాల ఆలివ్‌నూనె కలిపిన మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి రాయాలి. అరగంట ఆరనిచ్చి ఎక్కువ నీటితో జుట్టును శుభ్రం చేయాలి. ప్రొటీన్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు, బి6, సి విటమిన్లు అరటిపండులో మెండుగా ఉంటాయి. ఇవి శిరోజాలను రాలకుండా కాపాడి, ఆరోగ్యంగా ఉంచుతాయి. తేనె జుట్టుకు మృదుత్వాన్ని, మెరుపును ఇస్తుంది. ఆలివ్‌నూనె జుట్టు చివర్లు చిట్లకుండా కాపాడుతుంది. చుండ్రు సమస్యను దరికి చేరనివ్వదు. నాలుగుచెం చాల ఆలివ్‌నూనెకు ఒక గుడ్డును కలిపి ఆ మిశ్రమాన్ని తలకు మర్దనా చేసి పావుగంట తర్వాత శుభ్రం చేయాలి. గుడ్డులోని ప్రొటీన్లు శిరోజాలకు కండిషనర్‌లా పని చేస్తాయి. ఫ్యాటీయాసిడ్స్ ఉన్న ఈ మిశ్రమం మాడును ఆరోగ్యంగా ఉంచి, జుట్టును మృదువుగా మారుస్తుంది. ❑


**చెలిచిట్కా**



చేపలని నూనెలో వేయిసు ంటే అందులో కొద్దిగా పసుపు వేయండి. నూనె చిటపటలాడుతూ చేతి మీద పడకుండా ఉంటుంది. ❑

# ఇయర్ ఫోన్ ఏది మంచిది?

ఎక్కువగా ఫోన్ వాడేవాళ్లు.. మ్యూజిక్ ప్రియులు ఆలోచించేది రెండే రెండు. ఇయర్ ఫోన్ ఏది మంచిది ఏ హెడ్‌సెట్ వాడొచ్చు? అందుకే ఇవి.. బడ్జెట్‌లో మెడపై నెక్లెస్‌లా వాలిపోయి చెవుల్లో చక్కగా బదిగిపోతాయి.



**హెచ్‌డి క్వాలిటీతో..** ఫోన్ మాట్లాడటంతో పాటు హెచ్‌డి స్టీరియో క్వాలిటీతో మ్యూజిక్ వినొచ్చు. తక్కువ బరువుతో మెడకు చుట్టుకుని ట్రెండీగా కనిపిస్తుంది. వినసొంపైన బాస్, ట్రిబుల్ దీంట్లో ప్రత్యేకం. బిల్ట్‌ఇన్‌గా ఏర్పాటు చేసిన మైక్‌తో మీరు మాటలు అవతలి కాలర్‌కి స్పష్టంగా వినిపిస్తాయి. బ్లూటూత్‌తో ఫోన్‌కి కనెక్టుచేసి 30 అడుగులు పరిధిలో వాడుకోవచ్చు. ఒక్కసారి చార్జ్‌చేస్తే 10 గంటలు పనిచేస్తుంది. ఒకేసారి రెండు ఫోన్‌లకు ఇయర్‌ఫోన్‌ని అనుసంధానం చేయొచ్చు (డ్యుయల్ పెయిరింగ్). అవసరం లేనప్పుడు ఇయర్ ఫోన్‌లు లోపల ఉన్నఅయస్కాంతంతోరెండు అతుక్కుంటాయి. దీంతో మెడపై ఎలాంటి అసౌకర్యం కలగదు. ఒకే ఒక్క బటన్‌ని నొక్కితే చాలా. ఫోన్‌తో జతకట్టేస్తుంది. ❑



**శ్రీలక్ష్మీదేవి కటాక్షం**

లక్ష్మీదేవి క్షీర సాగరంలో జనియించిన పుత్రిక కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి అష్ట ఐశ్వర్యములు ప్రసాదించే అపురూప సౌందర్యలహరి శ్రీ లక్ష్మీదేవి లక్ష్మీదేవి కరుణా కటాక్షాలు ఉంటే చాలు. మనిషికి సకల సౌభాగ్యములు సిద్ధించగలవు. శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి, అష్టఐశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. కోట్లానుకోట్ల భక్తులకు కొంగుబంగారం. శ్రీ లక్ష్మీదేవి, పరమ నిష్ఠతో ఆదరిస్తే శ్రీలక్ష్మి ప్రసన్నం కాగలదు. సుఖ సంతోషాలతో తులతూగే వారింట నిత్యం లక్ష్మీదేవి నివసిస్తుంది. తొలి సంధ్య, మలిసంధ్య నిదురపోకుండా, వుంటూ శాంత స్వభావంతో మాట్లాడేవారింట శ్రీలక్ష్మీదేవి నివసిస్తుంది. ఉదయం లేవగానే సూర్యోదయం కాక మునుపే వాకిట్లో ముగ్గు వేసి గడపకు పసుపు, కుంకుమ పెట్టి పరిశుభ్రత పాటించాలి. నెమ్మదిగా మాట్లాడే వారి ఇంట, సత్య ధర్మ పాటించే వారి ఇంట, ధనమును గౌరవించే వారికీ శ్రీ లక్ష్మీదేవి కరుణిస్తుంది కనుక అష్ట లక్ష్మి ప్రత్యేక పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలిస్తే లక్ష్మి దేవి కరుణాకటాక్షంబు లభించగలవు. గోమాతను పూజించే వారింట, బంగారంలోను, లక్ష్మీదేవి నివసిస్తుంది. శుక్రవారం, మంగళవారం లక్ష్మీదేవికి అత్యంత ప్రీతికరం దసరా పండుగ దేవి నవరాత్రి సమయాలతో దుర్గా, లక్ష్మి, సరస్వతి దేవతలను ముగ్గురినీ రోజూ ఆరాధిస్తారు. ఈ పండుగలలో లక్ష్మీదేవి ఆరాధన ప్రధాన ఆచారం అష్టలక్ష్మి దేవి ప్రతిరూపంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, సంతానలక్ష్ములు కలవు. కొత్తగా శుభకార్యములలో శ్రీలక్ష్మీదేవిని పూజిస్తారు. ఆరాధిస్తారు. అదేవిధంగా అక్షయ తృతీయ పండుగనాడు సైతం శ్రీ లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. సత్య వంతుల యందు, తామర పువ్వులు, ఏనుగు దీపములు మంగళ కరమైన వస్తువుల యందు, తెల్లని వస్తువులు, సువర్ణ ఆభరణములు యందు ప్రతి నిత్యం సంతోషం వెల్లి విరిసే ఇంట లక్ష్మీదేవి నివసిస్తుంది. ❑



ఆధ్యాత్మికం

# అన్నం మిగిలిపోతే..

అన్నం ఆచితూచి వండటం మనలో చాలా మందికి చేతకాదు. ఒకవేళ సరిగ్గా అంచనా వేసి సరిపోయేలా వండినా ఎవరో ఒకరు అసలే తినకపోవడమో కాస్తే తినడమో జరుగుతుంటుంది. వస్తారనుకున్న అతిథులు రాకపోతే చెప్పాల్సిందే లేదు. బోల్డంత అన్నం మిగిలిపోతుంది. కూరలైతే ఫ్రిజ్‌లో పెట్టి వేడి చేసుకు తినొచ్చుకానీ అన్నం అలా తినలేం. పడేయాలంటే ఉసూరుమని పిస్తుంది. అలా బాధపడే బదులు చద్దన్నంతో అనేక రకాల టిఫిన్లూ, చిరుతిళ్లూ చేసుకోవచ్చు. ఇకనుంచీ ఒక్కోసారి ఒక్కోటి చేసేయండి.



**ఫ్రిట్టాటా :....** మూకుట్లో కొద్ది నెయ్యి లేదా నూనె వేసి నాలుగు లవంగాలు, అరచెంచా మిరియాల పొడి, ఉడికించిన బంగాళాదుంప, చీజ్ ముక్కలు వేసి రెండు నిమిషాలు వేయించి చద్దన్నాన్ని చిత్రపి అందులోవేసి కొద్దిసేపుంచి తగినంత ఉప్పు వేసి దించితే సరిపోతుంది. రుచికరమైన ఫ్రిట్టాటా తినేయొచ్చు.

**పుడ్డింగ్ ..** చిక్కటి పాలు, అరటిపళ్లు ఉంటే చద్దన్నంతో పుడ్డింగ్ చేసేయొచ్చు. కొన్ని కొబ్బరిపాలు కూడా కలిపితే ఒక ఆ రుచికి మరేదీసాటిరాదు, అద్భుతమైన రుచి వస్తుంది.

**ఘుమఘుమలాడే రొట్టె...** అన్నాన్ని మెత్తగా చేసి అందులో అల్లం, మిర్చి ముద్ద, వాము, ఉప్పు వేసి కలిపి రొట్టెలుగా చేస్తే పిల్లలూ పెద్దలూ ఇష్టంగా తింటారు.

**చిత్రాన్నం....** చద్దన్నం లో ఉప్పు, పసుపు వేసి చిత్రపి ఆవాలూ పల్లీలు, పచ్చిమిర్చి ముక్కలతో తాలింపు పెట్టి నిమ్మరసం పిండితే చాలు తయారైపోతుంది.

**పునుగులు...** మిగిలిన అన్నంలో కొంత శనగపిండి, అందులో సగం బియ్యప్పిండి, కొన్ని నీళ్లు పోసి అల్లం మిర్చి పేస్టు, ఉప్పు కలిపి పునుగుల్లా వేసుకోవచ్చు.

**సాంబార్ రైస్ ....** కందిపప్పు, ఉల్లి, బెండ, క్యారెట్ తదితక కూరగాయ ముక్కలను ఉడికించుకోవాలి. అందులో ఉప్పు, కారం, పసుపు, సాంబార్ పొడి వేసి మరోసారి తెర్లనిచ్చి తాలింపు పెడితే సింబార్ తయార్! అందులో చద్దన్నం వేసి ఐదు నిమిషాల పాటు ఉడికించి దించేసి కొద్దిగా నెయ్యి వేస్తే రుచికరమైన సాంబార్ రైస్ సిద్ధం.

**దద్దోజనం...** ఆవాలు, జీలకర్ర, మినప్పప్పు, అల్లం ముక్కలు, కచాపచా నలిగిన మిరియాలతో తాలింపు వేసి, అది చల్లారాక పెరుగు వేసి అందులో చద్దన్నం వేస్తే సరి దద్దోజనం తయారైపోతుంది. శ్వాసకోశ ఇబ్బందులున్నవాళ్లకు ఇది నిషిద్ధం. ఇతర వంటకాలకు మల్లే ఇక్కడ చద్దన్నాన్ని వేడి చేయడంలేదు కనుక జలుబు చేస్తుంది.

**రైస్ ...** బీన్స్, క్యారెట్, ఆలు, పుదీనా, మసాలా పొడి వేసిఫ్రైడ్ రైస్ చేసుకోవచ్చు. ❑

## కెనరా బ్యాంక్ నికర లాభం 3,535 కోట్లు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ సంస్థ కెనరా బ్యాంక్ నికర లాభం 3,535 కోట్ల రూపాయలుగా ఉంది. జూన్ నెలతో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి గాను ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. మొండి బకాయిలు తగ్గడంతో పాటు, వడ్డీ ఆదాయం గణనీయంగా పెరగటంతో జూన్ త్రైమాసికంలో నికర లాభం 75%వృద్ధి చెంది 3,535 కోట్ల రూపాయలుగా నమోదైంది. గడచిన అంటే 2022-23 ఆర్థిక సంవత్సరం జూన్ నెలతో ముగిసిన తొలి త్రైమాసికానికి నికర లాభం 2,022 కోట్ల రూపాయలుగా ఉంది.త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం ఆదాయం 23,352 కోట్ల రూపాయల నుండి29,828 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇదే కాలంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం 18,177 కోట్ల రూపాయల నుండి ఏకంగా 25,004 కోట్ల రూపాయలకు పెరిగింది.

## ఎపికి తెలంగాణ కందిపప్పు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఎపికి తెలంగాణ కందిపప్పు సరఫరా కానుంది. దీనికి సంబంధించి ఎపిలోని జగన్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డులు ఉన్న వారందరికీ కందిపప్పు పంపిణీ చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుండి క్రమం తప్పకుండా రేషన్‌దారులకు కిలో చొప్పున కందిపప్పు అందించనుంది. దీని కోసం ఆంధ్రప్రదేశ‌ అధికారులు 10 వేల టన్నుల కందిపప్పును కొనుగోలు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్‌కు (హాకా) ఆర్డర్లు ఇచ్చింది. అయితే అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ తమ వద్ద తగినంతగా కందిపప్పు నిల్వలు లేవని, ఇందువల్ల 7,200 టన్నులను సరఫరా చేస్తామని స్పష్టం చేసింది. ఇందులో ముందుగా తొలి విడగా 3,660 టన్నులు, రెండో విడతలో 3,540 టన్నులను అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ అధికారులకు తెలియచేసింది.

ఆట



## ఛాలెంజ్ ట్రోఫీకి ఎంపికైన క్రికెటర్లను అభినందించిన హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

**హైదరాబాద్ :** దేశవాళీ అండర్ -19 వన్డే ఛాలెంజ్ ట్రోఫీకి ఎంపికైన హైదరాబాద్ యువ క్రికెటర్లను హెచ్‌సిఏ అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు అభినందించారు. హెచ్‌సిఏ డివిజన్ లీగ్‌లలో ప్రతిభ చాటి దేశవాళీ జాతీయ జట్లకు ఎంపికైన మన కుర్రాళ్ల ఛాలెంజర్ ట్రోఫీలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. నవంబర్ 3నుంచి బిసిసిఐ అండర్ 19 ఛాలెంజ్ ట్రోఫీ ఆరంభం కానుంది. ఇందులో భారత్ -ఏ,బి,సి,డి జట్లు పోటీపడుతున్నాయి. ఈటోర్నీకి హైదరాబాద్ నుంచి ధీరజ్‌గౌడ్, మురుగన్ అభిషేక్, నిశాంత్ ఎస్, అరవెల్లి అవినాష్ ఎంపికయ్యారు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ టీ20ట్రోఫీలో 19వికెట్లు తీసి సత్తాచాటిన టి.రవితేజ, సీనియర్ ఉమెన్స్ టోర్నీలో 15 వికెట్లతో రాణించిన బి.శ్రావణి ఇదే జోరు రానున్న రోజుల్లో కొనసాగించాలని జగన్మోహన్‌రావు ఆకాంక్షించారు.

# సెమీఫైనల్‌కు భారత్

## శ్రీలంకపై 302 పరుగుల తేడాతో ఘన విజయం



### ప్రపంచకప్ సెమీఫైనల్‌కు భారత్

### శ్రీలంకపై 302 పరుగుల తేడాతో ఘన విజయం

### బ్యాటింగ్‌లో రాణించిన శుభ్‌మన్ గిల్, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్

### బౌలింగ్‌లో రెచ్చిపోయిన షమీ, మహ్మద్ సిరాజ్

### 55 పరుగులకే కుప్పకూలిన శ్రీలంక.. సెమీస్ రేస్ నుంచి నిష్క్రమణ


**ముంబయి:** వాంఖడేలో భారత ఆటగాళ్లు అదరగొట్టారు. మొదట బ్యాట్‌తో, ఆతర్వాత బంతితో శ్రీలంకను ఓఆటాడుకున్నారు. ఇంగ్లండ్‌తో ప్రదర్శను కొనసాగిస్తూ భారత బౌలర్లు బంతితో చెలరేగిన వేళ ..358 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంకేయులు ..55పరుగులకే కుప్పకూలారు. ఫలితంగా 302 పరుగుల తేడాతో ఓటమిని మూటగట్టుకుని సెమీస్‌రేసునుంచి నిష్క్రమించారు. మరోవైపు ఈవిజయంతో 2023 వన్డే ప్రపంచకప్‌లో తన అజేయ జైత్రయాత్రను కొనసాగించచిన టీంఇండియా సెమీఫైనల్‌లో చేరిన తొలిజట్టుగా నిలిచింది. ముంబై వాంఖడే స్టేడియంలో గురువారం శ్రీలంతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆల్‌రౌండర్ ప్రదర్శనతో అదరగొట్టింది. బ్యాటరున్న సత్తాచాటడంతో శ్రీలంక ఎదుట 358 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన టీమిండియా ..ఆతర్వాత బంతితో చెడుగుడు ఆడుకున్నారు. భారత బౌలర్ల దెబ్బకు శ్రీలంక బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌క్యూ కట్టారు. తొలుత బూమ్రా ,సిరాజ్ ..ఆతర్వాత మహ్మద్ షమీ ఇలా ప్రతిబౌలర్ శ్రీలంక బ్యాటర్‌ను వణికించాడు. దీంతో 19.4ఓవర్లలో 55పరుగులకే శ్రీలంక కుప్పకూలింది. అంతకుముందు టాస్‌ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. శుభ్‌మన్‌గిల్ 92, విరాట్ కోహ్లీ 88, శ్రేయేస్ అయ్యర్ 82 పరుగులతో రాణించారు. ఫలితంగా ఒక్కబ్యాటర్ కూడా సెంచరీ చేయకుండానే ప్రపంచకప్‌లో అత్యధిక స్కోర్ చేసిన జట్టుగా టీమిండియా నిలిచింది. లంకబౌలర్లలో దిల్షాన్ మధుశంక ఐదువికెట్లు పడగొట్టాడు.

**55పరుగులకే శ్రీలంక ఆలౌట్ ..**

అనంతరం 358 పరుగులు భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన లంకజట్టును టీమిండియా బౌలర్లు ఆటాడుకున్నారు. ఇన్నింగ్స్ తొలిబంతికే నిశ్శాంకను ఎల్బీడబ్ల్యూగా బుమ్రా ఔట్‌చేసి శ్రీలంకకు తొలిషాక్ ఇచ్చాడు. ఇత ఆతర్వాత మహ్మద్ సిరాజ్ దెబ్బకు వచ్చిన బ్యాట్స్‌మెన్‌లు వచ్చినట్లే పెవిలియన్ చేరారు. సిరాజ్ వేసిన మొదటి ఏడుబంతుల్లోనే ముగ్గురు ఔటయ్యారు. దీంతో మూడు పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి శ్రీలంక పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆతర్వాత మమ్మాద్ షమీ ఎంట్రీతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు తయారైంది లంక పరిస్థితి. వేసిన మొదటిఓవర్లోనే రెండు వికెట్లు పడగొట్టిన షమీ..ప్రపంచకప్‌లో తన ఫామ్‌ను కొనసాగించాడు. దీంతో 14పరుగులకే 6వికెట్లు కోల్పోయిన లంక ..వన్డేల్లో అత్యల్పస్కోరుకు ఆలౌట్ అయ్యేలా కనిపించింది. కానీ బౌలర్లు కాస్త పోరాడటంతో చివరకు 55పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో షమీకి 5వికెట్లు ,మహ్మద్ సిరాజ్‌కు 3వికెట్లు ,బుమ్రా 1వికెట్ పడగొట్టారు. శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లలో ఐదుగురు డకౌట్ అయ్యారు. ఈఓటమితో ప్రపంచకప్ సెమీస్ రేసునుంచి శ్రీలంక వైదొలిగింది. మరోవైపు టోర్నీలో వరుసగా ఏడో విజయం సాధించిన ఇండియా ..సెమీఫైనల్ చేసిన తొలిజట్టుగా నిలిచింది.

## హ్యాకింగ్ ఆరోపణలపై ఆపిల్‌కు కేంద్రం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 2:** విపక్ష ఎంపీల ఐఫోన్లకు హ్యాకింగ్ అలర్ట్ మెసేజ్‌లు రావడంపై కేంద్ర ఐటి మంత్రిత్వ శాఖ ఆపిల్ సంస్థకు నోటీసులు జారీచేసింది. ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులు హ్యాకింగ్‌కు ప్రయత్నిస్తున్నారని ధ్రువీకరించేందుకు ఏమైనా ఆధారాలు ఉంటే సమర్పించాలని ఆపిల్‌కు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది. కేంద్ర ఐటి శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ నోటీసుల విషయాన్ని ధ్రువీకరించారు. మరోవైపు హ్యాకింగ్ ఆరోపణలపై భారత ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్సెస్ టీమ్ ఆఫ్ ఇండియా విచారణ జరుపుతోందని తెలిపారు. అంతకుముందు విపక్ష ఎంపీల ఐఫోన్‌లకు అలర్ట్ మెసేజ్‌లు రావడంపై ఆపిల్ స్పందించింది. నోటిఫికేషన్లను ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులకు ఆపాదించలేమని పేర్కొంది. ఒక్కోసారి ఆపిల్ ఫోన్లకు వచ్చే కొన్ని అలర్ట్ నోటిఫికేషన్లు నకిలీ హెచ్చరికలు కూడా అయి ఉండొచ్చని తెలిపింది. తమ ఆపిల్ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రభుత్వ ప్రాయోజిత వ్యక్తులద్వారా ప్రయత్నం జరిగిందని మంగళవారం పలువురు విపక్ష నేతలు ఆరోపించిన విషయం విదితమే. ఈ మేరకు తమ ఐఫోన్లకు అలర్ట్ సందేశాలు వచ్చాయని వారు వెల్లడించారు. దీంతో ఈ ఘటన తీవ్ర దుమారం రేపింది. దీనిపై స్పందించిన కేంద్ర ఐటి శాఖ హ్యాకింగ్ ప్రయత్నం జరిగినట్లు వెల్లువెత్తిన అనుమానాలపై 'సెర్ట్‌ఇన్' ద్వారా సమగ్ర సాంకేతిక విచారణ జరుపుతామని వెల్లడించింది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, నవంబరు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే బలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే విధంగా కొనసాగించాయి. అమెరికాలో కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించడంతో పాటు రేట్ల పెంపు ఇక ముగిసినట్లేనని సంకేతాలు ఫెడ్ నుంచి వచ్చాయి. ఈ నేపథ్యంలో గురువారం ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు ర్యాలీ అయ్యాయి. మరోవైపు గత రెండు రోజుల వరుస నష్టాల నేపథ్యంలో కీలక కంపెనీల స్టాక్స్‌ను ఇన్వెస్టర్లు కనిష్టాల వద్ద కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఉదయం సెన్సెక్స్ 64,033.40 పాయింట్ల వద్ద భారీ లాభాలతో ప్రారంభమై చివరికి 489.57 పాయింట్లు పెరిగి 64,080.90 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 144.10 పాయింట్లు పెరిగి 19,133.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.26 వద్ద స్థిరపడింది. టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో దీపక్ ఫెర్టిలైజర్స్ ఏకీకృత నికర లాభం 77 శాతం క్షీణించి రూ.63.45కోట్లకు తగ్గింది. ఆదాయం 11శాతం తగ్గి రూ.2,424 కోట్లకు చేరింది. కంపెనీ షేరు గురువారం 6.64 శాతం నష్టపోయి రూ.595 వద్ద నిలిచింది. గోద్రెజ్ ప్రాపర్టీస్ జులై-సెప్టెంబరు త్రైమాసికంలో రూ.66.80 కోట్ల నికర లాభాన్ని నమోదుచేసింది. వార్షిక ప్రాతిపదికన ఇది 22 శాతం పెరిగింది. ఆదాయం రూ.369 కోట్ల నుంచి రూ.605 కోట్లకు పెరిగింది. కంపెనీ షేరు గురువారం 2.99శాతం పెరిగి రూ.1,715వద్ద నిలిచింది. మహారాష్ట్రలో అందుబాటులోకి రానున్న తమ ప్లాంట్‌కు అవసరమైన ఫీడ్‌స్టాక్ కోసం బిపిసిఎల్‌తో రూ.63 వేల కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నట్లు గెయిల్ వెల్లడించింది. గెయిల్ షేరు గురువారం 3.82శాతం పెరిగి రూ.122 వద్ద నిలిచింది.



## అదానీ పవర్ లాభం రూ.6,594.17 కోట్లు

**ముంబై, నవంబరు 2:** అదానీ పవర్ ఫలితాలను గురువారం విడుదలచేసింది. అ క్రమంలో కంపెనీ నికర లాభం యేడాది ప్రాతిపదికన 848శాతం పెరిగి రూ.6,594.17 కోట్లకు చేరుకున్నట్లు సంస్థ వెల్లడించింది. గతయేడాది ఇదే సమయంలో కంపెనీ లాభాలు కేవలం రూ.695.33 కోట్లుగా ఉన్నాయి. అలాగే రెండవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 84శాతం పెరిగి రూ.12,990 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇది రూ.7,044 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ఫలితాల ద్వారా తెలుస్తోంది. సెప్టెం బర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో ఎబిటా రూ.948 కోట్ల నుంచి రూ.5,170 కోట్లకు పెరిగింది. అయితే ఎబిటా మార్జిన్ గత ఆర్థిక సంవత్సరం సంబంధిత త్రైమాసికంలో 13.5శాతం నుంచి 39.8శాతానికి మెరుగుపడింది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలానికి కంపెనీ రూ.1,371 కోట్ల పన్ను క్రెడిట్‌ని కేంద్రం నుంచి పొందింది. మెరుగైన విద్యుత్ డిమాండ్, అధిక నిర్వహణ సామర్థ్యం కారణంగా 2023లో ఏకీకృత విద్యుత్ విక్రయాల పరిమాణం 18.1 బిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. ఎక్కువ అమ్మకాలు విలువ కారణంగా త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నిరంతర మొత్తం ఆదాయం 61శాతం పెరిగి రూ.7,534కోట్ల నుంచి రూ.12,155 కోట్లకు చేరుకుంది.

## ల్యాప్‌టాప్ దిగుమతులకు ప్రభుత్వం అనుమతి

**న్యూఢిల్లీ, నవంబరు 2:** ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు, ఇతర ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి పలు కంపెనీలకు అనుమతిని ఇచ్చింది. భారత ప్రభుత్వానికి దిగుమతి చేసుకోవడానికి అనుమతి కోరుతూ 111 కంపెనీలు దరఖాస్తులనుపంపాయి. దీంతో డెల్, ఆపిల్, హెచ్‌పి, లెనోవా, ఐబిఎన్, అసూస్, శాంసంగ్, షాయోమీ, సిస్కో కమర్స్ ఇండియా, బోష్ అలాగే మరో 99 కంపెనీలకు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు మరియు ఇతర ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తులను దిగుమతికి పర్మిషన్ ఇచ్చింది. లైసెన్సింగ్ ఆదేశాలను ఎంచుకునే బదులు, నవంబరు 1 నుంచి అమల్లోకి వచ్చిన 'దిగుమతి నిర్వహణ వ్యవస్థ' ద్వారా అటువంటి ఉత్పత్తుల ఇన్‌బౌండ్ షిప్‌మెంట్‌లను అధికారులు నియంత్రిస్తారని కేంద్రం తెలిపింది. కొత్త దిగుమతి నిర్వహణ వ్యవస్థ పరిమాణం, విలువను వివరించడం ద్వారా కేవలం అనుమతి ద్వారా దేశంలోకి పరికరాలు తీసుకురావడానికి కంపెనీలను అనుమతిస్తుంది. కొత్త ప్లాట్‌ఫారమ్ లైసెన్సింగ్ పాలనను ఎంచుకోకుండా, మార్కెట్ సరఫరా గొలుసుకు అంతరాయం కలిగించకుండా ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తుల షిప్‌మెంట్‌లను పర్యవేక్షించడానికి ఉద్దేశించబడింది. కాగా గతంలో భారత ప్రభుత్వం ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్‌లతో సహా ఐటి హార్డ్‌వేర్ ఉత్పత్తుల దిగుమతిపై లైసెన్సింగ్ విధానాన్ని విధించే ప్రణాళికలను రద్దు చేసిన విషయం విదితమే.



## త్వరలో 'హలో! యుపిఐ' ఫీచర్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 2:** యుపిఐ చెల్లింపులను మరింత సులభతరం చేయడం కోసం ఆర్‌బిఐ అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా వాయిస్ కమాండ్ ఆధారిత చెల్లింపులను ప్రవేశపెడుతున్నట్లు సెప్టెంబర్‌లో ప్రకటించిన విషయం విదితమే. ఈ కొత్త సదుపాయం వచ్చే యేడాది ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)' తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. 'హలో!యుపిఐ' ఫీచర్‌ను మార్చి 31 నాటికి యాప్‌లలో అందుబాటులోకి తేవాలని సూచించింది. చెల్లింపుల్లో డిజిటల్ పాట్‌ఫామ్‌లను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగానే 'హలో!యుపిఐ' ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు ఎన్‌పిసిఐ బ్యాంకులకు పంపిన మార్గదర్శకాల్లో పేర్కొంది. బ్యాలెన్స్ ఎంక్వైరీ, కొత్త యూజర్ల చేరిక, లావాదేవీలు, ఫిర్యాదుల పరిష్కారం ఇలా అన్నీ సంభాషణల ద్వారానే జరిగేలా యాప్‌లలో మార్పులు తీసుకురావాలని సూచించింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న యాప్‌లన్నీ ఈ మార్పులు చేయాలని చెప్పింది. 'హలో! యుపిఐ' సహా యుపిఐ, యుపిఐ లైట్ ఎక్స్, ట్యాప్ అండ్ పే, బిల్‌పే కనెక్ట్ వంటి కొత్త ఫీచర్లను తీసుకొస్తున్నట్లు సెప్టెంబర్‌లో జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2023లో' రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. హాలో! యుపిఐ ఫీచర్‌తో యూజర్లు వాయిస్ కమాండ్లతో లావాదేవీలను పూర్తి చేసే వెసులుబాటు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం, లేదా కీప్యాడ్ ద్వారా ఎంటర్‌చేసి లావాదేవీలను నిర్వహిస్తున్న విషయం విదితమే.

## 'రిల్' రూ.15వేల కోట్ల బాండ్ల విక్రయాలు!


**న్యూఢిల్లీ, నవంబరు 2:** బిలియనీర్ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నిధుల సమీకరణకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దాదాపు రూ.15ఏల కోట్ల విలువైన స్థానిక కరెన్సీ బాండ్ల విక్రయాల ద్వారా తమ లక్ష్యాన్ని సాధించాలని భావిస్తోంది. అయితే దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని, చర్చలు తుది దశల ఉన్నాయని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తి వెల్లడించారు. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే, స్థానిక కరెన్సీ బాండ్లలో రిలయన్స్ ఈ స్థాయిలో నిధులను సమీకరించడం ఇదే తొలిసారి. అలాగే 2020 తర్వాత దేశీయ బాండ్ల ద్వారా నిధులను సేకరించడం కూడా ఇదే మొదటిసారని కూడా పేర్కొన్నారు. పెట్రోకెమికల్స్ వ్యాపారం నుంచి రిలయన్స్ క్రమంగా ఇతర రంగాలకూ వేగంగా విస్తరిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే భారీఎత్తున నిధులను సమీకరిస్తోంది. అందులో భాగంగా ఈ యేడాది 'ఖతర్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ'కి రిలయన్స్ రిటైల్ వాటాలు విక్రయించింది. అలాగే కెకెఆర్ అండ్ కంపెనీ నుంచి నిధులను సమీకరించింది. గత కొన్ని నెలల్లో భారత్‌లో రుణ రేట్లు పెరిగిన విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగానూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు క్రిసిల్ రేటింగ్స్ ఎఎఎ క్రెడిట్ స్కోర్‌ను ఇచ్చింది. మూడీస్, ఫిచ్ మాత్రం రిలయన్స్‌కు వరుసగా బిఎఎ2, బిబిబి రేటింగ్‌ను కొనసాగిస్తున్నాయి.




## వాణిజ్యం

### మెటాకు ఐరోపాలో షాక్..

**లండన్, నవంబరు 2:** టెక్ దిగ్గజం మెటా ఐరోపా దేశాల మధ్య వివాదం మరింత ముదిరింది. యూజర్ల ఆన్‌లైన్ హిస్టరీ ఆధారంగా వాణిజ్య ప్రకటనలను పంపే విధానంపై అమల్లో ఉన్న నిషేధాన్ని దాదాపు ఐరోపావ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు 'యూరోపియన్ డేటా ప్రొటెక్షన్ బోర్డ్' ప్రకటించింది. మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా ఇతర టెక్ కంపెనీలు యూజర్ల బ్రౌజింగ్, మౌస్ క్లిక్‌లు, యాప్‌ల వాడకాన్ని పరిశీలిస్తాయి. వాటి ఆధారంగా ఆయా యూజర్ల ఆసక్తులకు అనుగుణంగా వాణిజ్య ప్రకటనలను పంపుతుంటాయి. దీన్నే 'బిహేవియరల్ అడ్వర్టయిజింగ్' అంటారు. 'బిహేవియరల్ అడ్వర్టయిజింగ్'పై తొలుత నార్వేలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సరైన అనుమతులు లేకుండా యూజర్ల వ్యక్తిగత డేటాను తీసుకున్నందుకు రోజుకు 90వేల డాలర్ల జరిమానా చెల్లించాలని ఆ దేశ ప్రైవసీ విభాగం మెటాను ఆదేశించింది. అయితే డేటా సేకరణకు యూజర్లు అనుమతించే ఆప్షన్‌ను కల్పించామని నియంత్రణా సంస్థలకు తెలిపినట్లు మెటా తాజాగా వెల్లడించింది. నెలకు 9.99 యూరోలతో ప్రకటనల రహిత సేవలను కూడా తీసుకొచ్చినట్లు తెలిపింది. అయినప్పటికీ బోర్డు తమపై చర్యలు తీసుకోవడం సమ్మతం కాదని పేర్కొంది. అయితే మెటా తీసుకున్న చర్యలు ఐరోపా ప్రమాణాల స్థాయిలో లేవని నార్వే డేటా ప్రొటెక్షన్ అథారిటీ చీఫ్ తెలిపారు. డేటా సేకరణకు యూజర్లు తమ ఇష్ట పూర్వకంగా అనుమతిచ్చేలా విధానాలు ఉండాలని, బలవంతంగా సబ్‌స్క్రిప్షన్ రూపంలో దాన్ని అమలు చేయాలని చూడొద్దని వివరించారు. ప్రైవసీ విషయంలో ఐరోపాలో మెటా అనేక వివాదాలను ఎదుర్కొంటోంది. యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని ఇతర ప్రదేశాలకు పంపుతున్నందుకుగానూ మే నెలలో ఐరోపా సమాఖ్య 1.3 బిలియన్ డాలర్ల జరిమానా విధించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.